

సంపుటము: [illegible]
సం. [illegible]

15 [illegible] 1991
[illegible]
[illegible] సం. 1912,
భాద్రపద 0-24.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యేకలాపములు

అధికార నిఘంటు
విషయసూచిక

		పేజీ సం.
1.	ప్రశ్నలు – సాధారణ సమాధానములు	1-9
2.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు.	204
3.	సభా కార్యక్రమము.	281
4.	రూలు – దాని క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:	
	1. కె.సి. కాల్వ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి.	306
	2. తుంగభద్ర మండలి పద్ధతుల గురించి	
5.	సభా కార్యక్రమము.	329
6.	సభా సమక్షములో వుంచిన పత్రములు.	333
7.	సభా కార్యక్రమము	334
8.	ప్రకటన. గౌరవ సభ్యుల సదుపాయముల కమిటీలో సభ్యుల నియామకము.	334
9.	ప్రభుత్వ బిల్లు. 1991, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు, (ప్రవేశపెట్టబడినది)	335
10.	సభా కార్యక్రమము.	335
11.	అనధికార తీర్మానములు:	337
	1. దేశములోని ప్రజలందరికి కుల, విశ్వాస, మత, భాషలతో ప్రమేయంలేకుండా పౌర న్యాయాలన్నింటినీ ఒకే విధంగా వర్తింపజేయుట గురించి. (ప్రతిపాదించబడినది)	
	2. శాసనసభ నియోజకవర్గములో నిబ్బంది, కార్యాలయ వసతి కల్పన గురించి. (ప్రతిపాదింపబడినది)	338
12.	గవర్నరు ప్రసంగమునకు కృతజ్ఞతా ప్రతిపాదకపై చర్చ.	338

ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.
1991

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	.. .. .
ఉపసభాపతి	:	శ్రీ ఏ ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. శ్రీసాదరావు
	:	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	:	శ్రీ ని. రామయ్య
	:	డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
ఉపకార్యదర్శులు	:	శ్రీమతి ఎస్ జి. సుమిత్రాబాయి
	:	శ్రీ ఏ. పద్మనాభన్
	:	శ్రీ జి సూర్యనారాయణ రెడ్డి
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎన్. స్వామిదాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ పి. మల్లికార్జున సింగ్

శుక్రవారం, 15 మార్చి, 1991

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

పులిచింతల ప్రాజెక్టు

11–

*139–సర్వశ్రీ వి. చందర్‌రావు (కోదాడ) యం. రఘుమా రెడ్డి (నల్గొండ), ఎ. మాధవరెడ్డి (భోన్గిర్), కె. లక్ష్మీ నారాయణ (పెదకూరపాడు), సి. నర్సిరెడ్డి (మఖ్తల్), పి. నాగేశ్వరరావు (ఖమ్మం), మహమ్మద్ రజబలీ (సుజాతనగర్) జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), కె. బిక్షం (బూర్గంపహాడ్), సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్మపూర్), టి. పురుషోత్తమరావు (వరం గల్లు), యం. రత్నబోస్ (గన్నవరం), పి. వెంకటేశ్వరరావు (ముదినెపల్లి), కె. భాస్కరరావు (మైలవరం), ఎ. సుదర్శన్ (సూర్యాపేట), పి. రామయ్య (సిడుమోలు), బి. వెంకటేశ్వర రావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్), డి. రాజగోపాల్ (ఆచంట):– ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయ ములు తెలిపెదరా:–

(అ) పులిచింతల ప్రాజెక్టును చేపట్టి ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, దానిని ఎప్పుడు చేపట్టి అవకాశం కలదు;

(ఇ) ముంపుకు గురిఅయిన భూములకు మార్కెట్‌రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తారా?

*An asterisk before the name indicates confirmation by the Member.

ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా నీటిపారుదల శాఖా మంత్రి (డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి):

(అ) అవునండీ.

(ఆ) ప్రాజెక్టుకు సంబంధించిన దర్యాప్తు పనులు కొన సాగుతున్నాయి.

పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, ప్రాజెక్టు నివేదికను తయారు చేయడానికిగాను ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నివేదికను, ప్రాజెక్టు పనులు ప్రారంభం అవడానికి ముందు, అనుమతి కోసం కేంద్ర జలసంఘానికి పంపడం జరుగుతుంది.

(ఇ) అవునండి.

శ్రీ వి. చందర్‌రావు:– కేంద్ర జల సంఘానికి ఎప్పుడు పంపించారు? ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ముఖ్యంగా ఈ ముంపుకు గురి అయిన రైతుల భూములు కొనుగోలు చేసే పరిస్థితిలేదు. అమ్ముకునే పరిస్థితిలేదు. ఈ పులిచింతల ప్రాజెక్టు వలన ఈ భూములు మునిగిపోతున్నాయనే ఉద్దేశ్యంతో ఏ కార్యక్రమాలు చేపట్టాలన్నా అభ్యంతరాలు వస్తున్నాయి. కాబట్టి వెంటనే కాంపెన్‌జేషన్ ఇచ్చినట్లయితే వారు వేరే చోట భూములు కొనుక్కునే పరిస్థితి వుంటుంది. ఏలాగయినా ప్రాజెక్టు కావాలనే తలంపు వున్నది ప్రభుత్వానికి అని చెబుతున్నారు. అస్పష్టమైన పరిస్థితి వున్నది. అక్కడకు పిల్లలన్ను ఇచ్చే పరిస్థితి లేదు. ఆ గ్రామాలకు వెళ్ళినప్పుడు అక్కడ పెద్ద అందోళన నెలకొని వుంటుంది. కన్‌స్ట్రక్షన్ జరుగుతుందా, జరగదా అనే అనుమానం ఒక పక్కన, భూములు, కొనలేని, అమ్మలేని పరిస్థితి వున్నది. కాబట్టి దయచేసి వెంటనే రైతులకు నష్ట పరిహారం కింత అయినా మార్కెట్ రేటు ప్రకారం ఇప్పిస్తే బాగుంటుందని ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రా రెడ్డి:– 25–5–88న గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. వారు సెంట్రల్ వాటర్ కమీషన్ వారికి తిరిగి పంపించారు. National Perspective planning on Peninsular river water అన్న దాని మీద క్లారిఫికేషన్‌కు పంపించడం జరిగింది. ఈ సర్వాప్తు సంఘం పూర్తి చేసిన తరువాత త్వరలో పంపించడం జరుగుతుంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు పొలాలు మునిగిపోయిన ప్రాంతాలలో రైతులకు నష్టపరిహారం ముందుగా ఇస్తారా అని అడుగుతున్నారు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఫైనల్ రిపోర్ట్ వచ్చిన తరువాత ఇస్తాము. ఆరు నెలలలో రిపోర్టు వస్తుంది.

శ్రీ వి. చందర్‌రావు:– అక్కడ గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేదు. వారు ప్రాజెక్టులు కడతామని చెబుతున్నారు. కట్టే నట్లయితే ఖచ్చితంగా మార్కెట్ రేటు ప్రకారం కంపెన్‌జేషన్ ఇవ్వడంలో తప్పు ఏమీ లేదు గదా? కనీసం 50 శాతం అయినా ఇస్తే మిగతా 50 శాతం కన్‌ష్ట్రక్షన్ అయిన తరువాత ఇవ్వవచ్చు. సభలో ముఖ్యమంత్రిగారు వున్నారు కాబట్టి దయచేసి వెంటనే దానికి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– రిపోర్టు రానిదే నష్టపరిహారం ఇవ్వడం సాధ్యం కాదు. రిపోర్టు వచ్చిన తరువాత ఇస్తామని చెబుతున్నారు గదా.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యంగా రైతుల అందోళన ఏమిటంటే ముంపుకు గురి అయిన భూములకు నష్ట పరిహారం మార్కెట్ వాల్యూ ప్రకారం చెల్లిస్తారు గదా? రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. దానితోపాటు ఈ ప్రాజెక్టు వస్తుందా, లేదా అనే అనుమానంతో కొనేవాళ్లు కొనడం లేదు. అమ్మేవాళ్లు అమ్మడం లేదు. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. త్వరగా ఈ ప్రాజెక్టు క్లియరెన్స్ తెప్పించుకోడానికి ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ఈ ప్రాజెక్టు క్రింద ఎన్ని వేల ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి? సుమారుగా మార్కెట్ వాల్యూ ఏమయినా నిర్ణయించడం జరిగిందా?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ సబ్‌మిట్ చేసిన తరువాత ఒక ఆరు నెలల లోపల తీసుకోవడం జరుగుతుంది. ముంపు గ్రామాలకు రెరెవిన్యూ వారు నిర్దేశించిన ప్రకారం నష్టపరిహారం పే చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎన్ని వేల ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– 14,399 ఎకరాలు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్టు అందించుటకు గాను ఒక నిపుణుల కమిటీ వేశామని చెప్పినారు. అది ఎప్పుడు, ఏ తేదీన వేశారు? ఏ తేదీ వరకు ఈ రిపోర్టును గవర్నమెంట్‌కు అందించాలని వారిని ఆదేశించారు?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఫైనల్ రిపోర్టు వచ్చిన తరువాత ఇస్తాము. ఆరు నెలలలో రిపోర్టు వస్తుంది.

శ్రీ వి. చందర్‌రావు:– అక్కడ గ్రామాలకు వెళ్ళే పరిస్థితి లేదు. వారు ప్రాజెక్టులు కడతామని చెబుతున్నారు. కట్టి నట్లయితే ఖచ్చితంగా మార్కెట్ రేటు ప్రకారం కంపెన్‌జేషన్ ఇవ్వడంలో తప్పు ఏమీ లేదు గదా? కనీసం 50 శాతం అయినా ఇస్తే మిగతా 50 శాతం కన్‌ష్ట్రక్షన్ అయిన తరువాత ఇవ్వ వచ్చు. సభలో ముఖ్యమంత్రిగారు వున్నారు కాబట్టి దయచేసి వెంటనే దానికి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– రిపోర్టు రానిదే నష్టపరిహారం ఇవ్వడం సాధ్యం కాదు. రిపోర్టు వచ్చిన తరువాత ఇస్తామని చెబుతున్నారు గదా.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యంగా రైతుల ఆందోళన ఏమిటంటే ముంపుకు గురి అయిన భూములకు నష్ట పరిహారం మార్కెట్ వాల్యూ ప్రకారం చెల్లిస్తారు గదా? రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. దానితోపాటు ఈ ప్రాజెక్టు వస్తుందా, లేదా అనే అనుమానంతో కొనేవాళ్లు కొనడం లేదు. అమ్మేవాళ్లు అమ్మడం లేదు. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. త్వరగా ఈ ప్రాజెక్టు క్లియరెన్స్ తెప్పించుకోడానికి ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ఈ ప్రాజెక్టు క్రింద ఎన్ని వేల ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి? సుమారుగా మార్కెట్ వాల్యూ ఏమయినా నిర్ణయించడం జరిగిందా?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేసిన తరువాత ఒక ఆరు నెలల లోపల తీసుకోవడం జరుగుతుంది. ముంపు గ్రామాలకు రెరెవిన్యూ వారు నిర్దేశించిన ప్రకారం నష్టపరిహారం పే చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎన్ని వేల ఎకరాలు ముంపుకు గురి అవుతున్నాయి?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:– 14,399 ఎకరాలు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్టు అందించుటకు గాను ఒక నిపుణుల కమిటీ వేశామని చెప్పినారు. అది ఎప్పుడు, ఏ తేదీన వేశారు? ఏ తేదీ వరకు ఈ రిపోర్టును గవర్నమెంట్‌కు అందించాలని వారిని ఆదేశించారు?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఆ కమిటీ మార్చి 31వ తేదీ లోపల రిపోర్ట్ సబ్‌మిట్ చేయమన్నాము. కానీ 11–3–1991ననే సమావేశమయినారు. కాబట్టి ఆరు నెలల లోపల రిపోర్టు ఇస్తుంది.

8.40 ఉ. శ్రీ కె. లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, దీనిపై సెంట్రల్ గవర్నమెంట్ టెక్నికల్ సాంక్షన్ తీసుకునే ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగిందా? ఎప్పుడో పులి చింతల, పులి చింతల ప్రాజెక్టు అని అంటున్నారు కాబట్టి ప్రజల కళ్ళ నీళ్ళు తుడవడానికి ఫౌండేషన్ స్టోన్ వేశారని మా ఉద్దేశ్యం. రెండవది ముంపుకు గురి అయ్యే ప్రాంతాలలో డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ఏమీ జరగకుండా ఒక జి.ఓ. ప్రభుత్వం ఇష్యూ చేయడం జరిగింది. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ జరిగేటట్లు దానిని రిలీజ్ చేయడానికి ఆలోచనలు చేస్తారా? ప్రాజెక్టు కట్టాలనే దృఢ నిశ్చయం ప్రభుత్వానికి వున్నట్లయితే నష్టపరిహారం కాని, పునరావాసం కానీ వెంటనే ఏర్పాటు చేస్తే వారు ఎన్ని సంవత్సరాలకు రిపోర్టు తెప్పించుకొన్నా మా ప్రజలకు ఏమీ అభ్యంతరం లేదు. కాకపోతే మా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ జరగాలి. మా నియోజకవర్గంలోని 13 గ్రామాలు మునిగిపోతున్నాయి. వారికి సహకార రుణాలు యివ్వడం లేదు. ఆ గ్రామాలలోని రైతుల దగ్గర నుంచి సెస్సు వసూలు చేస్తున్నారు. మరి దాని గురించి ఏమి ఆలోచన చేస్తారు? 13 గ్రామాలకు సహకార రుణాలు యివ్వడానికి వీలు లేదన్నారు. హౌసెస్ కట్టడానికి వీలు లేదు అన్నారు. ఆ గ్రామాలలో రైతుల దగ్గరనుండి సెస్ వసూలు చేస్తున్నారు. ఆ సెస్ ఏమి చేస్తున్నారు?

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:– సి.డబ్ల్యు.సి క్లియరెన్సు లేకుండా ఫౌండేషను స్టోను వేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు పరిశీలిస్తాను.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– ఒక హామీ కావాలి. 13 గ్రామాలు చీకటిలో ఉండిపోయాయి. పరిశీలిస్తామంటే ఎట్లాగు? హామీ కావాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్ ఆగిపోయాయి అంటున్నారు .....

డాక్టర్ డి.యల్.రవీంద్రారెడ్డి:– సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు లేకుండా ఫౌండేషను స్టోను వేయడం జరిగింది. ఎక్స్‌పర్టుల కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఆలోచిస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– చాలా కాలమునుంచి సుమారు 3 దశాబ్దాల నుంచి పులిచింతల గురించి చర్చ జరుగుతున్నది.

రిపోర్టు 31వ తేదీ లోపల సబ్‌మిట్ చేయమని చెబుతున్నారు. మరల వారు ఆరు నెలలు పొడిగించారు అని చెబుతున్నారు. అట్లా కాకుండా అన్ని నెలలు కాకుండా ఆ రిపోర్టును తొందరగా ఎక్స్‌పిడైట్ చేసి తెప్పించడానికి ప్రయత్నం చేస్తారా? రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని గురించి క్రిందికి మీదికి చర్చలు జరిగిన తరువాత దీనిని తీసుకోవడం జరిగింది. పునాదిరాళ్లు వేశారు. ఈ ముఖ్యమంత్రి గారు కాకపోయినా గతములోని వారు వేశారు. In view of the seriousness of the situation and also in view of the agitation of the Members, I request the Chief Minister to clarify the position here. వివరాలు చెప్పండి.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:– కమిటీ 1991 ఫిబ్రవరి లో కాన్‌సిస్టట్యూట్ చేశారు. 11-3-91వ తేదీన మీటింగు జరిగింది. National Perspective Planning on Peninsula River Water గురించి కమిటీ వేశారు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– పులిచింతల ప్రాజెక్టు అనేది ఏడు సంవత్సరాల నుంచి వచ్చినది కాదు, నిన్న మొన్న వచ్చినది కాదు, గత కొన్ని దశాబ్దాలుగా దీని గురించి చర్చించుతున్నారు. పొండేషను సోల్టను వేసిన తరువాత పులిచింతల గురించి క్లియరెన్సుకు పంపారు. యిదివరలో ఇతర ప్రాజెక్టులు పొండేషను సోల్టన్ను వేసి నాన్‌ప్లానులో కొన సాగించిన ఉదంతాలు ఉన్నాయి. పులిచింతల అవసరాన్ని బట్టి సబ్ డివిజను మెయిన్‌టెయిన్ చేస్తూ ఉంటే మీరు వచ్చాక దాన్ని ఎత్తి వేసిన మాట నిజమా కాదా? ఎక్స్‌పర్ట్స్ కమిటీకి దీనికి ఏవిధమైన సంబంధం ఉంది? ఇన్వెస్టిగేషను గురించి ఏర్పాటు చేసిన సబ్ డివిజను ఎత్తి వేశారు. ఏవో గ్రామాలు సబ్‌మెర్జ్ అవుతాయి అని ఊహాగానాలతో అక్కడ ప్రభుత్వము డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ ఆపుచేస్తూ ఆదేశాలు యిచ్చిన మాట వాస్తవం కాదా?

(ఇంటరప్షన్)

ఆ ఏరియాలో డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ ఎందుకు నిలిపి వేశారు? రోడ్ల నిర్మాణము, స్లీట్ లెట్ను ఏర్పాటు చేయడం, హౌసింగు కాలనీల నిర్మాణము, డ్రింకింగు వాటరు ఏర్పాట్లు ఎందుకు నిలిపి వేస్తూ ఆదేశాలు యిచ్చారు. ఈ మూడు కార్యక్రమాలు గురించి చెప్పండి.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:– ఇన్వెస్టిగేషను సబ్ డివిజను ఉంది.

Sri K. Vidyadhara Rao:– Sir, he is misleading the House.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:– సర్కిల్ ఎత్తివేసిన మాట వాస్తవం. సత్తెనపల్లిలో ఎత్తి వేశారు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఎత్తి వేయడం జరిగింది. మీరు ఇన్వర్మేషను తెప్పించుకుని కన్పరమ్ చేసుకుని చెప్పండి. సబ్ డివిజను లేదు.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:– సర్కిల్ ఎత్తి వేశారు. సత్తెనపల్లిలో .....

Sri K. Vidyadhara Rao:– Sub Division, pertaining to Investigation of Pulichintala Project. It is an issue pertaining to the whole of Krishna and lower ayacutdars.

డాక్టర్ డి.యల్. రవీంద్రారెడ్డి:– దీనికి దానికి సంబంధం లేదు. సభ్యులు కావాలంటే ఇన్వర్మేషను తెప్పించుకొని పాస్ ఆన్ చేస్తాను.

Sri K. Vidyadhara Rao:– Sir, this is creating lot of problems. Is the Investigating Circle pertaining to Pulichintala Project? మీరు తెప్పించుకుని ఇన్వర్మేషను యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సర్కిల్ ఎత్తివేసిన మాట నిజమే అంటున్నారు. ఇన్వెస్టిగేషను సబ్ డివిజను ఉన్నట్లు ఇన్వర్మేషను ఉంది...

Sri K. Vidyadhara Rao:– I am asking about the Investigating Circle pertaining to Pulichintala Project. Since the Chief Minister is here, and it is an important question, let the Chief Minister answer.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిష్టరు గారి దగ్గర ఇన్వర్మేషను ఉంటే యివ్వమనండి. వారి దగ్గర లేకపోతే తరువాత ఇన్వర్మేషను పాసు ఆన్ చేయమనండి

(చాలా మంది సభ్యులు లేచి నిలుచున్నారు)

ముఖ్యమంత్రి (శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి):– విద్యాధర రావు గారి దగ్గర ఉన్న ఇన్వర్మేషనే, ఇన్వర్మేషను అని అంటే లాభం లేదు.

(ఇంటరప్షన్)

పులిచింతలకు సంబంధించి సత్తెనపల్లిలో సబ్‌డివిజన్ ఉంది. ఎత్తివేయలేదు. డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్‌మీద ఏమీ బేస్ పెట్టలేదు. ముంపుకు గురిఅయ్యే గ్రామాలు సహజంగా ఉండవచ్చు. అటువంటప్పుడు ట్రాన్‌శాక్షన్స్ తగ్గేది వాస్తవమే. ప్రభుత్వము యిదివరకు ఇన్వెస్టిగేషను చేసి సి.డబ్ల్యు.సి. క్వరీస్ చేసి పంపిన తరువాత – ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్ట్ రాకముందు – ఎంత ప్లాట్, ఎన్ని ఎకరాలు కంపెన్‌సేషన్ యివ్వండి అని అంటే ఎట్లాగు? చరిత్రలో లేదు. ఫిబ్రవరిలో కమిటీని వేశాము. మార్చి 11న కూర్చున్నారు కమిటీవారు. మార్చిలోనే రిపోర్ట్ యివ్వమంటే ఎట్లాగు? Alredy, they met on 11th March. They want to have some more time. మాకు టైమ్ముకావాలి, ఆరునెలలు యివ్వండి అని అడిగారు. వారిని యింకా తొందరగాయివ్వండి అని వారికి నేను చెప్పడం జరిగింది. కాంపెన్‌సేషన్ ఎంతయిస్తారు అని అంటే.....

Sri P. Nageswara Rao:- You have answered that you will pay compensation according to the market rate.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:– కాంపెన్‌సేషను ఎంతయిస్తారు అనే దానికి – యిప్పుడు చెప్పడం అనేది అర్థము లేనిమాట. ఆనాడు ఉన్న మార్కెట్‌రేటును బట్టి యివ్వడం అనేది ఉంటుంది. దానికి ఓపికపట్టండి.

వంశధార ఎడమకాలువ క్రింద ఉన్న ఆయకట్టు గ్రామములు

12–

*1702(ఎన్)–సర్వశ్రీ డి. ప్రసాదరావు (నరసన్నపేట), యస్. చంద్రశేఖరరాజు (నాగూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం డివిజనులో మడపాం, దేవాది, గోపాలపెంట, పోతయ్యవల్స గ్రామాలు, వంశధార ఎడమకాల్వ ఆయకట్టు ప్రాంతంగా ప్రకటించబడినవా;

(ఆ) సదరు ఆయకట్టు గ్రామాలకు నీరుసరఫరా చేయనీ మాట వాస్తవమేనా;

(ఇ) అయినచో, రాబోవు సేద్యపు కాలమునకు ప్రభుత్వము తీసుకోబోయే చర్యలేమి?

ముఖ్యమంత్రిగారి తరపున విద్యుచ్ఛక్తి, చిన్నతరహా నీటిపారుదల శాఖామాత్యులు (డా-డి.యల్. రవీంద్రారెడ్డి):–

(అ) అవునండీ.

(ఆ) అవునండీ. ఈ ఆయకట్టుకు మొబాగం ఓపెన్‌హెడ్ ఛానలుద్వారా నీరు సమకూర్చడం జరుగుతున్నది

(ఇ) 2-2-180 మైలు వద్ద మొబాగం ఓపెన్ హెడ్ ఛానలు లోకి నీరు వదలడం ద్వారా వంశధార ప్రాజెక్టు 7 ఆర్ ఉర్నామ్ మేజరు డిస్ట్రిబ్యూటరు నుండి నీరు సరఫరా చేయాలన్న ప్రతిపాదన వున్నది.

శ్రీ ఎన్. చంద్రశేఖర రాజు:– ఇది చాలా చిన్న విషయం. వంశధార ప్రాజెక్టు కంప్లీటు చేసిన తరువాత అక్కడ గ్రామాలకు ఓపెన్ హెడ్ సిస్టంతో లింక్ అప్ చేయడం జరిగింది. ఓపెన్ హెడ్ సిస్టము ఇంప్రూవ్ చేయనందు వలన ప్రకటించిన ఆయకట్టుకు డిస్‌చార్జి రావడం లేదు. ప్రాజెక్టు హెడ్స్ ఇంప్రూవ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు తెలియచేస్తారా?

8.50 ఉ. డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:– అంతకు ముందు ఈ ఆయకట్టుకు నీరు ఎం.ఒ.పి.సి.హెడ్ ఛానెల్స్ నుండి పారేది. వంశధార క్రింద నీరు తీసుకొని గత ఎగ్జిస్టింగ్ కెనాల్ సిస్టం అప్పుడు వుండేది. డిస్ట్రిబ్యూషన్ అంతా సరిగ్గాచేసి, జూన్ 1991కి ఖచ్చితంగా ఆయకట్టుకు వంశధార నుండి నీరు ఇస్తామని చెబుతున్నాను.

గ్రూప్-I, గ్రూప్-II పరీక్షలకు వయో: పరిమితి సడలింపు

13– *3174(కె)–శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) హర్యానావంటి యితర రాష్ట్రాలవలెనే గ్రూప్ I, గ్రూప్ II పరీక్షలకు కూర్చొనుటకు 36 సంవత్సరముల వరకు వయో: పరిమితిని సడలించుటకు ప్రభుత్వమునకేదైనా ప్రతిపాదన గలదా;

(ఆ) గ్రూప్ I, గ్రూప్ II పరీక్షలకు కూర్చొనుటకు ప్రభుత్వోద్యోగులకు వయో: పరిమితి సడలింపు ఉన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, రాష్ట్రాల ప్రభుత్వరంగం సంస్థలలోని ఉద్యోగులకు కూడా యా సౌకర్యాన్ని విస్తరింప జేయుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:–

(అ) ప్రజలు, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు చేసిన విన్నపాల ఆధారంగా, గ్రూపు-I సర్వీసులలో చేర్చిన పదవులలో రిక్రూట్‌మెంటు కోసం గరిష్ఠ వయోపరిమితిని, ఒకసారిగా 32 సంవత్సరాలనుంచి 34 సంవత్సరాలకు పెంచుతూ 15-2-1991 తేదీ ప్రధాన పరిపాలన (సర్వీసులు-ఎ) శాఖ ఎం.ఎస్.నెం.110 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేయడమయింది.

(ఆ) రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో ఇదివరకే రెగ్యులరుగా నియమితుడైన వ్యక్తి తాను రాష్ట్ర ప్రభుత్వం క్రింద నిర్వర్తించిన రెగ్యులరు సర్వీసును గరిష్ఠంగా అయిదేళ్ల వరకు తన వయస్సునుంచి తగ్గించుకోవడానికి అనుమతించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబార్డినేటు సర్వీసుల నియమావళిలోని 12(జి) నియమం క్రింద, గరిష్ఠ వయోపరిమితి సమిత్తం ఈ విధంగా అనుమతించడం జరిగింది.

(ఇ) రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలోని ఉద్యోగులకు వారి స్వంత రిక్రూట్‌మెంటు నియమావళి వర్తిస్తున్నందున, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన రాయితీని వారికి కూడా వర్తింప చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):-బి.జె.పి. రాష్ట్రమయినటు వంటి హర్యానాలో గ్రూపు-I, గ్రూపు-2 సర్వీసులకు.. (నవ్వులు) మేము మిత్రపక్షంగా వున్నప్పుడు వేసిన ప్రశ్న ఇది. రాబోయే ఎన్నికల్లో హర్యానాలోనే కాకుండా భారత దేశములోనే బి.జె.పి. అధికారంలోకి వస్తుంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- పిల్ల పుట్టకముందే బాల్‌రెడ్డి గారు ముందే .....

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మన రాష్ట్రములోకూడా 36 సంవత్సరముల వరకు వయోపరిమితిని పెంచమని అడిగాము. అయితే రాష్ట్ర ప్రభుత్వము 34 సంవత్సరముల వరకు పెంచామని అన్నారు. రెండు సంవత్సరములు ఎందుకు తగ్గించారు? ముఖ్యమంత్రి గారు ఒక్కసారి అని అన్నారు. రెండవసారి అయినా పెంచుతారా? పబ్లిక్ సెక్టార్సులో పని చేసే వారికి వయో పరిమితిని 5 సంవత్సరములు పెంచుతూ వాళ్లకు వర్తింపజేయడానికి ప్రభుత్వము ఎందుకు అనుమతించదు? అక్కడున్న వాళ్లు ప్రభుత్వోద్యోగులతో సమానంగా కష్టపడి పని చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కాబట్టి వారికి వర్తింపజేయడానికి హామీ ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– రెండు విషయాలు లేవనెత్తారు. మొదటిది వన్‌టైం. ఈ సంవత్సరంలో 32 సంవత్సరముల నుండి 34 సంవత్సరములకు చేశారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు చేసిన విజ్ఞాపనల మేరకు చేశాము. దాన్ని ఇప్పుడు 36కు చేయమని. ఈ సంవత్సరమే 32 నుండి 34కు చేశాము. 36 సంవత్సరములకు చేయడం అనేది సర్వీసు కమీషన్ వారు ఇది న్యాయం కాదని అన్నప్పుడు తరువాత, 2 సంవత్సరములు ఎక్కువగా మిగతా వారు ఒప్పుకోవడంవల్ల ఆ మేరకే చేశాము. ఇపుడు మరల పరీక్షలు కూడా పెడుతున్నారు.

పబ్లిక్ సెక్టార్లులో వున్నవారికి ఆ పరిమితిని వర్తింప జేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ రిక్రూట్‌మెంట్, ఆ రిక్రూట్‌మెంట్ సర్వీసు రూల్స్ ఆల్‌టుగెదర్ డిఫరెంట్. కనుక దీన్ని దానికి అన్వయింప చేయడం ఎక్కడా ఆనవాయితీ కూడాలేదు. అందువల్ల ఆ ప్రశ్న ఉత్పన్నము కాదు అని మొదటనే సమాధానములోనే చెప్పాను.

– పటేల్, పట్వారీలను తిరిగి నియమించుట

14–

*3171(జి)–సర్వశ్రీ పి. రామయ్య, బి. వెంకటేశ్వర రావు, యన్. రాఘవరెడ్డి, డి. రాజగోపాల్, యన్. చంద్ర బాబు నాయుడు (కుప్పం), యస్. వేణుగోపాలాచారి(నిర్మల్), కె. రామచందర్‌రాజు (ఉండి), పి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం), యన్ ఆంజనేయులు (ఎల్లారెడ్డి), సి. ముత్యంరెడ్డి (దొమ్మాట), సి. నర్సిరెడ్డి, జి. నాగిరెడ్డి (ధర్మవరం), నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (కోవూరు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రస్తుతమున్న విలేజ్ అసిస్టెంట్ల స్థానే పటేలు, పట్వారీ మరియు మునసబుల పద్ధతిని తిరిగి ప్రవేశ పెట్టు చున్నారా;

(ఆ) గ్రామ పరిపాలనను పటిష్టము చేయుటకు ఏమైనా ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రభుత్వం ఆలోచించినదా;

(ఇ) అయినచో, వాటియొక్క వివరము లెవ్వి;

(ఈ) తిరిగి ప్రవేశపెట్టడానికి చేసిన పటేలు, పట్వారీల మరియు మునసబులకు నిర్దేశించిన అర్హతలు మరియు ఉద్యోగ పరిస్థితులు ఏవి?

ముఖ్యమంత్రి తరఫున (భారీపరిశ్రమల శాఖ మంత్రి) శ్రీ పి. రామచంద్రారెడ్డి:–

(ఎ) లేదండీ.

(బి),(సి)(డి) గ్రామస్థాయిలో రెవిన్యూ పరిపాలనను పటిష్టపరిచే ఉద్దేశంతో ప్రభుత్వం 20 వేల గ్రామ పరిపాలన అధికారుల పదవులను ఏర్పాటుచేసింది. ప్రభుత్వానికి ప్రజల నుండి కొన్ని విజ్ఞప్తులు అందాయి. వీటిపరిశీలన పెండింగులో ఉన్న కారణంగా, ఈ పదవులలో నియామకాలను నిలిపి ఉంచడం జరిగింది. ఈ విజ్ఞప్తులను పరిశీలించడానికి గాను, ప్రభుత్వం, భూమి శిస్తు కమీషనరు ఛైర్మనుగాను, రెవిన్యూ, న్యాయశాఖల కార్యదర్శులు సభ్యులుగాను ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ నుండి నివేదిక అందిన వెంటనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. గ్రామాధికారుల స్థాయిలో పటేలు, పట్వారీలు, పోలీసు పటేల్, మాలీ పటేలు అనే భాషలో తెలంగాణాలో వుండేవి. ఆంధ్ర ఏరియాలో మునసబు కరణము, అని వుండేవి. ఇవి చాలా సంవత్సరాల క్రిందట కాంగ్రెసు ప్రభుత్వములోనే పారిడిటరీగా వుండేవి. ఈ సిస్టాన్ని ఎబాలిషన్ చేశారు. ఆంధ్రలో 8 సంవత్సరాలు మొదలు చేశారు. తెలంగాణాలో 8 సంవత్సరాల తరువాత ఎబాలిషన్ చేశారు. గ్రామాధికారులను తీసివేయాలనే ఉద్దేశము – వెనుకటి స్వతంత్ర పోరాటములో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా వున్నప్పుడు, మహాసభ పేరిట వెట్టిచాకిరీ తీసివేస్తాము, గ్రామాధికారులను తీసివేసిన ప్రజాతంత్రము వచ్చినట్లనని అప్పుడు వాయిదా వేసిన విషయాలు అన్ని జ్ఞాపకము వుండే వుంటాయి. ఈ సిస్టమును తీసివేసిన తరువాత, పార్ట్‌టైం విలేజీ ఆఫీసర్లను ఏర్పాటుచేశాము. ఆ పార్ట్‌టైం విలేజ్ ఆఫీసర్లను ఎబాలిషన్ చేసి విలేజ్‌అసిస్టెంట్స్ అని చాలా గ్రూఫ్‌ఆఫ్‌విలేజెస్ ఒకమండలంగా, 4–5 గ్రామాలకంటే ఎక్కువలేకుండా – అంతకంటే పూర్వము ప్రతిగ్రామములో ఒకరువుండేది. పారిడిటరీ సిస్టంవున్నప్పుడు వారినితీసివేసి విలేజ్‌అసిస్టెంట్స్‌ను వేశారు. విలేజ్‌అసిస్టెంట్స్‌ను తీసివేసి, ఎక్కువసంఖ్యలో విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లనుఏర్పాటు

వేస్తూ, ఇంత జనాభాగల వారికి ఒక విలేజి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుండాలనే ఉద్దేశముతో ఇదొక కొత్త మార్పు గానీ, వెనుక వున్న హెరిడెటరీ సిస్టం పటేల్, పట్వారీలు, కరణము, ముసద్దీ అనే భాషలో వదయితే అడిగారో అది బాధాకరంగా ఎందుకుందని అంటే దానికొక చరిత్ర వుంది. వద్దని ఇర్రిటేషన్ వుంది ఆ పదానికి మ్యూడల్ అది ఇంగ్లీషు బ్రిటిషుప్రభుత్వములో కావచ్చు, నిజాం ప్రభుత్వములో కావచ్చు. దయచేసి అటువంటి పదజాలాన్నే వాడకండి. రిప్రజెంటేషన్స్ వచ్చాయి ఈ సిస్టము బాగా లేదని, బాగా చిన్న వూరు అయితే రెండు కలిపి చేశారు. పెద్ద వూర్లయితే దానికొక ఆయన్ని ఫిక్సుడు శాలరీ మీద పెట్టారు. నాన్-ట్రాన్స్ఫరబుల్ అని పెట్టారు. వయస్సు 58 సంవత్సరాల కంటే తక్కువ వుండాలి. పెన్షన్ లేదు. ఇవన్నీ ప్రతికూలతలు ఎప్పుడయితే వచ్చాయో, చాలా సంబంధించిన వాళ్లు గౌరవ శాసన సభ్యులు ప్రభుత్వానికి రిప్రజెంటేషన్స్ ఇవ్వడం వల్ల, దాన్ని పరిష్కారము చేద్దామనే ఆపారు. ఎబాలిషన్ చేసిన మాట వాస్తవమే; విలేజి అసిస్టెంట్స్‌ని. ఫార్మాలిటీస్ అయిపోయినాయి. కమీషనర్ అధ్యక్షతలో ఒక కమిటీని వేశాము. వారు తొందరలో విచారణ చేసి, దానికి సమంజసమైన రిపోర్టు ఇస్తారు. గౌరవ శాసన సభ్యులు ఈ సబ్జక్టుకు సంబంధించిన ఉచితమైన సలహాలు ఇవ్వండి. ప్రభుత్వానికి క్లోజ్ మైండు ఒకటి మాత్రం గమనించాలి. నేను ఆంధ్ర ఏరియా చూడలేదు. కానీ తెలంగాణా ఏరియాలో విలేజి రికార్డ్స్ చాలా ముఖ్యము. వ్యవసాయ కాలములో ఒక సంవత్సరము పేరు వ్రాయకపోతే క్లోరు ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లోపడి, ఎవరి పేరో వ్రాస్తారు వారు స్వాధీనము చేసుకొనే అవకాశాలు ఈ సిస్టములో వున్నాయి. ఆ విలేజి రికార్డ్సును మంచిగా మెయింటెయిన్ చేయడానికి ఎక్కువ మంది కావలెను. ఎఫిసియెంట్ పీపుల్ కావాలి. సర్వీసు కండిషన్స్ ఇవన్ని చేసుకోవచ్చు. ఇపుడు దానిలో ఏముందని అంటే, వెనుకటి విలేజ ఆఫీసర్సు అయినట్లయితే 5వ క్లాసు పాసయి, విలేజి ఆఫీసర్సు టెన్త్ పాసయితే యివ్వవచ్చునని అన్నారు. ఎందుకంటే సుప్రీంకోర్టు పదే పదే ఇందులో నుండి ఎలిజిబుల్ పీపుల్‌ను తీసుకోండని అంటే 4,800 వరకు తీసుకున్నారు ఇదివరకే. ఇంకా వున్నారని అపీల్ చేశారు. ఇవి ఎబాలిషన్ చేసి కొత్త చట్టము వచ్చేవరకు వాళ్లు పెన్స్ చేయలేదు. అది క్లోజ్ అయింది. అది వుంటే వుండవచ్చు. లేకపోతే లేదు. తక్కిన వాళ్లకు 10వ క్లాసు పాసు కావలెను. రిక్రూట్‌మెంట్ తరువాత విలేజి ఆఫీసర్సు టెన్త్ పాసు కావలెను. నిబంధనలున్నాయి. ఇంకా చిన్న చిన్న విషయాలు లేవు వగయిరావంటివి చాలా వున్నాయి. దయచేసి గౌరవ శాసన సభ్యులు ఇటువంటివి

ఎబాలిష్ చేసేటప్పుడు వాటిని అడగడం అవసరం. కొన్ని సిస్టాలు ఎట్లా వున్నాయంటే అడ్మినిస్ట్రేషన్‌లో మేము అధికారములో వున్నాము. మేమే చేస్తాము. రేపు వాళ్లు పాటిస్తారని కాదు. అన్ని పార్టీల వారి సలహాలు తీసుకున్నప్పుడే ఖాయంగా వుంటాయి ఏవయినా. అది మండల్ వ్యవస్థ కావచ్చు. జెడ్.పి. వ్యవస్థ కావచ్చు. విలేజి అసిస్టెంట్స్ కావచ్చు. దయచేసి కమిటీ రిపోర్టులను వెయిట్‌చేసి చూడండి. మీ అందరి సలహాలు పొందిన తరువాతనే, ఒక ఫయినల్ నిర్ణయం తీసుకొని, దానిపై అమలు చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు మంత్రిగారు విలేజి రికార్డు కొరకు మేము ఒకరిని నియమిస్తాము అని చెప్పారు. పార్టటైమ్‌లో నియమిస్తామో అన్నారు. ఆ పూర్తి వారినే నియమిస్తే ఆయనే ఉండిపోతాడు. అట్లా కాకుండా ట్రాన్స్ ఫరబుల్‌గా పెడితే బాగుంటుంది. లేకపోతే పంచాయితీకి పెట్టి గ్రామ స్థాయిలో ఎన్నుకోబడిన వారిని పెట్టండి: విలేజి రికార్డులు వ్రాసేందుకు అడ్వాల్నెన వారిని పెట్టండి. అట్లా కాకుండా ఒకే ఊరిలో ఎల్లకాలం ఉండేటట్లు చేస్తే ఇదివరకు కరణం, మునసబులు ఏమి చేశారో వీరు అదే చేస్తారు. కల్టివేషను విషయంలో ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు వ్రాస్తారు. ఇది మంత్రి గారికి స్పష్టంగా తెలుసు. వారు లాయరుగా ఉన్నారు. ఎన్నో కేసులు చూశారు. కల్టివేటర్ పాడ్‌లో రైతుల అందరి సమక్షంలో వ్రాసి ఫలానిది వ్రాసినాము అని అందరికి చెబితే ప్రయోజనకరంగా ఉంటుంది. 9.0 ఉ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీరు చాల చెబుతున్నారు —

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వారు సూచనలు ఇవ్వమన్నారు—

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను సప్లిమెంటరీలు ఎవాయిడ్ చేసేందుకు చాల డిటేల్డ్‌గానే చెప్పినాను. అది ట్రాన్స్‌ఫర్‌బుల్ జాబ్‌గా ఉండాలి అని అన్నారు. ఉన్నా రిప్రజెంటేషనులో అది కూడ ఉన్నది. ప్రభుత్వం కమిటీని వేసినారు. దీనీ విషయం కూడ రిపోర్టు ఇవ్వమని అడిగినారు. ఇది తప్పకుండా కన్సీడర్ చేయబడుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఈ కమిటీ ఎప్పుడు వేసినారు, ఎప్పటి లోపల వారు రిపోర్టు సబ్‌మిట్ చేస్తున్నారు? ఇంతకు ముందు ఈ పార్టీ గవర్నమెంటే ముందుగా కమిట్ అయ్యారు. పార్టు టైమ్ము పెడతాము అని రూ.600/– కన్సాలిడేటెడ్ పెడతాము అని అన్నారు. ఇది మీరు క్లియర్‌గా చెబుతారా సర్వీస్ కండిషన్సు ప్రకారం ఆ పోస్టులను పిలిచి చేస్తారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఈ రిక్రూట్‌మెంటుకి కండిషన్స్ రూల్స్ ఉన్నాయి. చాల లెన్త్‌గా ఉన్నాయి. ఎట్సాగూ ఆగిపోయినాయి కనుక ఇప్పుడు చదివే అవసరం లేదు. సుమారు 22,000 మందిని వేయాలి. ఊరికి ఒకరిని వేసే అవసరం ఉండదు. అందరిని పెన్షన్‌బుల్ సర్వీస్ మాదిరిగా వేసుకుంటే అన్నిని అందరికి పే చేయాలి అంటే ఇక మన అసెంబ్లీ మెంబర్స్‌కి ఏమీ మిగలదు. అంతా వారికే పే చేయవలసి వస్తుంది. కాబట్టి ఇప్పుడు ట్రాన్సఫరబుల్ పెట్టమన్నారు. కన్సిడరేషన్ ఉంటుంది అని చెప్పారు. కాని వారికి కూడ రూల్స్, రెగ్యులేషన్స్ ఫన్స్‌ను అంటూ గవర్నమెంటు జాబ్‌తో సమానంగా పెట్టడం అనేది న్యాయం కాదు. అది కన్సాలిడేటెడ్ పే మీద ఉండడమే మంచిది. ఇవి అన్ని మీరు కమిటీకి తెల్పినట్లయితే వారు ఆలోచిస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– కమిటీ రిపోర్టు ఎప్పటికి వస్తుంది?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– గవర్నమెంటు ఆర్డర్సులో అతి త్వరలో అని ఉంది. కాని మూడు మాసాలలో పూర్తి చేస్తాము. కమిటీ 13 నాడు చేసినారు. 14 నాడు నోటిఫై చేసినారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ట్రాన్సఫర్సు ఉంటాయా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ప్రస్తుతం దేంట్లో లేవు. కమిటీ యోచించే విషయాలలో అది కూడ ఉంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ట్రాన్సఫర్సు కమిటీ రిపోర్టు పై ఆధారపడి నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నిన్ననే కమిటీ వేశారు. మేము ప్రశ్న వేశాక కమిటీని వేశారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– గౌరవ సభ్యులు అసలు అభినందించాలి. దానిలో సెంటిమెంట్ విషయాలు వాటిని బట్టి అవి అన్ని ఆపు చేసినాము. పరిశీలనకు కమిటీని వేసినాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కమిటీ వేసింది ఎలక్షన్ల కోసం.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– లెజిస్లేచరు మినిష్టరుగా నేను చెబుతున్నాను. పదే పదే లేచి ప్రశ్నలు వేస్తూ క్వశ్చన్ అవరుని మించి పోయేట్లు చేయకుండా సరిగా 9–30కి అయ్యేట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనం నిన్న కూడ అనుకున్నాము. దయచేసి అందరు కోపరేట్ చేయండి. జవాబు చెబుతూ ఉంటేనే లేచి డిస్టర్బు చేయవద్దని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి.నర్సిరెడ్డి:– కోర్టు జడ్జిమెంటు మేరకు ఎలిజిబుల్ కాండిడేట్సుని అందరిని తీసుకుంటున్నారా లేదా? అట్లా తీసుకునేప్పుడు రోస్టరు సిస్టమ్ మెంటెయిన్ చేస్తారా లేదా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నా లెక్క ప్రకారం 4,800 మంది ఎలిజిబుల్ కాండిడేట్సు ఉన్నారు. మేము తీసుకున్నాము అంటే తెలుగుదేశం గవర్నమెంటు ఉన్నప్పుడే తీసుకున్నారు. 5వ క్లాసు పాస్ అయిన వారికి కూడ తీసుకోవాలని వారు అప్పీలు చేసినారు. తరువాత అప్పీల్ పెన్డింగ్ కాలేదు. అప్పీలు క్లోజు అయింది. తరువాత రిజర్వేషన్ సిస్టమ్ ఉన్నది. ఇప్పుడు ఉన్న విలేజి ఎడ్మినిష్ట్రేటివ్ ఆఫీసర్సుకి కూడ రిజర్వేషన్ చార్టు కూడ పాటించ బడుతుంది. భవిష్యత్తులోకూడ రిజర్వేషన్స్ పాటించ బడవచ్చు. ఇప్పుడు ఉన్న సిస్టమ్‌లో మాత్రం రిజర్వేషన్ ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, యిపుడు 9-10
యీ విలేజ్ ఆఫీసర్సు నియామకాల విషయంలో ఒక కమిటీని వేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఏదో మనకు తెలియ నట్లు యీ కమిటీ ఎందుకు? అపుడే యీ కమిటీ వారిని ఇన్ ఫ్లూయన్స్ చేయడానికి అన్నట్లు యిపుడు జవాబు చెప్పిన మంత్రిగారే మేము పార్టుటైమ్ వారిని వేసుకోవాలని అనుకుంటున్నామని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా అదే అభిప్రాయంతోఉన్నారు. కాని సుప్రీమ్ కోర్టులో యీ విలేజ్ ఆఫీసర్సును పాతవారిని క్వాలిఫికేషన్స్ ఉన్నవారిని ఫుల్ టైమ్ వేసుకొంటామని ఎస్యూరెన్సు యిచ్చి ఉన్నారు. కాని యిపుడు పార్టుటైమ్‌గా మాత్రమే యివ్వాలని యిక్కడ మంత్రి గారు చెబుతున్నారు. ఈ విధంగా కమిటీవారు ఏమి నిర్ణయం తీసుకుంటారోచూడకుండానే మంత్రిగారు వారిని ఇన్‌ఫ్లూయన్స్ చేసేట్లు పార్టుటైమ్ వారిని వేసుకునేట్లు యిక్కడ మాట్లాడు

తున్నారు. నేను తెలుగుదేశం ప్రభుత్వంలో రెవెన్యూమంత్రిగా ఉండి అపుడే 4,800 పోస్టులు క్రియేట్‌చేసి వారికి ఉద్యోగాలు యిచ్చాము. యిపుడు మెగిలిన విలేజ్ ఆఫీసర్సును పుల్‌చ్ముము పోస్టులలో వేసుకొంటామని సుప్రీమ్ కోర్టులో ఎస్యూరెన్సు యిచ్చింది యీ ప్రభుత్వం. ఆ విధంగా ఎస్యూరెన్సు యిచ్చిన తరువాతనే ఉద్యోగులు కంటప్ట్ ఆఫ్ కోర్టు పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. ఇపుడు నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే మీరు పుల్‌చ్ముములో ఆ విలేజ్ ఆఫీసర్సును సుప్రీమ్‌కోర్టులో ఎస్యూరెన్సు యిచ్చిన ప్రకారం వేసుకొంటారా?

(శ్రీ శివరామరాజు లేచి నుంచున్నారు:)

శివరామరాజుగారూ మీరు ఎపుడూ నామీద ఒంటికాలిమీద లేచి నంబడి వాదిస్తూ ఉంటారు. తాతకు దగ్గులు నేర్పుతున్నట్లు మాట్లాడుతుంటారు. మీరెందుకు యిపుడు లేస్తున్నట్లు?

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా మేము సుప్రీమ్ కోర్టువారు యిచ్చిన ఆదేశాలను పాటిస్తూ ఉంటున్నాము. అంతే కాకుండా అక్కడ యీ ప్రభుత్వం వారు ఏమైనా ఎస్యూరెన్సు యిచ్చి ఉంటే దాన్నికి కూడ పాటించడం జరుగుతుంది. విలేజ్ ఆఫీసర్సు వేసిన అప్పీలును వారు విత్‌డ్రా చేసుకున్నారు. మేము కోర్టులో ఎస్యూరెన్సు యిచ్చిన తరువాతనే వారు విత్‌డ్రా చేసుకున్నారు. నాకు తెలిసినంతవరకూ యీ విలేజ్ ఆఫీసర్సుకు సంబంధించి యిపుడు కోర్టులలో ఏ కేసు లేదు. ఇపుడు శ్రీనివాసుల్ రెడ్డిగారేమో కొత్తవారిని తీసుకోమని చెబుతూ పాతవారికి కూడ ఉద్యోగాలు యివ్వాలని అంటున్నారు. కాని శ్రీనివాసుల్‌రెడ్డిగారు చెప్పినట్లు అపుడు వారు 4,800 మందిని పుచ్చుకునే బదులు ఏ 20,000 మందికో పోస్టులు క్రియేట్ చేసి వేసుకొని ఉంటే మాకు యీ యిబ్బంది వచ్చి ఉండేది కాదు. They can appear as new recruits with less qualifications.

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– లేచి మాట్లాడబోయారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇపుడు యీ సబ్జక్టుమీద యింకా డిస్కషన్ పొడిగించినట్లయితే మనకు ఎజెండా పూర్తి కాదు. Let us leave it there.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా యిపుడు మంత్రిగారు శ్రీనివాసుల్‌రెడ్డిగారు వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వారు స్పష్టంగా చెప్పినది ఏమిటంటే ఎక్స్‌పర్ట్ కమిటీ వారితో

సంప్రదించి పార్టీబెన్నముగా వేసుకోవాలా పుల్‌బెన్నముగా వేసుకోవాలా అనేది నిర్ధారణ చేసి చెబుతామన్నారు. కాని ప్రభుత్వం మారినంత మాత్రంచేత వారి పోలసీలు మారుతాయా? అనే శ్రీనివాసుల్‌రెడ్డిగారు అంటే అట్లాగ ఏమీ చేయము సుప్రీమ్ కోర్టు ఆర్డర్సును పాటిస్తామన్ని మంత్రిగారు చెబుతున్నారు. ఒక ప్రక్కన పార్టీబెన్నము విలేజ్ ఆఫీసర్సును వేసుకుంటామని చెబుతున్నారు, మర్రొక ప్రక్కన పుల్‌బెన్నము విలేజ్ ఆఫీసర్సును వేసుకుంటామని సుప్రీమ్‌కోర్టులో యీ ప్రభుత్వం ఎస్యూరెన్స్ యిచ్చినారు. కాబట్టి యిప్పుడు పుల్‌బెన్నము వారిని వేసుకుంటారా? లేక పార్టీబెన్నము వారిని వేసుకుంటారా? Is it not going back? ప్రభుత్వం సుప్రీమ్‌కోర్టులో యిచ్చిన వాగ్దానాన్ని యీ మంత్రిగారు నిలబెట్టుకుంటారా లేదా అని అడుగుతున్నాను నాకు యీ రెంటికీ సమాధానాలు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా సుప్రీమ్‌కోర్టులో ప్రభుత్వం తరఫున యిచ్చిన దానిని యీ ప్రభుత్వం అనర్ చేయడం జరుగుతుంది. అంతేగాని యీ ప్రభుత్వం జుడీషియరీతో కుమ్మక్కు 100 శాతం ఉండదని మనవి చేస్తున్నాను. రెండవది సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటును నేను చదవలేదు. నాకు తెలిసినంతవరకూ విలేజ్ ఆఫీసర్సు 4,800 కంటే ఎక్కువ పోస్టులు యివ్వాలనే పాయింటుమీద వారు ప్రెస్ చేయలేదు. అది క్లోజ్ అయిపోయింది. డిస్‌మిస్ అయింది. But main appeal is dismissed, automatically the M.Ps. and C.M.Ps. are also deemed to be dismissed. Therefore, there is no litigation pending as far as my record goes. I assure the Hon. Members that we consult everybody. ఇప్పుడు ఉద్యోగస్తులు యిచ్చిన రిప్రజెంటేషన్సులో కొన్ని చాలా రీజనబుల్ బెన్నపు రిప్రజెంటేషన్సు వచ్చినవి. which require more debate. తరువాత వారు ట్రాన్సఫర్‌బుల్ ఆర్ నాట్ ట్రాన్సఫర్‌బుల్ అనేది ఒకటి మరొకటి వారు పెన్షనబుల్ ఆర్ నాన్ పెన్షనబుల్‌గా ఉండాలా అనేది ఒకటి యివి చాలా ముఖ్యమైన రిప్రజెంటేషన్సు వచ్చివున్నాయి. 1962 నుంచి ఆ వ్యవస్థ ప్రారంభమైనపుడు మహానుభావుడు శ్రీ సంజీవయ్యగారు అపుడు ముఖ్యమంత్రిగా యీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్నపుడు యీ వ్యవస్థను అభివృద్ధిలోనికి తీసుకు రావటానికి ప్రయత్నించారు. ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ పొలిటికలైజ్ కాకుండా చూడాలని అనుకున్నాము. అందుకే రాఘవరెడ్డిగారికి అప్పగిస్తే వారి అభిప్రాయాలు వస్తాయని లేక మరొక పార్టీవారు వస్తే వారి

అభిప్రాయాలు పెడతారని అట్లాగ కాకుండా చేయడానికి ఒక కమిటీని నియమించడం జరిగింది. అందువల్ల యిక్కడ సభ్యులు ఆ కమిటీకి వారి సలహాలు అందజేస్తే వాటిని పాటిస్తామని చెబుతున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ మాట్లాడడానికి లేచినారు:)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇపుడు మాట్లాడాలనే ఉద్దేశ్యం తో 100 మంది సభ్యులు దాకా ఉన్నట్లు కనపడుతున్నది. మనం పెట్టుకున్న నియమాలు మనం పాటించకపోతే యీ హౌస్‌ను నడపడం కష్టం. కాబట్టి ఓంకార్‌గారిని కూర్చోమని కోరుతున్నాను. ఇపుడు ప్రశ్న నెం. 1704ను తీసుకుందాము. There are several others who are pressing. I cannot avoid them and give specially to you. దయచేసి ఓంకారుగారు మాట్లాడడానికి ప్రెస్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– నేను ఒకే ప్రశ్న మంత్రిగారిని అడగదలచుకున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఈ విలేజ్ ఆఫీసర్లకు సంబంధించి అర్ధగంట చర్చ ఎలా చేస్తే యిక్కడ సభ్యులు అందరి అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇపుడు ప్రభుత్వం తరపు నుంచి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేసారు. కాబట్టి Any Hon. Member or the public may .....

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇక్కడ మంత్రిగారు చాలా యిస్యూలు చెప్పారు. We appreciate it. We want to give some suggestions on the floor of the House. కాబట్టి ఒక అర్ధగంట చర్చకు ఎలాచేస్తే అందరి అభిప్రాయాలు యిక్కడ చెప్పుకోవడానికి వీలు అవుతుంది.

Mr. Deputy Speaker:- I know that you and also Mr. Omkar can give more information.

Sri D.K. Samarasimha Reddy (Gadwal):- I may be given an opportunity to put a supplementary. I would not have asked for a supplementary at all but for the reply of

the Hon. Minister. The Hon. Minister's answer warrants a supplemetary. This House has to be clarified on one point. I may be permitted to put a supplemetary. It is upto you to give or not.

Mr. Deputy Speaker:- Expert Committee has been appointed. All views can be presented before them. Final decision will be taken only thereafter. Let us leave the matter here.

Sri D.K. Samarasimha Reddy:- I am not going to the Expert Committee. I am going into the matter pending before the Supreme Court. The particulars given by the Hon. Minister are not proper. I want a clarification. It is very much necessary to put a supplementary. If you want this House to be fed with wrong information, I will sit down.

తమ్మిలేరులో అక్రమంగా ఇసుక త్రవ్వకము

15—

*1704(సి)—సర్వశ్రీ యం.ఓంకార్, పి.నాగేశ్వరరావు, సి హెచ్.విఠల్‌రెడ్డి, యన్.రాఘవరెడ్డి:- ముఖ్యమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు కాల్వ మరియు తమ్మిలేరు గట్టువద్ద, ఏలూరు పట్టణం 1 నుండి 7 కి.మీటర్ల వరకుగల నిషిద్ధ ప్రాంతంలో కంట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను త్రవ్వుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఏలూరు పట్టణానికి ఆ త్రవ్వకం వలన ప్రమాదం కలదా;

(ఇ) అయినచో, దానిని నివారించుటకు తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి గారి తరపున చిన్నతరహా నీటిపారుదల, విద్యుత్తు శాఖల మంత్రి (డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి):

(అ) తమ్మిలేరు నదీ గర్భంలో మొదటిది నిషిద్ధ ప్రాంతం 6 కి.మీ నుంచి 8 కి.మీ. వరకు ఉంది. దరిమిలా 0.0 కి.మీ. నుంచి 6.0 కి.మీ వరకుగల మిగిలిన ప్రాంతంలో కొలుల మంజూరును అనుమతించడం జరగలేదు. 0.0 కి.మీ నుంచి 8.0 కి.మీ. వరకుగల ప్రాంతంలో అక్రమంగా ఇసుక త్రవ్వకం ఏదీ జరగలేదు.

(ఆ), (ఇ) ఈ ప్రశ్నలకు తావులేదు.

3.20 శ్రీ ఎమ్.ఓంకార్ఐ– అధ్యక్షా, ఇది గజం మిధ్య ప్రచారం మిధ్య అన్నట్లు ఉంది మంత్రిగారి సమాధానం. నేను గత సంవత్సరమే ఈ శాసనసభలో జీరో అవర్లో లేవనెత్తాను. ఆ తరువాత ఒక స్పెషల్ మాషన్ద్వారా లేవనెత్తాను. అక్కడ చట్ట విరుద్ధముగా జీరో కిలోమీటర్ నుంచి 6వ కిలోమీటర్ వరకు ఏదైతే నిషిద్ధ ప్రాంతము ఉందో ఆ ప్రాంతములో త్రవ్వుతున్నారు అని. దాని వల్ల ఏలూరు కాలవ, తమ్మిలేరు కట్ట ఇది అంతా దెబ్బతిని నష్టపడుతోంది. ఏలూరు పట్టణానికి పెద్ద ముప్పు వస్తున్నది. అప్పుడు నాకు మూడా నాల్గుసార్లు ఆ సమావేశములో సమాధానం ఇచ్చారు. లేజ్కు ఇచ్చాము, మరల పునరుద్ధరణ చేయము ఆపేస్తున్నాము అనే మాట చెప్పారు. రికార్డు కూడా ఉంది. ఇప్పుడు వారు ఏమంటున్నారు అంటే అక్రమ త్రవ్వకాలు లేవు. మేము అనుమతించ లేదు అంటున్నారు. ఈ విషయములో ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారం కప్పిపుచ్చకుండా, ఆ తప్పుడు సమాచారం ఇచ్చినందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ఏలూరు పట్టణం, తమ్మిలేరు కట్టకు గండ్లు పడకుండా, వాటికి నష్టం జరగకుండా అక్కడ త్రవ్వకాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకుంటారా? అలా గట్టిగా మీమీ ఇస్తారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఇందులో మూడు రీచ్లు ఉన్నాయి. రీచ్ నెం. 1–0.0 నుంచి 2/2 వరకు 30–1–90 లో ఆక్షన్ జరిగింది. కాని సబ్సీక్వెంట్గా కేన్సిల్ చేశాము. తరువాత రీచ్ నెం. 2–2/2 నుంచి 6 కిలోమీటర్ వరకు దీనికి కూడా ఆక్షన్కు నోటిఫికేషన్ ఇచ్చారు. కాని తరువాత కేన్సిల్ చేయడం జరిగింది. నెం.3 రీచ్లో ముందునుంచి నిషిద్ధం ఉంది. అక్కడ ఎలాంటి అక్రమ త్రవ్వకాలు జరగలేదు. జరగవని కూడా మీమీ ఇస్తున్నాను.

శ్రీ ఎమ్.ఓంకార్:– ఇప్పుడే మంత్రిగారు ఇచ్చిన సమాధానములో ఏమన్నారు అంటే మేము నోటిఫికేషన్ జారీ చేశాము. ఇంతకుముందు ఒకసారి ఇచ్చాము, ఆ తరువాత ఇచ్చిన దానిని నోటిఫికేషన్ను రద్దు చేశామన్నారు. ఈ రద్దు చేయడం అన్నది మా ఆందోళన తరువాతనే జరిగింది. వారు ఇచ్చిన సమాధానములో

ఈ మాట చెప్పకుండా అసలు లేనేలేదు అనే మాట చెప్పారు. ఇప్పటికైనా వాస్తవం మీ దృష్టికి వచ్చిందా? అది ఏమిటంటే మీ చట్టబద్ధముతో నిమిత్తం లేకుండా అధికారులు కుమ్మక్కయి ఈ రోజున ఏలూరు పట్టణానికి ప్రమాదం కలిగే విధంగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతాలలో ఇసుక బంగారముతో సమానము. ఇప్పటికయినా అధికారులను పంపించి లేక మీరే స్వయముగా వెళ్ళి చూచి అటువంటి అక్రమాలు జరగకుండా చూస్తారా?

డా.డి.యల్.రవీంద్రారెడ్డి:– తప్పకుండా చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మంత్రిగారు అక్కడ ఇల్లీగల్ ఎక్స్‌కవేషన్స్ జరగడం లేదని అంటున్నారు. మేము ప్రూవ్ చేస్తాము. ఒక కమిటీని వేస్తారా? గౌరవసభ్యులు విద్యాధరరావు గారి ఇంటి ప్రక్కనుంచి కూడా తవ్వుతున్నారు. ఈ తమ్మిలేరు కాలవలో, ఏడ్చినా కమిటీని వేయడానికి సిద్ధముగా ఉన్నాడా? మీకు తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులను పనిష్ చేయడానికి సిద్ధముగా ఉన్నారా? We are ready to prove it. ఇది అవాస్తవమైన సమాధానం, వారిని అనడం లేదు. అధికారులు ఇచ్చారు. We are ready to take the challenge. Are you ready to take action. I want a straight answer.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఆయన ప్రూవ్ చేస్తానంటే ఆ మెటీరియల్ ఇస్తే దానిని లేకుండా చేస్తాను. దీనికి కమిటీ ఎందుకు?

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇక మీరు ఎందుకు – మీ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చినా కూడా ఎలా చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– నేను నిలబడే ఉన్నాను, మీరు లేస్తే ఎట్లాగ కూర్చోండి. ఐ ఏమ్ అన్ మై లెగ్స్. అక్కడ ఇసుక ఎక్కవేట్ చేస్తున్నట్టువంటిది యథార్థం ఒకప్పుడు. నేను స్వయంగా కలక్టర్‌గారితో టెలిఫోన్‌లో మాట్లాడాను దీనిని అరికట్టమని. ఇప్పటికి మూడు రోజులు అయింది. ఇంతకు మునుపు కూడా కేసులు బుక్ చేసి నెనసరి ఏక్షన్ తీసుకుంటున్నారు. ఒక్క ఆఫీసర్స్‌తో కుమ్మక్కయి అనేది నేను తెలియక్కుండా చెప్పలేను కాని ఎక్స్‌కవేషన్ జరుగుతున్న దానిని స్టాప్ చేస్తున్నాము, లీగల్ ఏక్షన్ తీసుకుంటున్నాము.

శ్రీ పి.నాగేశ్వరరావు:– డజ్ నాట్ ఎర్నెజ్ అన్నారు – ముఖ్యమంత్రిగారు చెప్పిన దృష్టాన్ని సరిచేసుకుంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:– నేను తమ్మిలేరు ఏటి ఒడ్డునే ఉండేది. ఏలూరు పట్టణములోనే ఉండేది. నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తేవలసినది. అధికారులు జవాబు ఇచ్చారు. అది తప్పుడు సమాచారం. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు కలక్టర్‌గారితో మాట్లాడానన్నారు. క్లియరెన్సులు బుక్ చేయించామన్నారు. అయితే మూడు రోజుల నుంచి నేను శాసన సభలోనే ఉంటున్నాను. కాని వాస్తవముగా 0.0 నుంచి 7.0 కిలోమీటర్ వరకు స్పష్టముగా ఇసుక ఎక్కవేషన్ జరుగుతోంది. దానివల్ల రోడ్డు కూడా కంప్లీట్‌గా వాష్‌ఔట్ అవుతోంది. ప్రతి సంవత్సరం బ్రేచ్ అవుతోంది ఏలూరు రోడ్డు. ఏలూరు–చింతలపూడి నా కానిస్టిట్యుయన్సీకి వెళ్లే రోడ్డు కంప్లీట్‌గా వాష్‌ఔట్ అవుతోంది. అది కాకుండా అసిస్టెంటు డైరెక్టర్, మైన్స్, రాజమండ్రి ఎవరైనా స్క్వాడ్‌లు మీద ఇళ్లకు సుద్ద వేయడానికి పట్టుకువెడితే ఆ స్క్వాడ్‌లు క్వాన్సిస్‌కేట్ చేస్తున్నారు, లారీల మీద, ట్రాక్టర్స్ మీద పట్టుకు వెడుతుంటే ఊరుకుంటున్నారు. ఇలా తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Government may take note of it.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఖచ్చితముగా చర్య తీసుకుంటాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– గోదావరి, కృష్ణా, పెన్నా నదులలో ఇసుక వేలం వేశారు, టెండర్స్ పిలిచారు. టెండర్స్ కూడా వేయడం జరిగింది. ఇప్పుడు పోస్ట్‌పోన్ చేశారు. దానికి కారణాలు ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానికి దీనికి సంబంధము లేదు.

శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు:– క్రొత్తగా టెండర్స్ వేశారు ఎక్కువగా. దానివల్ల మూడు క్రోట్ల రూపాయలు ఎక్కువ ఆదాయం వస్తుంది. వాటిని పోస్ట్‌పోన్ చేశారు. పాతవారే నడుపుతున్నారు. దీనికి కారణాలు ముఖ్యమంత్రి గారు చెప్పాలి. మూడు కోట్ల రూపాయల ఆదాయం పోతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంపార్టెంటే కావచ్చు కాని ఇది రిలవెంట్ కాదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– సెలిపి వేయడంవల్ల మూడు కోట్ల రూపాయలు నష్టం వస్తోంది ప్రభుత్వానికి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇర్రెలవెంట్ దానికి జవాబు ఎట్లా చెపుతారు? మీరు అడిగిన ప్రశ్నకు ఇక్కడ ఉన్న ప్రశ్నకు సంబంధము లేదు. నిజానికి అది రెలవెంట్ కాదు. దానికి వేరే ప్రశ్న ఇవ్వండి. దానిని అడ్మిట్ చేస్తాము. దానికి సమాధానం చెపుతారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఇసుకకు బోర్డర్స్ పిలిచారు. వాటిని ఎందుకు సోస్పోన్ చేయాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– అది సరే – It is not relevant to this. You cannct expect an answer for this. అది వేరే ఇస్యూ. You put another question.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు క్వశ్చన్స్ ఫారములో కాని షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ ఫారములో కానే ఇవ్వండి. That is not at all relevant to the present question. It is altogether a different subject. How can that issue be answered here?

ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు కోచింగ్ కేంద్రాలు

16—

*1709(బి)–సర్వశ్రీ టి. వెంకయ్య (తాడికొండ), పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):– సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఎస్.సి., ఎస్.టి. బాలురను ఐ.ఎ.ఎస్. మరియు ఐ.పి.యస్. పరీక్షలకు తయారు చేయుటకై ఏవైనా కోచింగ్ కేంద్రాలున్నాయా; అయినచో, వారి సంఖ్య ఎంత;

(ఆ) ఈ నిమిత్తం సాలీనా ప్రభుత్వం ఎంత సొమ్ము కేటాయించినారు;

(ఇ) సదరు కేంద్రాల్లో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. మరియు ఇతర పై పదవులకు యింతవరకు ఎంతమంది అభ్యర్థులు శిక్షణ పొందినారు;

(ఈ) ప్రాంతీయవారీ కేంద్రాలను తెరచుటకు ఏడ్నైనా ప్రతిపాదన గలదా?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎమ్.లక్ష్మీదేవి):

(అ) అవున్నండీ, షెడ్యూల్ తెగల అభ్యర్థులను ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. పరీక్షలకు సన్నద్ధులను చేయడానికి మన రాష్ట్రంలో ఏడు శిక్షణ కేంద్రాలు ఉన్నాయి.

(ఆ) ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం కేటాయించే మొత్తాలు సంవత్సరం సంవత్సరానికి మారుతూ ఉంటాయి. 1990-91 సంవత్సరానికి సాంఘిక, సంక్షేమ నిధుల నుండి రూ. 44.55 లక్షలు, గిరిజన సంక్షేమ నిధుల నుండి రూ.2.00 లక్షలు కేటాయించడం జరిగింది.

(ఇ) ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన 76 మంది షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన అభ్యర్థులు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఇతర ఉన్నత పదవులకు ఎంపిక య్యారు.

(ఈ) ప్రతి ప్రాంతంలోనూ రెండు కేంద్రాలు ఇప్పటికే పని చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రాంతీయవారీ కేంద్రాలను ప్రారంభించాలనే ప్రతిపాదనలు ఏవీలేవు.

9.30 ఉ. శ్రీ టి.వెంకయ్య:- అధ్యక్షా, ఎస్.సి.,ఎస్.టి. విద్యార్థులకోసం నిర్వహించే స్టడీ సర్కిల్స్ సమర్థవంతంగా లేవన్న ఉద్దేశంతో ఈ ప్రశ్న వేయడం జరిగింది. విద్యార్థులకు భృతి క్రింద 300 రూ.లు పుస్తకాలకు 500 రూ.లు ఇస్తున్నారు, ఇది తక్కువ. ఈ మొత్తాలను పెంచే ఆలోచన ఉందా? ఇక ఎకామడేషన్ విషయానికొస్తే ఒక్కొక్క రూములో 4, 5, 6 మంది ఉంటున్నారు. ఎకామడేషన్ కూడా బాగావుండేట్టు చూడాలి హైదరాబాదులో, వైజాగ్‌లో ఈ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగింది. హైదరాబాదులోని స్టడీ సర్కిల్‌పై పెషరును తగ్గించేందుకు రీజియన్-వైజ్‌గా స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తారా? వైజాగ్‌లో మాదిరిగా తిరుపతిలోను, విజయవాడలోనూ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తారా? ఇక మరో అంశం ఏమిటంటే ఈ స్టడీ సర్కిల్స్‌లో స్టాండర్డ్స్ తక్కువగా వున్నాయి కాబట్టి స్టాండర్డ్స్‌ను ఇంప్రూవ్ చేసేందుకు ఎక్స్‌పర్ట్స్‌ను పిలిపించే ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి యం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఇప్పుడు హైదరాబాద్ విశాఖపట్టణాల్లో ఉన్న స్టడీ సర్కిల్స్‌కు హాస్టల్స్ ఉన్నాయి. ప్రతి రీజియన్‌లోనూ రెండు, రెండు కేంద్రాలు ఉన్నాయి. వారు స్టాండర్డ్ ఇంప్రూవ్‌మెంట్ గురించి అడిగారు..

(అంతరాయము)

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు. చీఫ్ మినిస్టర్ దగ్గర చాలామంది ఉన్నారు. Yesterday we noticed. Today we noticed and tomorrow we are going to notice it. Everybody is going to notice it.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– రెండు సీట్లు పెట్టుకొమ్మని వారు సలహా ఇచ్చారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అట్లా పెట్టుకొంటే డిస్టర్బెన్స్ లేకుండా వుంటుందని సలహా ఇచ్చాం.

శ్రీమతి యం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఇప్పటికి ఒక్కొక్క రీజియన్‌లో రెండు చొప్పున స్టడీ సర్కిల్స్ ఉన్నాయి. ఇప్పుడు కొత్తవాటిని ప్రతిపాదన లేదు. స్టాండర్డ్‌ను ఇంప్రూవ్ చేసేందుకే ఎక్స్‌పర్ట్స్ సలహాలు తీసుకోవడం జరుగుతోంది. ఇక స్టడీ సర్కిల్స్‌కోసం లక్ష రూపాయలు ఖర్చుపెట్టి బంజారాహిల్స్‌లో ఒక బిల్డింగ్ కట్టేందుకు నిర్ణయించాం. తప్పనిసరిగా స్టాండర్డ్‌ను పెంచే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. పెంచలయ్య:– అధ్యక్షా, ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్ సెలక్షన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కోచింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం సంతోషించదగ్గ విషయం. అదేవిధంగా గ్రూప్–1, గ్రూప్–2 కాంపిటేటివ్ పరీక్షలకు, బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కూడా కోచింగ్ ఇవ్వడానికి స్టడీ సర్కిల్స్ ఏర్పాటుచేసే ఆలోచన ఉందా?

శ్రీమతి యం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఇప్పటికైతే అలాంటి ప్రతిపాదన లేదు. తరువాత పరిశీలించి ఎంతవరకు అందుకు అవకాశం వుంటుందో చూసి చర్య తీసుకొంటాము.

పామోలిన్ నూనె గల్లంతు

17–

*3497–సర్వశ్రీ పి.నాగేశ్వరరావు, సి. విఠల్‌రెడ్డి, జి. యాదగిరిరెడ్డి, కె.భిక్షం, పి.నారాయణరావు (మునుగోడు):– సివిల్ సప్లయిల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990 సం. ఆగస్టు నెలలో కరీంనగర్‌జిల్లా, వేమూరు మండలంలో 17 గ్రామాలందలి 35 చౌకధర దుకాణాలకు కేటాయించిన 4,800 కేజీల పామోలిన్ నూనె గల్లంతైన విషయం వాస్తవమేనా;

(అ) అయినచో, దానిని కేటాయించిన వ్యాపారస్థులయొక్క ఈ మోసంలో ప్రమేయమున్న అధికారుల వివరాలను సభా సమక్షంలో ఉంచెదరా;

(ఇ) ఈ విషయమై యింతవరకు ఎట్టిచర్య తీసికోని విషయం వాస్తవమేనా; అయినచో, అందుకు కారణాలేవి?

(పౌరసరఫరాల శాఖమంత్రి శ్రీ పి. వెంకట్రావు):–

(అ) కరీంనగరు జిల్లాలో అట్టి సంఘటన ఏదీ జరగలేదు. గుంటూరు జిల్లా వేమూరు మండలంలో జరిగింది.

(అ) వివరాలను సభాసమక్షంలో వుంచడమయింది.
(అనుబంధం ప్రకారం)

(ఇ) లేదండి, ఈ కేసులో సంబంధమున్న 35 చౌకధరల దుకాణదారులు, నలుగురు అధికారులపైన చర్య తీసుకుంటున్నారు.

వరుస సంఖ్య	గ్రామం పేరు	చౌకధర డిపోడీలరు పేరు	పామోలిన్ నూనె కేజీలలో
(1)	(2)	(3)	(4)
1.	చదలవాడ	1. సి. హెచ్. లక్ష్మయ్య	136
2.	కాకర్లమూడి	2. జి. సాంబశివరావు	136
3.	చావలి	3. సి. హెచ్. సాంబశివరావు	136
		4. జి. కోటేశ్వరరావు	136
		5. ఎ. పి. సి. ఎస్.	136
		6. సిహెచ్. జాన్	136
		7. ఎ. పి. సి. ఎస్/ఇన్‌చార్జి	136
		8. కె. సాంబయ్య136	136
4.	పోతుమర్రు	9. కె. రాబర్టు	136
5.	వేమూరు	10. కె. రంగనాయకులు	186
		11. ఎం. బి. భాస్కరరావు	186
		12. కె. సీతారామయ్య	186
		13. వ్వె. వెంకటేశ్వరులు	186
		14. ఎ. పి. సి. ఎస్.	186
6.	బేతలుపురం	15. పి. మూర్తి	56
7.	చప్పాడు	16. కె. రత్నకుమారి	106
8.	జంపని	17. సయ్యద్ కాన్స్టెదా	136
		18. జి. వెంకటేశ్వర్లు	126
		19. ఎం. మాణిక్యరావు	106
		20. వి. భూషణం	106
		21. ఇ. దేవకరుణమ్మ	106
9.	జూతుమల్లి	22. ఎ. మల్లికార్జునరావు	126
10.	నేర్వలి	23. వి. సాంబశివరావు	126

(1)	(2)		(3)	(4)
		24.	వి. సాంబశివరావు (ఇన్‌చార్జి)	86
		25.	వి. ఉమామహేశ్వరరావు	86
		26.	మహిళామండలి	186
11.	వీరవారిపాలెం	27.	వి. వీరయ్య	186
		28.	పి. దేవదానం	186
12.	బలిజేపల్లి	29.	ఎ.పి.సి.ఎస్(ఇన్‌చార్జి)	186
13.	వరాహపురం	30.	కె. దాస్	226
14.	కూచెల్లపాడు	31.	జి. నారాయణమూర్తి	186
15.	వెల్లబాడు	32.	ఎ. నరసింహారావు	106
16.	అబ్బన్‌గుడవల్లి	33.	కె. రామారావు	126
17.	పెనమర్రు	34.	కె. రామారావు (ఇన్‌చార్జి)	66
18.	కోడిపర్రు	35.	కె. ఏసురత్నం	56
			మొత్తము:	4780

ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు

1. ఎన్‌ఫోర్స్‌మెంటు డెప్యూటీ తాసిల్దారు, తెనాలి.
2. ఎస్‌కాం రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, వేమూరు.
3. సివిల్ సప్లయిస్ రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, తెనాలి.
4. మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, వేమూరు.

శ్రీ పి.నాగేశ్వరరావు:– లక్షలాది కిలోల పామోలిన్ నూనె తినివేస్తున్నారు, అనేక ట్యాంకర్లు గల్లంతు అవుతున్నాయి. మేము కరీంనగర్ జిల్లా గురించి అడిగాము. కాని వారు గుంటూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. Subject to correction we accept it. 35 షాపులలో 4,780 కిలోల పామొలిన్ నూనె పోయిందని ఒప్పుకొన్నారు. అందుకు

బాధ్యుల్నెనవారిపై చర్య తీసుకోలేదని తెలిసింది. అని మేము అడిగితే చర్య తీసుకొంటున్నారు అని సమాధానమిచ్చారు. చర్య తీస్కుకొంటే తీసుకొన్నామని చెప్పండి, లేకపోతే లేదని చెప్పండి. కానీ చర్య తీసుకొంటున్నారు అని చెప్పడం ఏమిటి? ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉన్నారు, అక్రమాలకు పాల్పడిన వారిపై అనేక విధాల్నెన చర్యలు తీసుకోవచ్చు. వారి డీలర్‌ల్నెసెన్సులు కేన్సిల్ చేయవచ్చు. దీనికోసం ఇంత ఆలోచన దేనికి. -They can be suspended immediately. Licences can be cancelled immediately. Why do you go on thinking unless you have got something else in your mind.

శ్రీ పాలడుగు వెంకటరావు:- ఇప్పుడు తీసుకోవడం కాదు, Already, four officers are under suspension, That is under process. నేను ఎందుకు అలా అన్నానంటే- Suspensiion is not a punishment. Further we have to proceed. Still it is in the process.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సస్పెన్షన్ అనేది పనిష్‌మెంట్ కాదన్న విషయం నాకు తెలుసు. వారు సస్పెండ్ అయి చాలా కాలం అయింది. వారిపై చర్య తీసుకొనేందుకు ఇంత కాలం ఎందుకు? ఇంత లెథార్జిక్‌గావుంటే మీరు ఏమి కంట్రోల్ చేస్తారు? లక్షలాది టన్నులు పోతోంది. We know tankers are being lifted away everywhere. మీ నోటీసుకు వచ్చింది కాబట్టి పట్టుకొన్నారు, సంతోషం. కానీ ఇంత లెథార్జి ఎందుకు? సస్పెన్షన్ అనేది పనిష్‌మెంట్ కాదని నాకు తెలుసు. స్టాప్ చేసేందుకు ఏమి చర్యలు తీసుకొంటున్నారో చెప్పండి.

శ్రీ పాలడుగు వెంకటరావు:- ఇండ్లులో పెద్ద ట్రెం ప్లానెస్ ఏమి లేదు. తెలిసిన ఒక నెల ట్రెం లోనే విజిలెన్స్‌వారు రిపోర్ట్ తీసుకొని వెంటనే సస్పెండ్ చేశారు. ఇమిడియట్‌గా 35 షాప్స్‌ను సస్పెండ్ చేశారు, వారికి ఇవ్వలేదు. వారు కోర్టుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. డిపార్టుమెంటల్ చర్య, అన్నిచర్యలు కూడా మనం తీసుకొన్నాము. There is no scope for anybody to escape from this.

18-- హాల్డ్ ప్రాజెక్టు

*3175 (ఎస్).– సర్వశ్రీ ఎ. విరల్ రెడ్డి, (రామన్నపేట), సి. విఠల్ రెడ్డి, ఎం. ఓంకార్, పి. నారాయణ రెడ్డి (మెదక్), పి. కిష్టా రెడ్డి (నారాయణఖేడ్), పి. నరసింహారెడ్డి (జహీరాబాద్), సి. ముత్యంరెడ్డి, సిహెచ్ విద్యాసాగరరావు, పి. నాగేశ్వరరావు, టి పెంచలయ్య, జి. యాదగిరిరెడ్డి, సి. నర్సిరెడ్డి, పి. నారాయణరావు, యం.పి. మ్మెనూరారెడ్డి (కమలాపురం), కె. బిక్షం, డి.చిన మల్లయ్య:– చిన్ననీటిపారుదల, విద్యుచ్ఛక్తి, శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్‌జిల్లాలోని హాల్డ్ ప్రాజెక్టు 1980లో ప్రారంభించబడి, 1986లో పూర్తిచేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) కాల్వలకు ప్రభుత్వం నిధులను విడుదల చేయనందున ఆ ప్రాజెక్టు నిరుపయోగంగా ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) కాల్వలపై వెంటనే రెండుకోట్ల రూపాయలను విడుదల చేసి, వాటిని పూర్తి చేయుటకు ఏర్పాటు చేయుట కలదా;

(ఈ) ఆ ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన భూములకు నష్టపరిహారం ఎంత చెల్లించినారు?

చిన్ననీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):–

(అ) అవునండీ, హాల్డ్ ప్రాజెక్టును 1980లో ప్రారంభించారు పనులు వర్కు 1988లో పూర్తి అయ్యాయి.

(ఆ) కాదండీ, ఎడమకాలువ క్రింద 240 ఎకరాలు, కుడికాలువ క్రింద 560 ఎకరాల భూమికి సేద్యపు నీటిసౌకర్యం కల్పించడం జరిగింది.

(ఇ) కాలువ పనులు చురుకుగా సాగుతున్నాయి. నిధులను సాధ్యమయినంత మేరకు కూటాయించడం జరుగుతున్నది.

(ఈ) మునిగిపోయే భూములన్నింటికి 20 లక్షలా 35 వేలా 300 రూపాయల మొత్తాన్ని చెల్లించడమయింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఆయన సమాధానం నాకేమీ అర్థం కాలేదు. మీకు ఏమైనా అర్థమయితే నాకు చెపితే ఐ విల్ బి వెరీ హాపీ. దీనికి చాలా అన్యాయం జరుగుతోంది. ఈ ప్రశ్నను మరో రోజుకు వాయిదా వేయండి. I will be very happy..

Mr. Deputy Speaker:- If you want the Hon'ble Minister will repeat the answer.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ఫైనాన్షియల్ కన్‌స్ట్రయింట్సువల్ల జాప్యం జరిగిన మాట వాస్తవం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీనివాసుల్‌రెడ్డి గారు చెప్పేది వినండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- ఆగస్టులో ఎంఎల్‌ఏ కి పంపారు. మనకు తెలియదు. ఇట్ ఈజ్ ఏ ప్రాపర్టీ ఆఫ్ ది ఎంట్నెర్ హౌస్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దాంట్లో రీజన్స్...

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- ఆయనకెందుకు సర్, మనకు కావాలి. I am entitled to have the reasons.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది కొంపలు ముసిగిపోయేంత సీరియస్ మ్యాటర్ కాదు.

(ప్రతిపక్షాల నుండి నో, నో, అంటూ కేకలు)

SRI NALLAPUREDDY SRINIVASUL REDDY:- You must be impartial.

(INTERRUPTIONS)

MR. DEPUTY SPEAKER:- There is no doubt that it is a lapse; but it is not that much serious matter.

(INTERRUPTIONS)

SRI NALLAPUREDDY SRINIVASUL REDDY:- It is a very serious matter. There is a lapse.

(INTERRUPTIONS)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి - అసెంబ్లీ సెక్రటేరియట్ రూల్ నం. 39 ని వయొలేట్ చేసింది. And the Secretariat of the Government have voilated Rule 39. రూల్ నం.39 ప్రకారం క్వశ్చన్‌కు నోటీసు యిచ్చిన తరువాత, 5 రోజుల లోపల అడ్మిట్ అయి క్వశ్చన్ సెక్రటేరియట్ చేరాలి. నేను మంత్రి పదవి పోయినప్పటి నుండి మూడు నెలల కాలంలో 500 క్వశ్చన్స్ పైన పంపించాను. క్వశ్చన్స్ చేరిన మూడు వారాల్లో జవాబు రావాలని రూల్ 39 లో వున్నా జవాబు రాలేదు. అన్ స్టార్ క్వశ్చన్స్ కూడా జవాబుకు నోచుకోలేదు. అంత దిక్కు లేని వాడినని అనుకున్నారా? 500 ప్రశ్నలు అడిగితే గవర్నమెంట్ నుండి సమాధానం ఎందుకు రాలేదు? అన్ స్టార్ క్వశ్చన్స్ అన్ని వుంటే, నాక్వశ్చన్ ఒకటి కూడా ఎందుకు లేదు?

(ఇంటరప్షన్స్)

MR. DEPUTY SPEAKER: Let me have my own clarification. శ్రీనివాసులు రెడ్డి గారూ, ఇక్కడ రీజన్స్ యివ్వడమే సబబు. రీజన్స్ యివ్వకపోవడం it is not an omission.

శ్రీ యన్. జనార్దన రెడ్డి:- ప్రశ్న ఏమంటే....

"(a) Whether it is a fact tnat the Principal of Government Junior College, Nagulavancha of Khammam district surrendered two (2) attender posts and one (1) L.D.C. Post and the same is accepted by the Education Department;

(b) Whether the local M.L.A. represented the matter to the Government to restore the said posts;

Answer: (a) Yes, Sir.
(b) Yes, Sir.

For Question (c) If so, action taken thereon?, the answer is -- (c) The Hon. M.L.A. was informed of the circumstances... మేము జవాబు యిచ్చాము అన్నారు.

SRI NALLAPUREDDY SREENIVASUL REDDY:-What is the action taken?

SRI N. JANARDHANA REDDY:- The action taken is the M.L.A. was informed.

(INTERRUPTIONS)

దీంట్లో ఏమీ లేదండీ.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- సర్కమస్టాన్సెస్ ఒకటో, రెండో వున్నాయి. సర్కమస్టాన్సెస్ మెన్షన్ చేస్తే బాగుండేది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- రూల్సింగ్ స్పెసిఫిక్‌గా, ఖచ్చితంగా యివ్వండి. బాగుండెది కాదు. వుడ్ వే.వ్ టీన్

అంటూ ఎందుకు? అజమ్షన్స్. ప్రిజమ్షన్స్ లేకుండా, స్పెసిఫిక్గా రూలింగ్ యివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ మెయిన్ క్వశ్చన్స్కు ఆన్సర్స్ వచ్చాయి. రీజన్స్ యిన్ఫార్మ్ టు ది మెంబర్ అని అన్నారు. The same reasons would have been given. It is omission on the part of the Office.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్రెడ్డి:- అవసరమే, వుండి తీరాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరమే, వుండి తీరాలి అనక పోయినా, మీనింగ్ ఈజ్ ది సేమ్.

(ఇంటరప్షన్స్)

శ్రీనివాసులురెడ్డిగారూ, ఆఫీస్ వయొలేట్ చేస్తోందని సీరియస్ అలిగేషన్ పెట్టారు. రూల్ వున్న మమాట నిజమే. ఒక్కొక్క మెంబరు 500 క్వశ్చన్స్ చొప్పున యిస్తే అసెంబ్లీ ఆఫీసు, ఈ ప్రభుత్వం చాలుతుందా? 365 రోజులూ శాసనసభ సమావేశం అయినప్పటికీ ఆ మ్యాటర్ కన్వే చేయగలమా? ఇంత హెవీగా యిస్తారు కాబట్టి 5 రోజుల లోపల కంప్లయ్ కాలేక పోతున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్రెడ్డి:- ఒక్క ప్రశ్నకూ నోచుకోలేదా? రూల్సులో యిన్ని ప్రశ్నలకు పైన అన్స్టార్డ్ పంపించకూడదు అని వుందా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- హ్యాట్ నంబర్ ఆఫ్ క్వశ్చన్స్ వస్తున్నాయి కాబట్టి కాస్త లేట్ అవుతోంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్రెడ్డి:- మీరు రూల్సు మార్చండి, అప్పుడు ఒప్పుకుంటాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- స్టాఫ్ను మూడు రెట్లు పెంచినా ఆ సంఖ్యలో ప్రశ్నలు వచ్చినప్పుడు టైమ్లో కంప్లయ్ చేయలేము.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్రెడ్డి:- పార్లమెంటరీ డెమోక్రసీ మీద నమ్మకం వుంటే సంఖ్యను పెంచండి.

MR. DEPUTY SPEAKER:- Unusually heavy number of questions are being given. 10 ఉ.

SRI NALLAPUREDDY SREENIVASULU REDDY:- You amend the rules. You change the rules....

MR. DEPUTY SPEAKER:-In order to uphold the dignity of the House and Parliamentary democracy, we must have some principles and just for the sake of testing the office or testing the Ministers or the Speaker, if you go on giving thousands of Questions, it will become a laughing stock.

(INTERRUPTIONS)

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- రూల్స్ అమెండ్ చేయండని చెబుతున్నాను. నేను రూల్స్ చెబుతున్నాను. మీకు ఇష్టం లేకపోతే రూల్స్ అమెండ్ చేయండి.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, డెప్యూటీ స్పీకర్‌గా తమరు మాట్లాడినది చాలా విచారకరంగా, బాధాకరంగా ఉంది. సభ్యులను ప్రశ్నలు వేయడానికి అనర్హులని అనడం సమంజసంగా లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అనర్హులని నేను అనలేదు. వేయవచ్చును. కానీ ఒక్కొక్కరు వేల సంఖ్యల్లో క్వశ్చన్స్ ఇస్తే ఎట్లా? క్వశ్చన్ ఇంపార్టెన్స్‌ని బట్టి, సీరియస్‌నెస్ బట్టి ఉంటే, అసెంబ్లీని గౌరవించి ఇస్తే సరే. ఒక్క మెంబర్ వేల సంఖ్యల్లో ప్రశ్నలు ఇస్తే ఏమని అర్థం చేసుకోవాలి? గతంలో ఇట్లా ఎప్పుడయినా ఉందా?

శ్రీ ఎం. రఘుమా రెడ్డి:- సభ్యులకు ప్రశ్నలు వేసే హక్కు ఉంది. ఈ రకంగా అయితే ఎవరూ క్షమించరు. ఆఫీసు స్టాఫ్‌కి ఇబ్బంది అవుతుందని, బరువు అవుతుందని, క్వశ్చన్స్ వేయడం మానివేయమంటారా? ఇదేమిటి? అసలు మీ ఆఫీసు పనే చేస్తోందా? మీరు పని చేస్తున్నారా? క్వశ్చన్స్‌కి అన్సర్స్ సరిగ్గా లేవు. వేసిన క్వశ్చన్స్ రావు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 360 రోజులూ అసెంబ్లీ సమావేశమయినా అవన్నీ డీల్ చేయడానికి సమయం చాలదు.

ఆఫీసు సక్రమంగానే పనిచేస్తోంది. ఆఫీసుని టెస్ట్ చేయడానికో, గవర్నమెంటుని టెస్ట్ చయడానికో, స్పీకరును టెస్ట్ చేయడానికో ఫస్ట్రేగా వేల సంఖ్యలో ప్రశ్నలు ఇస్తే బాగుండదు. సీరియస్ నెస్‌నీ బట్టి, ఇంపార్టెన్స్‌ని బట్టి ఇవ్వండి. తప్పకుండా కన్సిడర్ చేస్తాను. సాధ్యమయినంత వరకూ ఎర్లీగా రూల్స్ కంప్లయ్ చేసుకుని, రూల్స్ పరిధిలోనే యాక్షన్ తీసుకోబడుతుంది. ఆఫీసు ల్యాప్సెస్ ఉన్న చోట తప్పకుండా నేను పని చేసేట్లుగా చేస్తాను. ఆఫీసుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి కరెక్ట్‌గా పని చేసేట్లు చేస్తాను. మెంబర్స్ కూడా దయచేసి కో ఆపరేట్ చేయండి. Let us do the business in a dignified manner.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి :- నాపి 1972-78 సంవత్సరాల మధ్య వేల క్వశ్చన్స్ ఉండేవి. స్పీకరుగారు చాలా వరకూ అడ్మిట్ చేసేవారు. ఇప్పుడు 500 ప్రశ్నలు పంపితే 300 అన్‌స్టార్. ప్రింట్ చేసి అక్కడ పారేయడానికి కష్టమా మీ సెక్రెటేరియట్‌కు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అల్‌రైట్.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:- అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో స్టార్డ్ క్వశ్చన్స్ విషయం చర్చించి, ఒక పద్ధతి అవలంబించినట్లుగా, అన్‌స్టార్డ్ క్వశ్చన్స్‌కి కూడా తరువాతి బి.ఎ.సి.లో చర్చించి, సేంప్లేజ్ ఉండాలా, పార్టీవైజ్ ఉండాలా ప్రిఫరెన్స్ ఎట్లా ఉండాలనేది, ఇంకా కొన్ని గైడ్‌లైన్స్ చేసి, చర్చించి ఏదయినా లోపం ఉంటే సరిచేద్దాము. ఈ రోజు చాలా బిజినెస్ ఉంది. కనుక ఇక బిజినెస్‌లోకి పోవడం మంచిది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూల్స్ కమిటీలో ఈ సబ్జెక్ట్ పెడుతున్నాము ఆలోచిస్తాము. ఏ రకంగా డీల్ చేయాలి, ఫీజిబిలిటీ కూడా ఆలోచించాలి. వేలాది ప్రశ్నల్లు ఇస్తే నాకు అభ్యంతరం లేదు. డీల్ చేసే విషయంలో ఫీజిబిలిటీ కూడా ఆలోచించాలి. రూల్స్ విషయంలో నా ఒక్కడికే కాదు. బి.ఎ.సి.లో, రూల్స్ కమిటీలో కూడా పెట్టి చర్చిద్దాము.

SRI P. ASHOKA GAJAPATHI RAJU (Vizianagaram):- My submission to the Chair is that till now you are allowing starred questions party wise and unstarred questions individually. Every Member has got a right to give an unstarred question and entitled to get the answer. You have got a procedure and the Government have also got a procedure.

If there is any problem, it is for you to solve. The Government is making use of the unability and avoding answering certain questions. If a Member feels it important only, he gives a question. Otherwise, he does not. Asking to reduce the number of questions is not correct. If there is any difficulty, solve the problem and pull up the Secretariat and correct your own Secretariat. By asking reduction in the number of questions given, the democracy itself loses its importance.

MR. DEPUTY SPEAKER:- You please see the capacity of the office, possibility of getting the answers from the Government and bare with us. You see the feasibility....

SRI P. ASHOKA GAJAPATHI RAJU:- If the Government does not give proper reply, the Government has to be pulled up. There is no other way.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, తమరు ఒక విషయం గమనించాలి. సభ్యుడు ఒక ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానం రాయాలి కానీ అప్పుడే మెంబర్‌కి చెప్పాము అని అనడం ఏమిటి? బాగాలేదు. కరెక్ట్ చేసే బదులు తమరు కూడా సమర్థించడం ఏమిటి? ఆఫీసు లోపమయినా, ఎవరి లోపమయినా, సమాధానం యథాతథంగా ప్రశ్నించడానికి బదులు అప్పుడే సభ్యుడికి చెప్పాము అనడం ఏమిటి? అసలు సమాధానం ఎట్లా అవుతుంది? అటువంటప్పుడు సభకు ప్రశ్న రావలసిన అవసరం ఉండేది కాదు.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:- అన్‌స్టార్డ్ క్వశ్చన్స్‌కి కూడా బి.ఎ.సి. లో చర్చించి స్క్రీన్‌లైన్ చేస్తామన్న తరువాత, ట్రిం సేవ్ చేస్తే బాగుంటుంది. మళ్లీ దాని మీదనే రెపిటీషన్ అయితే ఎట్లా?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- బి.ఎ.సి. కాదు. అన్‌స్టార్డ్ క్వశ్చన్స్ సమాధానం రాబట్టడానికి సభ్యులు వేస్తారు కనుక

దానికి బి.ఎ.సి.లో చర్చించే పని లేదు. సమాచారం కొరకే సభ్యులు ప్రయత్నం చేస్తారు. ప్రింట్ చేయడానికి ప్రభుత్వానికి భారం కాదు. దయచేసి అన్‌స్టార్డ్ క్వశ్చన్స్ యథాతథంగా ఉండాలని కోరుతున్నాను. 300 మంది సభ్యులు అడిగినా రావచ్చు. ఎందుకు బి.ఎ.సి.లో పెట్టాలని రామచంద్రా రెడ్డి గారు అంటున్నారో నాకు అర్థం కాలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- తమరు ఆఫీసు సిబ్బంది యొక్క ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రశ్నలు వేయాలంటున్నారు అది సరి కాదు. మాక్కు కావలసిన సమాచారం అందించడానికి సరిపోయే విధంగా ఆఫీసు పని చేయాలి. ఆఫీసు అనుకున్న రీతిగా మేము పని చేయాలంటే మాకు సాధ్యమయిన పని కాదు. మీరు యాక్సెప్ట్ చేయడం సరి కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు బ్లేం చేసే ముందు ఆఫీసు కెపాసిటీని కూడా దృష్టిలో పెట్టుకుని చేయాలి, కెపాసిటీకి మించి ....

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఆఫీసు మాకు అవసరం అయ్యే తీరుగా ఫంక్షన్ చేసే విధంగా చూడాలి.

శ్రీ ఎం. ఓంకార్:- ఏదో విధంగా తొందరపాటుగా ఒక మాట జారింది. మొత్తం మీద ఒకటి చెప్పాలి. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సభ్యుడికి ఉన్న ఇన్‌హెరెంట్ రైట్. స్టార్డ్ లేదా అన్‌స్టార్డ్ , ఏ రూపంగా నయినా సరే అడగవచ్చు. ఆ హక్కుని హరించడానికి వీలు లేదు. అటువంటప్పుడు స్టాఫ్ విషయం మీకు సంబంధించినది. శరీరాన్ని బట్టి కోటు కుట్టాలి కానీ, బట్టను బట్టి శరీరాన్ని తగ్గించలేము. ఇది పనికి రాదు. ఇది దృష్టిలో ఉంచుకునే చేయాలి. ఇటువంటి రెస్ట్రిక్షన్స్ పెట్టడం మంచిది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆల్రైట్. తరువాతి సబ్జెక్ట్‌కి పెడధాము.

డా. ఎం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం):- క్వశ్చన్‌కి ఆన్సర్ ఇచ్చేటప్పుడు ఈ క్వశ్చన్‌కి వ్యాసింది చూడండి.For the question "(c) if so, action taken thereon?", the answer given is: "(c) The Hon. M.L.A. was informed of the circumstances leading to the surrender of the aforesaid posts in the Lr.Rc.No. 483/JC-4-2/90, dated: 22.8.1990.

dated: 22.8.1990 of the Director of Intermediate Education." అన్నారు. ఇటువంటి అన్సర్ ఎట్లా పనికి వస్తుంది. వై ఇటీజ్ సరెండర్డ్ అనేది కూడా చెప్పాలి. వై ఇట్ కుడ్ నాట్ బి రెసోర్డ్ అనేది కూడా చెప్పాలి. Why it was surrendered and restored should be made known to the House. In future, this kind of answer should not be there. The reasons or circumstances should be explained to the M.L.As.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంప్రెహెన్సివ్‌గా రిప్లయిస్ ఇవ్వాలి, కృష్ణయ్యగారు జీరో అవర్ విషయం చెబుతానన్నారు, చెప్పండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- జీరో అవర్ విషయం రెయిజ్ చేసే ముందు ఒకటి చెప్పాలి. శ్రీనివాసులురెడ్డి గారికే జరిగిందా అన్యాయం? మేము కూడా ఎన్నో ప్రశ్నలు వేశాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సరే. వదిలేయండి. జీరో అవర్ సబ్జెక్ట్ చెప్పండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- 1696 ప్రశ్న చూడండి. ముఖ్యమైన ప్రశ్న. సమాధానం ఏం రాశారో చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్‌స్టార్డ్ క్వశ్చన్స్‌కి రిప్లయిస్ సరిగ్గా రాకపోతే నన్ను ఛేంబర్స్‌లో కలవండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అందరికీ అదే అన్సర్ అయితే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్‌స్టార్డ్ క్వశ్చన్‌కి ఇక్కడ డిస్కస్ చేయలేము. సరైన విధంగా రిప్లయిస్ రాకపోతే నన్ను ఛేంబర్‌లో కలవండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా 10.00
ఎల్.బి.నగర్ మునిసిపాలిటీ పరిధిన ఉన్న సరూర్‌నగర్ ఉ. ప్రాంతంలో సరూర్‌నగర్ సర్వే నెం.9/1లో 540 ఎకరాల భూమి ఉంది. ఇది గవర్నమెంటు భూమి. అక్కడ దానిని ఎన్.టి. రామారావు నగర్ అని పేరు పెట్టుకుని 10 సంవత్సరాల నుంచే 15 వేలమంది 5 వేల గుడిసెలు వేసుకుని అత్యంత పేదవాళ్లు అక్కడ నివాసం చేస్తున్న విషయం అందరికీ తెలుసు.

ఇది అనేక పేపర్లలో, అనేక పర్యాయాలు వచ్చింది. ఇక్కడున్నటు వంటి ఈ భూమిని నాదని కొంతమంది భూ బకాసురులు కోర్టులను, గవర్నమెంటును మోస పుచ్చే రికార్డులను సృష్టిస్తున్నారు. వాళ్లు అక్కడ 10 సంవత్సరాల నుంచి ఉంటున్నారు. అయితే దురదృష్టవశాత్తు ఇక్కడ ఈ అసెంబ్లీ నాయకత్వం ఎవరి చేతుల్లలలో ఉండాలన్న పరిస్థితి వచ్చినప్పుడు 1990 డిసెంబరు 7వ తేదీన కర్ఫ్యూ ప్రకటించిన రోజునే అక్కడ మొత్తం గుడిసెలు తగులబెట్టడం జరిగింది. ఆ రోజుల్లా ఎక్సు మినిస్టర్ బాపి రాజు గారు, రంగారెడ్డి జిల్లా కలక్టరయిన కుట్టి గారు చూశారు. దానిని ఆపారు. అధ్యక్షా అంతటితో అయిపోవడం కాదు. డిసెంబరు 7వ తేదీ నుంచి క్రూడా ఈనాటి వరకూ అక్కడ గుడిసెలు కాలబెడుతున్నారు. పీకేస్తున్నారు. రక్షణ లేదు. అనేక పర్యాయాలు కలక్టరు గారికి రిప్రజెంటు చేయడం జరిగింది. రాత్రి క్రూడా గుడిసెలు పీకేశారు. కొట్టారు. గూండాలు స్వైర విహారం చేస్తున్నారు. ఈ భూ బకాసురులకు ఈ అసెంబ్లీలో ఉన్నటువంటి ఎం.ఎల్.ఏలూ కొంతమంది సహాయపడుతున్నారు. అక్కడ ఆపకపోతే చాలా తీవ్రమయిన పరిస్థితి ఏర్పడుతుంది. 15 వెల మంది గుడిసెలు ఉన్నాయి. నిన్నటి రాత్రి కూడా పీకేశారు. అక్కడున్న పోలీసులు భూ బకాసురులకు నేరుగా సహాయం చేస్తున్నారు. డి.ఎస్.పి రాజు గారు, నాయుడు గారు అంతా ఆయన్ని ఇష్ట ప్రకారం చేస్తున్నారు. ప్రభుత్వయంత్రాంగం ఉందా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యు హావ్ ఎక్స్‌ప్లెయిన్డ్ ఇట్ ఇన్ డీటెయిల్. జీరో అవర్‌లో సమాధానం ఇవ్వడం అన్నది - గవర్నమెంటు వర్గ ఉంటే ఇస్తారు. లేకపోతే నోట్ చేసుకుంటారు. ప్రశ్న ఉంటే ఇవ్వండి అడ్మిట్ చేస్తాను. సమాధానం వస్తుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- ఇంపార్టెంటు విషయం అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు డీటెయిల్డ్‌గా చెప్పారు. మీ ఛాన్స్ అయిపోయింది. ప్రభుత్వం ఫాలో అయ్యారు. యు లీవ్ ఇట్ దేర్. మీరు ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి సఫిషియంట్ టైం తీసుకున్నారు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- ప్రభుత్వం సమాధానం చెప్పకపోతే ఎందుకు?

(అంతరాయం)

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):- రెవిన్యూ మంత్రిగారు ఉన్నారు కదా సమాధానం చెప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యు కెనాట్ కంపెల్...

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కృష్ణయ్య గారు ఏమి చెప్పినా రికార్డులోకి పోదు. కృష్ణయ్య గారూ మీరు ఏమి చెప్పినా రికార్డులోకి పోదు. కూర్చోండి. మీ టర్న్ అయిపోయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇండ్లను కూల కొట్టారు. గవర్నమెంట్ వెపొమెంటు యాక్షన్ తీసుకుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన డీబేయిల్డ్‌గా చెప్పారు. దటీజ్ ఓవర్. ప్రతీ దానికి గలాభా చేయడం అన్నది పెట్టుకోకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సమాధానం చెప్పకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పవలసిన నెససిటీ లేదు.

(అంతరాయం)

మీకు అంత శ్రద్ధ ఉంటే ఎస్.ఎస్.క్యూ గానీ, అర్జంట్ మోషన్‌లో కానీ ఇవ్వండి. జీరో అవర్‌లో అప్పటికప్పుడు సమాధానం చెప్పాలంటే ఎట్లా?

శ్రీ ఎం. ఓంకార్:- సర్ ఒక విజ్ఞప్తి. ఏమంటే - ప్రశ్నించడానికి అవకాశం ఇచ్చినప్పుడు మీరు మంత్రి గారిని అడగండి. సమాధానం చెప్పడం, చెప్పకపోవడం వారి ఇష్టం. చెప్పకపోతే మీరు కంపెల్ చేయవద్దు. ఆమాత్యం అడిగి తెలుసుకోవడం మంచిది కదా. అంతవరకూ అడగండి.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:- మా దగ్గర సమాధానం ఉంటే దాచిపెట్టవలసిన అవసరం లేదు. సమాధానంతో రెడిగా రావడం అంటే అందరూ సర్వజ్ఞులుగా ఉండరు అన్ని విషయాలలో. నిన్న నేను సభ్యులు మ్కెకులు గురించి అడిగితే నా దగ్గర సమాధానం ఉంది కాబట్టి మస్కతి గారు అడిగినప్పుడు చెప్పాను. సమాధానం లేకుండా ఒక ప్రశ్న ఉత్పన్నం అయినప్పుడు మేము నోట్ చేసుకుంటాము కానీ సమాధానం ఉంటే చెప్పకుండా ఉండవలసిన అవసరం లేదు. మేము నోట్ చేసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్:- ఆ మాట చెబితే సరిపోతుంది. సమాధానం తెప్పించి చెబుతాను అనండి.

శ్రీ పి. ఇందా రెడ్డి:– ప్రభుత్వానికి రక్షణ ఇచ్చే బాధ్యత ఉంది, కదా.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక ఆ సబ్జెక్టు వదిలేయండి కృష్ణయ్యగారూ కూర్చోండి. మీరు విషయాన్ని పూర్తిగా వివరించారు. ప్రభుత్వం నోట్ చేసుకున్నారు. ప్రభుత్వం దగ్గర సమాచారం లేదు. సమాధానం ఎట్లా వస్తుంది?. జీర్ అవర్‌లో సమాధానం ఎట్లా వస్తుంది? రావలసిన సెససిటీ లేదు. వారి దగ్గర ఉంటే చెబుతారు లేకపోతే లేదు. రూల్సు కాస్త తెలుసుకోండి. రూల్సు ఫాలో కండి.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:– వాట్ ఫర్ ది రూల్స్? రూల్సు ఎందుకండీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్సు ఎందుకు ఉన్నాయో అన్నది ఇక్కడ ప్రశ్నించడానికి వీలు లేదు. వాటి ప్రకారం ఇక్కడ అందరూ నడుచుకోవాలి. రూల్సు శాసన సభ్యులు క్రమ బద్ధంగా నడుచుకోవడానికి ఉన్నాయి.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య:– నాకు సమాధానం రానందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎన్. వి. కృష్ణయ్య వాకౌట్ చేసినారు)

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా తమ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి ఒక విషయం తీసుకు వస్తున్నాను. 1989 మే నెలలో జిల్లా సెలక్షన్ కమిటీలు ఉపాధ్యాయుల నియామకం గురించి ఇంటర్వ్యూలు, ఆ తరువాత మౌఖిక పరీక్షలు నిర్వహించినారు. ఈ మౌఖిక పరీక్షలకు 6 వేల మంది అభ్యర్థులు హాజరయ్యి ఉత్తీర్ణులయ్యారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ఈ 6 వేలమందిని పూర్తిగా వెయిటింగ్ లిస్ట్‌లో పెట్టకుండా ఉట్టిగా గాలికొ వదిలేశారు. 1983–85 మధ్య కాలంలో ఈ రకంగా అదనంగా ఉన్న క్యాండిడేట్స్‌ను దశలవారీగా ఉద్యోగాలలో నింపుతూ రావడం జరిగింది. 1989 మే నెలలో ఉత్తీర్ణులయిన క్యాండిడేట్స్‌కు ఇంతవరకూ అతీగతీ లేదు. కొంతమందిని అపాయింట్ చేశారు. కొంతమందిని వేయిటింగ్ లిస్ట్‌లో పెట్టారు. కొంతమందిని వెయిటింగ్ లిస్ట్‌లో లేకుండా అబ్‌జార్బ్ చేస్తూ వచ్చారు. 6 వేల మంది ఉత్తిగా మిగిలిపోయారు. అన్ని రకాల పరీక్షలలో ఉత్తీర్ణులయ్యి, వయస్సు సరిమితి దాటిపోతోంది. మనకు అవసరం కూడా

ఉంది. ఆ దృష్టితో ఇది ప్రభుత్వం పునరాలోచన చేసి వారందరిని అబ్‌జార్బ్ చేయడానికి పూనుకోవాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు వద్ద సమాచారం ఉంటే చెప్పవచ్చు.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి:– లేదండీ. వారు సలహా ఇచ్చి పరిశీలించమన్నారు. పరిశీలిస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, హోటల్స్ మజ్దూర్ సంఘం జనరల్ సెక్రటరీ శ్రీ ఎన్.కె. బోస్‌గారు 6వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. మినిమమ్‌వేజ్ అడ్వయిజరీ బోర్డు కమిటీ వారు నివేదించిన మినిమమ్ వేజ్ విషయంలో జి.ఓ. తీయవలసిన అవసరం కార్మిక మంత్రి గారికి ఉంది. ముఖ్యమంత్రి గారికి, కార్మిక మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నారు. 1986 లో ఇచ్చిన మినిమమ్ వేజెస్. 1991 అంటే 5 సంవత్సరాలయి పోయింది. అధిక ధరలతో అకాశమంటుతున్న తరుణంలో వారిని ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. మినిమమ్ వేజ్ బోర్డు వాళ్లు ఇచ్చిన రు. 855 లకు జీ.ఓ. తీసి వారి ప్రాణాలను రక్షించాలని కోరుతున్నాను. 10 రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు. దీని విషయంలో మంత్రిగారు. జీ.ఓ. తీస్తామని వాళ్ళు ఇస్తే నిరాహార దీక్ష వదులు కోవడానికి సమ్మతిస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా...

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:– మేము నోట్ చేసుకున్నాము. మీరు దానిని మరలా క్వశ్చనవర్‌లో చేస్తున్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– రెండు రోజుల నుంచీ చెబుతున్నాము. వారి ప్రాణాలను రక్షించండి.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– సర్, జవాబు ఉంటే మేమే చెబుతాము. మీరు అడగవద్దు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమాధానం ఉంటే వారే చెబుతారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– లేబర్ మినిస్టర్ గారు రెడిగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి కూడా మేము చెప్పాము. వారు చెప్పినా మాకు అభ్యంతరం లేదు. ఎవరు చెప్పినా మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:- మీరు చెప్పిన విషయాన్ని లేబర్ మినిస్టర్ గారు గ్రహించారు. విషయాలన్నీ గమనించి పరిశీలిస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మినిమమ్ వేజ్ బోర్డు కమిటీ పంపించినా వానికి జీ.ఓ. తీయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మళ్లీ డిస్కషన్ పెడితే ఎలా?

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఎప్పుడు ఇస్తారో సమయం చెప్పమనండి. 5 సంవత్సరాలయిపోయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అసలు రిప్లయి లేకపోతే సమయం ఏమి చెబుతారు. జీరో అవర్‌ని డిస్కషన్ చేస్తారా ఏమిటి? దయచేసి కూర్చోండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

10.00 గం. MR. VIRASAT RASOOL KHAN (Charminar):- Sir, I would like to bring to your notice about the power position in the twin cities. There is severe power cut in twin cities. It is unscheduled power cut. Examinations are approaching. There is no power continuously for 3 to 4 hours. It is really power cut but the authorities cannot announce it officially. I don't understand why the Government is feeling shy to announce the timings of the power cut. It is not the fault of the present Government. It has been going on for the last so many years. I request the present Government to announce the timings of the power cut so that people can adjust themselves. I request you to give ruling in the matter. I want the Power Minister to announce in the House about the Power position.

MR. DEPUTY SPEAKER:- The Hon'ble Minister has followed it.

شری سید سجاد:- شہر حیدرآباد میں صرف 23 مساجد میں لاؤڈ اسپیکرس کے استعمال کی اجازت دی گئی ہے۔ حیدرآباد میں کئی مساجد ہیں۔ ان سارے مساجد میں لاؤڈ اسپیکرس کے استعمال کرنے کی اجازت دی جائے۔

MD. VIRASAT RASOOL KHAN:- Please ask the Minister to clarify the position. Examinations are approaching. Let him announce in the House.

MR. DEPUTY SPEAKER:- They will give.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చిన్న విషయం కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతి సబ్జెక్ట్‌కు మీ మద్దతు అక్కర లేదు. మీ టర్న్ వచ్చినప్పుడు మాట్లాడుదురు. దయచేసి మధ్యలో కల్పించుకోవద్దు. హౌస్‌ను డిస్టర్బ్ చేయవద్దు.

شری سید سجاد :۔ اولڈ سٹی کے پورے مساجد میں لاؤڈ اسپیکرس کے استعمال کرنے کی اجازت دیجائے - جناب ڈپٹی اسپیکر صاحب میری ایک بات تو سنئے - مجھے صرف ایک منٹ دیجئے - پورے مساجد میں لاؤڈ اسپیکرس استعمال کرنے کی اجازت دیجائے -

MR. DEPUTY SPEAKER :- Nothing will go into the record. I have permitted Mr. Narsireddy to speak.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలలో వుండే చిన్న, చిన్న చెరువుల క్రింద రెండు, మూడు సార్లు చెరువులు సిండితే తప్ప పంటలు పండించుకొనే అవకాశం లేని రైతులు వున్నారు. అలాంటి వారందరికీ 5 నెలలు, 8 నెలలు నీరు వుండే చెరువుల క్రింద నీటి తీరువ రైతులకు మోయలేని భారాన్ని కలిగిస్తున్నది. రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు ముఖ్యంగా మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ లాంటి ప్రాంతాలలో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలా పెద్ద మొత్తాలలో వాళ్ల దగ్గర వసూలు చేస్తున్నారు. నోటీసులు ఇస్తున్నారు. చాలా ఇబ్బంది పెడుతున్నారు. అలా జరగకుండా చట్టబద్ధంగా, చట్ట పరిధిలోకి రాని చెరువుల క్రింద వసూలు చేసే నీటి తీరువాను వెంటనే ఆపి వేసి వసూళ్లు రద్దు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. వారు ఈ విషయంలో ఏదయినా చేస్తే సంతోషిస్తాను. చెప్పకపోతే కనీసం నోటు వేసుకొని రేపో, ఎల్లుండో వ్రాత పూర్వకంగా పంపిస్తే చాలా సంతోషిస్తాను.

MR. DEPUTY SPEAKER:- I hope the Government has noted it down.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, సంక్షేమ శాఖామాత్యులు గారి దృష్టికి ఒక విషయం తీసుకవస్తున్నాను. సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు యిస్తున్న అలవెన్సులు సరిపోవడం లేదు. ఈ రోజు ఎస్.ఎఫ్.ఐ. తరపున 50 వేల మంది విద్యార్థులు అసెంబ్లీ ముందు ధర్నా చేస్తున్నారు. ఈ ప్రభుత్వం నెలకు రు. 160 లు ఇస్తున్న హాస్టల్ అలవెన్సులు ఇప్పుడున్న ధరలను బట్టి సరిపోవడం లేదు. ఇప్పటికే హాస్టళ్లలో వసతులు లేక, భోజనము రాళ్లు రప్పలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నది మనం చూస్తున్నాము. అందుచేత మంత్రివర్యులు ఈ విషయం గురించి పరిశీలిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారి దగ్గర సమాధానం వుంటే చెబుతారు, లేకపోతే నోట్ చేసుకొంటారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో గృహ నిర్మాణ సంస్థలో పని చేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్స్‌కు సంబంధించిన సమస్య ఇది. గతంలో ఈ శాసన సభలో పోయిన సంవత్సరం ఏప్రిల్ 30వ తారీఖున మంత్రిగారు హామీ కూడా ఇచ్చారు. సుమారు 1700 మంది వర్క్ ఇన్స్పెక్టర్స్ 9 సంవత్సరముల నుండి – ఏ ప్రభుత్వం అయినా కానీ, గత ప్రభుత్వం అయినా కానీ, ఈ ప్రభుత్వ హయాంలో కానీ బాండెడ్ లేబర్‌గా పని చేయించుకొంటున్నారు. 240 రోజులు కంటిన్యూయస్ సర్వీస్‌లో వుంటే పర్మనెంట్ చేయాలనే రూల్స్ కూడా వున్నాయి. అయినా 9 సంవత్సరముల నుండి చేస్తున్నా వాళ్లను పర్మనెంట్ చేయలేదు. వయో పరిమితి కూడా దాటిపోయింది. వేరే ఉద్యోగానికి పోయే అవకాశం కూడా లేదు. I request the Government to look in the matter. ఉమెన్ వర్క్ ఇన్స్పెక్టర్స్ కూడా వున్నారు. వారికి కనీసం ప్రసూతి సౌకర్యం కూడా ఇవ్వడం లేదట. ఆ విషయం విన్న తరువాత చాలా బాధాకరంగా వున్నది. అందుచేత వారు అన్నీ చెబుతూ వుంటారు కాబట్టి ఈ వర్క్ ఇన్స్పెక్టర్స్ సమస్య పరిష్కరించాలని గృహ నిర్మాణ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను అందజేశారు)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, 12-3-1991వ తేదీన మోజంజాహీ మార్కెట్ దగ్గర ఈశ్వరరెడ్డి రిపోర్టర్, కృష్ణా పత్రిక, వెంకటాచారి, రిపోర్టర్, ఆంధ్రజ్యోతి, వాళ్ల ఇద్దరు స్కూటర్ మీద వస్తూ వుంటే సత్యనారాయణరెడ్డిగారు కాచిగూడా సి.ఐ., మఫ్టీ డ్రస్‌లో వస్తూ వీళ్ల ఇద్దరినీ బూటు కాలితో తన్నడం, కొట్టడం

జరిగింది. ఇది గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. మొన్న పేపరులో న్యూస్ కూడా వచ్చింది. ముఖ్య మంత్రిగారు వస్తూ వుంటే ట్యాంక్‌బండ్ దగ్గర పోలీసు కానిస్టేబుల్ ఆటో డ్రైవర్‌ను పట్టుకొని కొడుతూ వుంటే ముఖ్యమంత్రిగారు చూచి అప్పటికప్పుడు సస్పెండ్ చేయమని ఆర్డర్ ఇచ్చినట్లు పేపరులో చదివాము. సంతోషం. కానీ ఇక్కడ ఒక మఫ్టీలో వున్న సి.ఐ. ఆయనకు సంబంధం లేని ఏరియాలో ఇద్దరు మేము విలేఖరులమని చెప్పినా కూడా లెక్క చేయకుండా అమానుషంగా కొట్టడం, జుట్టుపట్టి పీకడం, బూటు కాలుతో తన్నడం జరిగింది. ఇదే కాదు గత సంవత్సరంగా మెదక్ డిస్ట్రిక్ట్‌లో రామలింగారెడ్డి, ఉదయం కరెస్పాన్‌డెంట్ నక్సలైట్స్ టాడా క్రిందఅని చెప్పి అనవసరంగా కేసు పెట్టారు. అదే విధంగా సుదర్శన్, ఆంధ్ర భూమి, ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఇతని మీద కూడా పోలీసులు అనవసరంగా కేసు పెట్టారు. అదే విధంగా కరీంనగర్ డిస్ట్రిక్ట్ మురళీకృష్ణ అనే ఈనాడు విలేకరి మీద కూడా అనవసరంగా కేసు పెట్టారు. గుంటూరు డిస్ట్రిక్ట్ దాచేపల్లిలోని శ్రీనివాసరావు ఒక డెడ్ బాడీని రికవర్ చేశారని చెప్పి న్యూస్ వేస్తే అతనిని తీసుకొనిపోయి పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. విశాఖపట్టణంలో నాగరాజు, మురళీ మోహన్ పట్నాయక్ అనే వారి మీద కూడా తప్పుడు కేసులు పెట్టడం జరిగింది. అదే విధంగా నిజాంబాద్ డిస్ట్రిక్ట్‌లో నరేంద్ర....

MR. DEPUTY SPEAKER:- So many incidents cannot be told.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇది వరకు ఇలాంటి అట్రాసిటీస్‌ను చెన్నారెడ్డిగారు సభ ముందే ఒకటికి, రెండు సార్లు అంగీకరించినారు. మరల అదే రిపీట్ అవుతూ వుంటే ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోదు? అదే విధంగా మహబూబ్ నగర్‌లో శ్రీనివాసగౌడ్‌ను ఒక ఎస్.పి.సి.ఎస్. న్యాయుడుగారు కొట్టారు. అదే విధంగా ఖమ్మం డిస్ట్రిక్ట్‌లో రిసెంట్‌గా కొత్తగూడెంలో ముఖ్యమంత్రిగారి రాక సందర్భంగా భారీగా నిధులు వస్తాలు చేశారని అక్కడి కాంగ్రెస్ వాళ్లే ఒక వర్గం వాళ్లు బాబ్జి అనే ఆంధ్రప్రభ విలేఖరికి సెటిల్‌మెంట్ ఇవ్వగా ప్రచురించినందుకు ఇక్కడ ప్రస్తుతం మంత్రిగావున్న జలగం ప్రసాదరావు వర్గం వాళ్లు అతనిని కొట్టడం జరిగింది. దాని గురించి కూడా ప్రొవిజన్ తీసారు. ఆ రెండు వర్గాల వాళ్లు కాంగ్రెస్ వాళ్లే. అదే విధంగా రంగారెడ్డి డిస్ట్రిక్ట్‌లో....

MR. DEPUTY SPEAKER:- You cannot raise allegations without giving notice. That will not go into the record.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- పర్సీలో ఆంజనేయులనే ఆంధ్రజ్యోతి విలేఖరి పేకాట....

MR. DEPUTY SPEAKER:- In this way you cannot misuse the opportunity given.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- జర్నలిస్ట్ యూనియన్ వాళ్ళు ముఖ్యమంత్రిగారికి వినతి పత్రం పంపించారు. దానిమీద సరైన యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

(వినతి పత్రాన్ని అధ్యక్షులకు అందజేసారు)

10.30 శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ముఖ్యమంత్రి గారు ఉ. దీనిమీద సరైన యాక్షన్ తీసుకోమని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER:- Mr. Muddu Krishnama Naidu, you should not misuse the opportunity given to you. One incident one time - on that basis, you must mention. Please leave it.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, కాచిగూడాలోని పాలపంపిణీ బూత్ నెం. 1131లో ఈ కల్తీపాలను సరఫరా చేయడం జరిగింది. పాలు పంపిస్తున్నాను, పరిశీలించండి.

శ్రీ యం. నరసింహులు (ఆలేరు):- అధ్యక్షా, ఎంతో బాధాకరమైన విషయాన్ని ఈ సభాదృష్టికి తీసుకువస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- పత్రికల వారిపై రెయిడ్ చేసిన దానిమీద సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వారు హోమ్ యిన్వాలని కొరుతున్నాను. ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. మరి ప్రత్యక్ష హత్యలను ప్రోత్సహిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేదు. తరువాత.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- కనీసం విడుదల జరగకుండా కాపాడండి.

డిప్యూటీ స్పీకర్:- డోంట్ వేస్ట్ టైమ్.

శ్రీ యం. నరసింహులు:- అధ్యక్షా, ఎంతో బాధాకరమైన విషయం. దురదృష్టకరమైన సంఘటన. హౌస్ మొత్తం వాళ్ళ కూర్చున్నట్టు ఫీల్ అవుతున్నారు. వారు అర్థం చేసుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఎన్నికలు వచ్చినాయి అని వారు మాట్లాడితే ప్రయోజనం లేదు.

శ్రీ ఎమ్. నరసింహులు:- వారి బలం ఏమిటో అది ప్రజలే నిర్ణయిస్తారు. దురదృష్ట కరమైన, విచారకరమైన సంఘటన. నవంబర్‌లో జగ్గయ్యపేట తాలూకా చిల్లకల్లులో హరిజన సబ్ ఇనస్పెక్టరును కులం పేరుబెట్టి సర్కిల్ ఇనస్పెక్టరు గారు (మోహనరావు) తిట్టిన కారణంగా స్టాఫ్ ముందు అవమాన పరిచిన కారణంగా మానసిక వత్తిడికి లోనై తన రివాల్వర్‌తోనే కాల్చుకొన్ని చచ్చారు. చచ్చిన సందర్భంలో తన చావుకు కారణం 35 పేజీల ఉత్తరం వ్రాశారు. 35 పేజీల ఉత్తరం ప్రజలలోకి వచ్చి సబ్-ఇనస్పెక్టర్ చచ్చినందుకు జనం చాలామంది స్టేషన్ వెళ్ళి అడగడం జరిగింది. ఇనస్పెక్టర్ ఎట్లా చచ్చాడు? మీరు దయచేసి ఈ విషయాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను. ఆ 35 పేజీలలో ఏముందో దయచేసి చూపాలని జనం పోలీస్ స్టేషన్‌కు వెళితే కాల్పులు జరిపారు. ఆయన వుత్తరంలో ఏమివ్రాశారో ఒక్కముక్క ముఖ్యమంత్రిగారికి చదివి వినిపిస్తాను. ముఖ్యంగా సి.ఐ.గారు (మోహనరావు) నన్ను మానసికంగా హింసించేవాడని, కులంపేరుతో ఎగతాళి చేస్తూ తనను మానసికంగా ఎంతో క్రూరంగా దూషించారని ఆయన రాశారు. ఇటువంటి పరిస్థితులలో 35 పేజీల విషయం ప్రభుత్వం వెంటనే బహిరంగ పరచాలి. ఎందుకంటే సర్కిల్ ఇనస్పెక్టరును సస్పెండు చేశారు కానీ అన్‌టచబిలిటీ ఏక్ట్ క్రింద అరెస్టు చేయవలసివుందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయంలో బిల్లకల్లు హరిజన ఇండ్లమీద దాడిచేసి పోలీసు వారు మొత్తం ఆస్తులనుకూడా తీసుకొనిపోవడం జరిగింది. వారికి కాంపెన్సేషన్ యివ్వడమే కాకుండా వారికి రక్షణ కల్పించమని మనవి చేస్తున్నాను. హరిజనుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం గతంలో తెలుగుదేశంకు అలవాటుగా వున్నా, ప్రస్తుతం కాంగ్రెసుకు ఆ అలవాటు రాకుండా ఉండాలని కోరుకుంటూ, జుడీషియల్ ఎంక్వైరీ వెంటనేవేసి హరిజనులలో యిప్పటికే వారి మనస్సులో ఉన్న భయాందోళనలు పెరగకుండా ముఖ్యమంత్రి గారు చర్యతీసుకోవాలని. ఎంక్వైరీ వేసి న్యాయం చేస్తారని ఈ సందర్భంగా నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోమ్ మినిస్టర్, ప్లీజ్ నోట్ దిస్.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:- నరసింహులు గారు వచ్చి పర్సనల్‌గా రిపోర్టు చేశారు. దీనిని గురించి నేను చర్యలు తీసుకుంటాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, సి.ఎమ్. గారు కొంతమందికే ఆన్సర్ చేస్తున్నారు. మాకు కూడా సమాధానం చెప్పాలి.

శ్రీ ఎమ్. నరసింహులు:- హరిజనుల విషయంలో తెలుగు దేశం పార్టీ చేసినట్లు చేయవద్దని, న్యాయం చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, చివరకు హరిజనుల విషయంలో కూడా సమాధానం చెప్పనీకుండా ఈనాడు తెలుగు దేశం పార్టీ అడ్డు పడుతుంది.

10.40 ఉ. SRI N. CHANDRABABUNAIDU:- We demand judicial enquiry. ధైర్యం వుంటే జుడిషియల్ ఎంక్వయిరీ చేయండి, ప్రూవ్ అవుతుంది.

MR. DEPUTY SPEAKER:- No cross-talk please. It will not go on record. I do not permit it.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి.

MR. DEPUTY SPEAKER:- You must behave properly. You cannot dictate.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- డిక్టేట్ కాదు. I am a Member of the House.

MR. DEPUTY SPEAKER:- Without my permission you are unnecessarily intervening. You are violating the rules.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమి చేస్తారండి మీరు, యిది హౌస్.

(ఇంటర్వప్షన్స్)

MR. DEPUTY SPEAKER:- I request all the Members to resume your seats. దయచేసి కూర్చోండి, మీరందరు మీ మీ సీట్లలో కూర్చోండి. సభా సమయం వ్యర్థం చేయవద్దు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, చెన్న క్కారి ఫికేషన్....

MR. DEPUTY SPEAKER:- I have not permitted you. Every Member has got the right to get clarification from the Government, but when the Government are not possessing the information, we cannot compel the Government to answer you. It is the agreement in the B.A.C. Let the Members cooperate with me.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నీవు అమ్ముడు పోయావు, ధైర్యం వుంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ పెట్టు మనండి. We want judicial enquiry.

MR. DEPUTY SPEAKER:- I request Mr. P. Krishnamurthy to make a mention.

(INTERRUPTIONS)

I have not permitted any of the Members.

(INTERRUPTIONS)

Challanges and counter challenges will not go on record. All cross-talks will not go on record.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- హరిజనుల మీద ప్రేమ వుంటే, సిన్సియారిటీ వుంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి.

MR. DEPUTY SPEAKER:- It will not go on record.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, ఒక నిమిషం....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జె.కె. రెడ్డి గారు, దయచేసి కూర్చోండి. మీకు ఒక నిమిషం యిస్తే అందరికి యివ్వాలి.

శ్రీ యం. రఘుమారెడ్డి:- చిన్న క్లారిఫికేషన్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనవసరంగా యిప్పటికే చాలా టైము వేస్ట్ చేశారు. మీకు యిస్తే అందరికి యివ్వవలసి వుంటుంది. There is nothing for clarification here. Every Member has got the responsibility to allow the other Member who is on his legs to speak. I have permitted Sri P. Krishna Murty. Please allow him to make a mention.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఒక చిన్న విషయం క్లారిఫై చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేదు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఎట్లా?

శ్రీ యం. కోదండ రెడ్డి:- అధ్యక్షా....

MR. DEPUTY SPEAKER:- I have not permitted Mr. Kodanda Reddy. Please resume your seat.

SRI M. RAGHUMAREDDY:- I am a Deputy Leader of my Party. క్లారిఫికేషనుకు అవకాశం యివ్వకపోతే ఎట్లా?

MR. DEPUTY SPEAKER:- I cannot help. You are wasting the House's time. Mr.. Krishna Murthy, you please mention.

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు):- ఆయన కూర్చోకపోతే నేను మాట్లాడను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, మనము ఒక కండిషను మీద జీరో అవర్‌ను కంటిన్యూ చేస్తున్నాము. అనేకసార్లు బి.ఎ.సి.లో చర్చించాం. మొన్న కూడ బి.ఎ.సి.లో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చాము. జీరో అవర్‌లో పార్టీకి ఒక ఛాన్సు యివ్వాలనీ - అది రొటేషన్ పద్ధతిలో - అది కూడ 40 నిమిషాల కంటే ఎక్సీడ్ కావద్దు అని అనుకున్నాము. చాలా సమయం అయిపోయింది. జీరో అవర్ 40 నిమిషాల్లో పూర్తి చేయవలసి వుండెను. ఒక్కొక్క పార్టీకి రెండు మూడు సార్లు అవకాశం యివ్వాలనే అడిగే సాంప్రదాయం మంచిది కాదు. గతములో కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు అన్నా, ఒకటే యిస్తూ పోయాము. ఒక సభ్యుడు నిలబడి మాట్లాడేటప్పుడు అబ్‌స్ట్రక్ట్ చేయడం మంచిది కాదు. 40 నిమిషాలు అనుకున్నాము. Otherwise, Rules won't permit.

శ్రీ యం. రఘుమా రెడ్డి:- హౌస్‌లో కమేషన్ వచ్చింది. దాని గురించి క్లారిఫికేషన్ లేకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- అదికమోషన్‌కు మరింత యాడ్ చేస్తుంది. Your clarification will further add commotion. That is why, I requested to resume your seat. Please allow Mr. P.Krishnamurthy to make a mention.

శ్రీ యం. రఘుమా రెడ్డి:- నాకు మైక్ యివ్వండి, యింత రిజిడ్‌గా వుంటే ఎట్లా? If you do not co-operate with us, we will not co-operate with you.

MR. Deputy Speaker:- I have abundantly given co-operation to you. Mr. Krishna Murthy.....

శ్రీ పి. కృష్ణమూర్తి:- ఆయన కూర్చున్న తరువాతనే నేను మాట్లాడుతాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, యిందాక వారు వాకౌట్ అని చెప్పి యింకా కుర్చున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తి:- అధ్యక్షా, మనము మర్యాద గల శాసన సభ్యులుగా యిక్కడ కూర్చున్నాము. మన మర్యాదను మంట కలిపే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సినిమాలలో యిప్పటికే మన కేరక్టర్‌ను అవహేళన చేస్తుంటే జనము చూస్తున్నారు. మళ్ళీ యిప్పుడు కొత్త సినిమా వచ్చింది అసెంబ్లీ రౌడీ అని సినిమా తీస్తున్నారు. తీశారు. ఈ పరిస్థితులలో సినిమాను బ్యాన్ చేయకపోతే కష్టము. శాసన సభకు వచ్చి బహుశ: ప్రొడ్యూసర్ అక్కడ పై నుండి చూచి వుంటాడు, దానినిబట్టి తీసి వుంటాడేమోననే భయంగా వుంది. వెంటనే ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని శాసన సభ్యుల గౌరవం కాపాడడానికి ఆ సినిమాను బ్యాన్ చేసే విధంగా చర్య తీసుకోవాలని, దాని ఎగ్జిబిషన్ ఆపాలని వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ శాసనసభలో వాగ్వివాదాలు చేసుకోడానికి, ప్రసంగాలు చేసుకోడానికి మనకు అధికారం వుంది. మన పరువు ప్రతిష్టలను మంట కలుపుతున్నారు గాబట్టి ఆ ప్రొడ్యూసరు మీద యాక్షను తీసుకొని ఆ సినిమాను వెంటనే ఆపుజేయాలని, శాసన సభ్యుల గౌరవాన్ని కాపాడాలని తమ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషనుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ ఒక్కరికి యిస్తే అందరికి యివ్వవలసి వుంటుంది. ఈ రౌండే జరుగుతూ వుంటుంది, అసలు బిజినెస్ ఆగిపోతుంది. జీరో అవర్ యీజ్ ఓవర్. బిజినెస్ నడవనీయండి. ఈ రకంగా టైము వేస్ట్ చేయకండి.

Sri Syed Sajjad (Asifnagar):- Sir, Point of Order. One minute Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వన్ మినిట్ లేదు అర మినిట్ లేదు. మీకు అయిదు నిమిషాలు యిచ్చాను. If it is so important, you please come to my Chambers in the lunch-time. We will discuss it.

10.50 ఉ. శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషను.

మిస్టరు డెప్యూటీ స్పీకర్:- మీ క్లారిఫికేషను ఏమిటి?

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- ఇంతవరకు ఈ హౌసులో ఒక విధమైన కమోషన్ వచ్చింది. అందరూ ఆపార్థం చేసుకున్నారు. తెలుగు దేశం పార్టీ ఎస్.సి.లకు వ్యతిరేకం కాదు. ఎస్.సిలకు జరిగినటువంటి అన్యాయానికి వ్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాము. న్యాయ విచారణ కావాలని కోరుతున్నాము.

(ఇంటర్‌ప్షన్స్)

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా, మాకు కూడా అవకాశం ఇవ్వాలి, మేము కూడా మాట్లాడతాము.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, మీరు మాకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదు. మమ్మలను ఇంత చిన్న చూపు చూస్తే ఎలాగ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ జె.కె. రెడ్డిగారు - మీరు కో ఆపరేట్ చేయాలి. మీ తరపున శ్రీ ఎమ్. నరసింహులు గారికి అవకాశం ఇచ్చాను.

శ్రీ జె.కె. రెడ్డి:- శాసనసభ్యులు అమ్ముడు పోయారని శ్రీ చంద్రబాబునాయుడు గారు అన్నారు. ఎవరు అమ్ముడు పోయారు, ఎవరు అవినీతిపరులు అనేవి ఇప్పుడు తెలియాలి కదా. ఈ సభలో అమ్ముడు పోయింది ఎవరు? ఈ ఆంధ్ర రాష్ట్రంలో అందరికి తెలుసు, ఇక్కడ మేము చెప్పుకోవలసిన అవసరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ విషయం రికార్డులోకి పోదు. సభ్యుల పట్ల పర్సనల్‌గా చేసిన ఎలిగేషన్స్ రికార్డులోకి పోవు.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, ఎమ్. నరసింహులు గారికి అవకాశం ఇవ్వండి, ఆయన చెప్పుకుంటారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మీరు ఇండిపెండెంట్స్ కనుక ఇండిపెండెంటుగా వ్యవహరించాలి.

శ్రీ జె.కె. రెడ్డి:- మేము ఇండిపెండెంట్స్. మేము ఎవరికి అమ్ముడు పోలేదు. అమ్ముడు పోయినవారు ఎవరో, అవినీతిపరులు ఎవరో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలందరికి తెలుసు. ఈవేళ ఇక్కడ కొత్తగా చెప్పుకోవలసిన అవసరం లేదు.

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

శ్రీ ఎమ్. నరసింహులు:– అధ్యక్షా, హరిజనుల విషయంలో ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పకుండా తెలుగు దేశం పార్టీవారు అడ్డుపడినందుకు నిరసనగా నేను సభనుంచి వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎమ్. నరసింహులు వాకౌట్ చేసారు)

(ఇంట్రప్షన్స్)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు

(1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించుట గురించి

(2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి

Mr. Deputy Speaker:– Now, V. Rambhupal Chowdhary to speak regarding the 304.

Sri V. Rambhupal Chowdary (Kurnool):– Sir, I request the Hon'ble Minister, through you, to first explain about the allotment and other particulars pertaining to diversion of Tungabhadra waters.

Mr. Deputy Speaker:– Yes – then that will solve all the problems. It will save time also.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, కె.సి. కాలువ ఆయకట్టుకు 1991, జనవరి చివరవరకు ఆ కాలువ క్రిందగల ఖరీఫ్ పంటలను సంరక్షించడానికి వీలుగా శ్రీశైలం రిజర్వాయరు నుండి 5 టి.ఎమ్.సి.లు విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం 20–12–1990 తేదీగల మెమో నెం. 26840/ఎస్ఎల్ఎం(2)/90–8లో ఉత్తరువు చేసింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ముందు సభ్యులు మాట్లాడాలి, అందులో మేము కూడా ఉన్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శ్రీ వి. రాంభూపాల్ చౌదరి గారు పాయింటు రెయిజ్ చేసారు. ముందు మంత్రిగారు స్టేట్‌మెంటు చేస్తే తరువాత క్లారిఫికేషన్సు అడుగుతామని అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మా పేర్లు కూడా ఉన్నాయి.

మిస్టరు డెప్యూటీ స్పీకర్:– మీ పేర్లు లేవు. నిన్నటి నుంచి ఈవేళటికి ఇది పోస్ట్‌పోన్ అయింది. ఇక్కడ దరిమిలా ఇచ్చి ఉంటారు. శ్రీ నాగిరెడ్డిగారు ఆ ఏరియా వారు కనుక సబ్‌స్టెన్షియంటుగా ఇచ్చినా ఎలా చేస్తాను అని చెప్పాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:–ఇది చాలా ముఖ్యమైన ఇస్యూ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏది ముఖ్యమైనది కాదు చెప్పండి. అన్నింటికీ టైము ఎడెజస్టు చేయాలి కదా. మినిస్టరు గారు రిప్లయి చెప్పిన తరువాత శ్రీ నాగిరెడ్డి గారిని ఎలా చేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మెంబర్సుకు ఆ అన్సరు పంపించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నోటీసులో ఉన్న సభ్యుల వరకు పంపించి ఉంటారను కుంటాను. శ్రీ రాంభూపాల్ చౌదరి గారూ మీరు మాట్లాడతారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– మినిస్టర్ గారి రిప్లయి వినన్న తరువాత.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చౌదరిగారు, మినిస్టర్ గారి స్టేట్‌మెంట్ మీకు సర్క్యులేట్ అయిందా?

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– కాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మళ్లి ఒకసారి స్టేట్ మెంట్ చదవమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– (మంత్రిగారిని ఉద్దేశించి) మీ స్టేట్‌మెంట్ మా ఆఫీసుకురాలేదు కాబట్టి మెంబర్స్‌కు సర్క్యులేట్ కాలేదు. మెంబర్స్‌కు సర్క్యులేట్ చేసిన తరువాత మరో మారు దీనిని తేసుకొందామంటారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, మళ్లీ డిలే అవుతుంది, పోస్ట్‌పోన్ చేయడం బాగుండదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆఫీసుకు ముందే స్టేట్‌మెంట్ వస్తే సర్క్యులేట్ చేస్తాము. There is no such rules that the Statement should be circulated. For the benefit of the all the Members, whenever the Statement comes from the office, we have been circulating it. మంత్రిగారు స్టేట్‌మెంట్ చదివారు కాబట్టి మీరు ఫాలో అయినదానినిబట్టి సప్లిమెంటరీస్ అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మరోమారు స్టేట్ మెంట్ చదవమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నోటీసులో పేర్లు వున్న సభ్యులే తిరిగి స్టేట్‌మెంట్ ఇవ్వనవసరంలేదు, ప్లానీడ్ కాగలమంటున్నారు మంత్రిగారు మరోమారు స్టేట్‌మెంట్ చదువుతారు, కేర్‌ఫుల్‌గా ఫాలోకండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, కె.సి.కాలువ ఆయకట్టుకు 1991, జనవరి చివరివరకు ఆ కాలువ క్రిందగల ఖరీఫ్ పంటలను సంరక్షించడానికి ఏలుగా శ్రీశైలం రిజర్వాయరు నుండి 5 టి.ఎం.సి.లు విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం 20-12-1990 తేదీగల మెమో నెం. 26840/ఎస్ఎల్ఫ్ం(2)/90-8 లో ఉత్తరువు చేసింది. అనంతపురం

దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
(1) కె·సి· కాలువ నుండి తుంగ
భద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించు
ట గురించి, (2) తుంగభద్ర
మండలి రద్దును గూర్చి·

జిల్లాలో ప్రబలివున్న అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా ఎగువ కాలువ వ్యవస్థకు తుంగభద్ర డ్యాము రిజర్వాయరు నుండి మన రాష్ట్రం వాటా క్రింద దామాషా ప్రకారం వచ్చే నీరు సరిపడనంతగా లేదని భావించడమయింది· అందుచేత, తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ వ్యవస్థ ఆయకట్టుకు నీటి మళ్లింపు సాధ్యతను పరిశీలించి, 1990–91 నీటి సంవత్సరంలో నదీ జలాల విడుదలనుండి కె·సి· కాలువకు రావలసిన నీటి వాటానుండి ఎగువ కాలువద్వారా తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువకు 2 టి·ఎం·సి·ల నీటిని మళ్లించాలని టి·బి· బోర్డు ఛైర్మనుకు ప్రతిపాదనలు పంపడమయింది·

ఆంధ్రప్రదేశ్ వినియోగం కోసం ఎగువ స్థాయి కాలువకు నదీ జలాల విడుదల (కె·సి·సి·) నుండి 2 టి·ఎం·సి·ల నీటిని మళ్లించడానికి టి·బి· బోర్డు అధ్యక్షులు 27–12–1990న ఆమోదాన్ని మంజూరుచేశారు·

అనంతపురంలోని తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ స్థాయికాలువల సూపరింటెండింగు ఇంజనీరు 9–1–1991న పరిస్థితిని సమీక్షించి ఎగువ స్థాయి కాలువల వ్యవస్థకు కె·సి· కాలువనుండి ఇది వరకే మళ్లించిన 2·0 టి·ఎం·సి·ల నీరు, కృష్ణానదీ జలాల వివాదాల ట్రిబ్యునలు అవార్డుననుసరించి ఎగువ స్థాయి కాలువ వ్యవస్థకు తుంగభద్ర డ్యామునుండి దామాషా ప్రకారం హక్కుగల 26·06 టి·ఎం·సి·ల నీరు కాక ఎగువ స్థాయి, పులివెందల బ్రాంచి కాలువ క్రింద ప్రస్తుతమున్న పంటలక్కు, అనంతపురం పట్టణానికి అదనంగా 2·5 టి ఎం·సి·ల నీరు అవసరమవుతుందని అభిప్రాయ పడ్డారు·

తదనుసారంగా, రాష్ట్రప్రభుత్వం కర్నాటక ప్రభుత్వానికి 7–2–91న లేఖ వ్రాయడం జరిగింది· కర్నాటక ప్రభుత్వం 8–2–91న కె·సి· కాలువ కోసం నదీ జలాల విడుదల క్రింద మన రాష్ట్ర వాటాగా ఎగువ స్థాయి కాలువద్వారా 2·0 టి·ఎం·సి·ల అదనపు పరిమాణంగల నీటిని విడుదల చేయడానికి తమ సమ్మతిని తెలియజేసింది· మన రాష్ట్ర సరిహద్దువద్ద 2·356 టి·ఎం·సి·ల నీరు వ్యాస్వంగా లభ్యంకాగలదు· ఈ నీటిని అనంతపురం పట్టణం మంచినీటి అవసరాలతోపాటు, ఎగువ

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

స్థాయి కాలువ వ్యవస్థ క్రింద, పులివెందల బ్రాంచి కాలువ క్రిందవున్న ప్రస్తుత పంటలను కాపాడడానికి ఈ నీటిని వినియోగించడం జరిగింది.

కె.సి. కాలువద్వారా మన రాష్ట్రానికి లభించే మిగిలిన జలాలు పై వ్యవస్థక్రింద చేసిన పంటలకు తగినంతగా వుంటాయి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, రాయలసీమలో ప్రధానమైన కె.సి. కెనాల్ నీటిని కొంతవరకు డ్రైవర్ట్ చేశారని గుర్తుచేస్తున్నాను. కె.సి. కెనాల్ 120 సంవత్సరాల ఓల్డ్ కెనాల్. కె.సి. కెనాల్‌లోని 10 టి.ఎం.సి.ల నీరు ఆ ఆయకట్టుదారుల హక్కు అన్న విషయం అందరికీ తెలిసిందే. కె.సి.కెనాల్ క్రింద చెరకు పంటకూడా విపరీతంగా వేయడం జరిగింది. ముఖ్యంగా నంద్యాల షుగర్ ఫ్యాక్టరీ క్రింద కూడా 6 వేల ఎకరాలలో చెరకు పంటవుందన్న విషయం ప్రభుత్వం గమనించాలి. కె.సి. కెనాల్‌నుంచి 2 టి.ఎం.సి.ల నీటిని హెచ్.ఎల్.సి. ద్వారా అనంతపురం జిల్లాకు డ్రైవర్ట్ చేస్తున్నారు. అనంతపురం జిల్లాకు నీటిని ఇవ్వడానికి మాకు అభ్యంతరంలేదు కాని బట్ నాట్ ఎట్ ది కాస్ట్ ఆఫ్ ఆయకట్‌దార్స్ ఆఫ్ ఎ.సి. కెనాల్ అని మనవిచేస్తున్నాను. అంతేకాకా కె.సి. కెనాల్ ఆయకట్టులో ముఖ్యంగా నంద్యాల షుగర్ ఫ్యాక్టరీని స్కైంతైన్ చేయాలన్నాకూడా షుగర్‌కేన్ గ్రోయర్స్‌కోసమైనా 2 టి.ఎం.సీల నీరు అవసరంవుంటుదన్న విషయం ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. ఇక అనంతపురం పట్టణంలో నీటి సమస్య తీర్చే విషయమై ఇక్కడ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ కె.సి.కెనాల్ క్రిందవున్నటువంటి కర్నూలు పట్టణంలోగల మంచి నీటి సమస్యను మంత్రిగారు దృష్టిలో పెట్టుకొన్నట్టులేదు. కె.సి. కెనాల్‌ద్వారా ముఖ్యంగా తుంగభద్ర రిజర్వాయరు ద్వారానే కర్నూలు పట్టణంయొక్క మంచినీటి సమస్యను తీర్చవలసిన అవసరాన్ని మంత్రిగారు గుర్తించాలి. అంతేకాక కె.సి. కెనాల్‌ద్వారా వచ్చే 10 టి.ఎం.సి.ల నీటిపై అక్కడ ఆయకట్టుదారులకు హక్కువున్నప్పటికీ తుంగభద్ర రిజర్వాయరు, కె.సి. కెనాల్ ఫుల్ అవుతే తప్ప 10 టి.ఎం.సి.ల నీరు రావడంలేదని ప్రభుత్వం గుర్తించాలి. గత కొన్ని సంవత్సరాలుగా కె.సి. కెనాల్‌లో 8 టి ఎం.సి.ల కన్నా ఎక్కువ నీరు పోలో కావడం లేదు. కె.సి. కెనాల్‌క్రింద ఉన్న ఆయకట్టుదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, వారికి ప్రాముఖ్యతనిచ్చి నీరు ఇచ్చిన

తరువాతే అనంతపురం జిల్లాకుగాని, కడప జిల్లాకుగాని నీటిని తరలించడం భావ్యంగావుంటుంది కాని కర్నూలు జిల్లాకు ప్రాతినిధ్యం లేదా కాబట్టి మంత్రివర్గంలో ప్రాతినిధ్యంవున్న ఆయా జిల్లాలలోని మంత్రులు తమ తమ జిల్లాలకు నీటిని తరలించుకు పోతే ప్రజలు అందోళన చెందుతారు. ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి ఒక నిర్ణయం తీసుకొనేటప్పుడు కె.సి.కెనాల్ ఆయకట్టు దారుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోవాలి. అంతేకాక ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొనవలసింది ఏమిటంటే తుంగభద్ర రిజర్వాయర్ హెడ్‌వర్క్స్ దగ్గర, ముఖ్యంగా కర్నాటక ప్రాంతంలో అనేకమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌చేపట్టి అనాధరైట్స్‌గా వాటర్‌ను టాప్‌చేయడం జరుగుతోంది. దానివల్ల స్కీమ్‌లన్నీ చేసినట్లయితే మనం కొంత ఎక్కువ వాటర్ తీసుకొనేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా హెచ్.ఎల్.సి.ని స్ట్రెంతెన్ చేయాలికాని – బట్ నాట్ ఎట్ ది కాస్ట్ ఆఫ్ కె.సి. కెనాల్ ఆయకట్‌దార్స్ అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:– అధ్యక్షా, 304వ నిబంధన క్రింద నోటీసుఇస్తే ముందు సభ్యులు మాట్లాడిన తరువాతనే మంత్రిగారు సమాధానం చెప్పడం అన్నది సాంప్రదాయం. కాని ఈరోజు ఒక కడప శాసన సభ్యుడు, ఒక కర్నూలు శాసన సభ్యుడు మాట్లాడారు. న్యాయంగా అనంతపురం జిల్లాకు రావలసిన నీరు – కె.సి. కెనాల్, మిట్టకందాల డిప్‌కట్ ద్వారా కృష్ణా జలాలను – అక్కడే 10 టి.ఎం.సిల నీటిని అనంత పురం జిల్లాకు మళ్లించేందుకు 1989 సెప్టెంబరు నెలలో బోర్డ్ ఒక రిజల్యూషన్ చేసింది. ఆ రిజల్యూషన్ ప్రకారం గత నవంబరులో మాకు నీరు కావాలి, కనీసంమాకు 4 టి.ఎం.సి.ల నీరు అయినా ఇవ్వాలని బోర్డును అడిగితే కర్నాటక ప్రభుత్వం లోని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగారు మేము ఇవ్వము అని అంటే ప్రభుత్వం ఆరోజు ఏమీ మాట్లాడలేదు. కె.సి.కెనాల్ ఆయకట్టుకు విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ సబ్జెక్టుకు ముందు అన్నరు యిప్పించి తరువాత క్లారిఫికేషన్ను అడుగుతున్నారు. యిది చాలా ముఖ్యమైన విషయం. అక్కడ ప్రతిపాదించిన ప్రాజెక్టులలో 10 టి.ఎం.సి.ల వాటరు యివ్వనిదే ఏ పరిస్థితుల్లోను ఆ ప్రాజెక్టుల్లోకి నీళ్లురావని మనవి చేస్తున్నాను. నీళ్లు యివ్వకుండా ఏవో ముద్దు మాటలు చెబితే ఇరుకున పడతారు. ఏపరిస్థితులలోనైనా సరే

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

అనంతపురం జిల్లా ప్రజలను అదుక్కోవాలే తప్ప బ్లేమ్ చేయడానికి ప్రయత్నిస్తే అనంతపురంజిల్లా ప్రజలు ఊరుకొరు.అక్కడ నెత్తురు పారించి అయినా సరే మేము సాధించుకుంటాము. 304 క్రింద నోటీసు యిచ్చినట్లువంటి ఈ సభ్యుణ్ణి రాకుండాచేసి శాసనసభలో ఈ సబ్జెక్టుమీద అన్నరు చేయడం అనేది అనంతపురం జిల్లా ప్రజలను ముద్దు మాటలతో మభ్యపెట్టే దుర్బుద్ధి తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. దీని గురించి శాసనసభలో క్షుణ్ణంగా డిస్కస్ చేయాలే. అనంతపురం జిల్లాకు 10 టి.యం.సి. వాటరు యిస్తామని ప్రకటించారు. కాని అఫీషియల్‌గా ప్రకటించలేదు. అనంతపురం జిల్లా గురించి, ఈ నీటి గురించి గవర్నరుగారి స్పీచ్‌లో చెప్పడం జరిగింది. 10 టి.యం.సి. వాటరు యిస్తామని ముఖ్యమంత్రిగారు సభలో ప్రకటించకపోతే ఏజిటేషను తప్పదని నేను సభాముఖంగా తెలియ చేస్తున్నాను. లేకపోతే అనంతపురం జిల్లాను ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌నుంచి తీసి పారవేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం, ఈ పాలనా వద్దు అని మనవి చేస్తున్నాను. మీరు కల్లబొల్లి కబుర్లు చెప్పి మా నోళ్లు మూయించకుండా డ్రినిమీద డిటెయల్డ్‌గా స్టేటుమెంటు యివ్వాలని కోరుతున్నాను. నేను ఆవేశముతో మాట్లాడడం లేదు. ఆవేదనతో మాట్లాడుతున్నాను. అనంతపురం జిల్లాలో మధ్య తరగతివారు, పై తరగతివారు, క్రింది తరగతివారు, కూలీలు అందరూ కూడా బాధపడుతున్నారు. కన్నీళ్లు పెట్టుకుని ఏడుస్తున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, యిక్కడ రెండు ఇస్యూస్ ఉన్నాయి. కె.సి.కెనాలు నీరు 4 టి.యం.సి. అనంతపురం జిల్లాకు యివ్వడం ఒకటి. రెండవది తుంగభద్ర బోర్డు రద్దు. నాగిరెడ్డిగారు క్షుణ్ణంగా చెప్పారు. 10 టి.యం.సి. వాటరు అనంతపురం జిల్లాకు యివ్వాలన్నే విషయంలో అన్ని పార్టీలు అంగీకరించిన మాట అందరికీ తెలుసు. 4 టి.యం.సి. వాటరు తీసుకుంటే దానికి బదులుగా శ్రీశైలం నుంచి యిస్తున్నారు. కర్నాటక ముఖ్యమంత్రిగారు బంగారప్పగారు తుంగభద్ర బోర్డు రద్దు చేస్తామన్నారు. కాని ముఖ్యమంత్రిగారు పత్రికా విలేఖరులతో నాకు తెలియకుండా ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయరు అని ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిచ్చినారు. రద్దుచేస్తే వెపామెంట్‌గా డిన్నై చేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రకటన చేస్తారా.....

దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
(1) కె.సి. కాలువ నుండి తుంగ
భద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించు
ట గురించి, (2) తుంగభద్ర
మండలి రద్దును గూర్చి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు తుంగభద్ర బోర్డు గురించి యీ ఇస్యూనే కలవవద్దు. అనంతపురం జిల్లాకు కె.సి.కెనాల్ వాటరు మళ్లింపు సబ్జక్టు వేరు. తుంగభద్ర బోర్డు రద్దువేరే సబ్జక్టు యిక్కడ ఇస్యూ ఏమిటంటే – పెద్దల అమావాస్యకు పిర్ర పండుగకు ముడిపెట్టినట్లుగా ఉంది. ఆఫీసు వారితో నేనను చెప్పాను. యిది వేరే సబ్జక్టు, అది వేరే సబ్జక్టు వేరే వేరే యివ్వండి అని అంటే అట్లా కాదు రెండు కలిపి పెట్టాలని ఆఫీసువారు చెప్పారు. మీరు పాచ్.సి.యల్ గురించి చెప్పండి. తుంగభద్ర బోర్డు గురించి వేరే మాట్లాడవచ్చును. నాకేమీ అభ్యంతరం లేదు. డీలింకు చేసి మాట్లాడమనండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ్మ నాయుడు:– సపరేట్‌గా మాట్లాడడానికి నాకు టైమ్ యిప్పిస్తే దానిమీద సపరేట్‌గా మాట్లాడుతాను. దానిని సపరేట్‌గా తీసుకుంటున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానికి సపరేట్‌గా టైము యిస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– కె.సి.కెనాలు గురించి మాట్లాడుతాను. 4 టి.యం.సి. వాటరు తీసుకునే విషయంలో – అనంతపురం జిల్లా వర్షాభావ జిల్లాకనుక ఆ జిల్లాకు 4 టి.యం.సి. వాటరు యివ్వడంలో తప్పేమీ లేదు. కడప జిల్లాలో టెయిల్ ఎండ్ భూములు కాపాడవలసిందే. గవర్నమెంటు అనంతపురం జిల్లాకు 10 టి.యం.సి. వాటరు డైవర్ట్ చేసేదాంట్లో ఏమీ ఆక్షేపణ ఉండదనుకుంటాను లేకపోతే అనంతపురం జిల్లా శాశ్వతంగా థార్ ఎడారిలాగ మారిపోయే ప్రమాదం ఉంది. అనంతపురం జిల్లాలో అన్నిజిల్లాల కంటే వర్షపాతము తక్కువ. అనంతపురానికి 10 టి.యం.సి. వాటరు యివ్వడం విషయంలో రాయలసీమ ఉద్యమ నాయకులు డాక్టర్ యం.వి.మైసూరారెడ్డిగారు ఒప్పుకుంటారని అనుకుంటాను.

శ్రీ ఎ. జగదీష్ (గుత్తి):– అధ్యక్షా, 4 టి.యం.సి. వాటరు మళ్లింపు విషయంలో కె.సి.కెనాల్ నీరువాడుకునే విధనం మంచిది కాదని, మంచిదని వాదోపవాదాలు జరుగుతున్నాయి

తేదీ 15 మార్చి, 1991 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

జరుగుతున్నాయి. అనంతపురంజిల్లా కరువుప్రాంతము. ఒకరికొకరు బాధలు పంచుకుని కృషి చెయ్యాలి. వారికి వీరు, వీరికి వారు ఋణంగా పెట్టుకునే అవసరం లేదు. వారు ఆలోచిస్తున్నట్లుగా– 4 టి.యం.సి. వాటరు అనంతపురం జిల్లాకు మళ్లించడం లేదు. కడప జిల్లా పులివెందుల ప్రాజెక్టుకు 1.5 టియంసి వాటరు మళ్లించడం జరిగింది. అనంతపురం జిల్లాకు 2 టి.యం.సి. వాటరు మళ్లించడం జరిగింది. కె.సి. కెనాల్ నుంచి తుంగభద్రకు మళ్లించిన జలాలను కాంపెన్‌సేట్ చేయడానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 10 టి యం సి వాటరు కేటాయించడం జరిగింది. ఏక్చువల్‌గా 4 టి యం సి వాటరు అనంతపురం జిల్లాకు మళ్లించడం లేదు. అనంతపురం జిల్లాకు 2 టి.యం.సి. వాటర్ మళ్లించడం జరిగింది. యింతకు ముందు నాలుగు జిల్లాలకు సంబంధించిన పి.ఎ.బి.ఆర్. రెండుకోట్ల డామ్ విషయంలోను – కె.సి. కెనాల్ నుంచి నీరు మళ్లింపు, విషయంలోను శ్రీశైలం నుంచి కాంపెన్‌సేట్ చేయడానికి యిదివరలో నాలుగు జిల్లాల సభ్యులతో మాట్లాడడం జరిగింది. అనంతపురం జిల్లా వారికే నీరు అందించకుండా అప్రతిష్టపాలు చేయడం మంచిది కాదు. కరువు కాటకాలతో సిలయమ్మైన ఈ అనంతపురం జిల్లాను ఆదుకుని కాంపెన్‌సేట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అపోహాలకు తావు యివ్వకుండా ఒకరికొకరు సహకరించుకుంటూ రాయలసీమ అంతటా ఆయకట్టుదారులకు నీరు అందించే ఏర్పాటుకు ప్రభుత్వము కృషి చేయాలని, 10 టి.యం.సి.వాటరు రెగ్యులర్‌గా ప్రభుత్వము అందించే ఏర్పాటు చేయాలని సభాముఖంగా మీ ద్వారా ముఖ్య మంత్రి గారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– కె.సి. కెనాల్‌కు కేటాయించిన నీరును అనంతపురం జిల్లా వారు తీసుకునే దాని విషయంలో అభ్యంతరం తెలపడం జరిగింది. ఈ సందర్భములో నేను మనవి చేసేది ఏమిటంటే ఆర్.డి.యస్. కెనాల్ ఇరుక్కుంది. గతములో రైతులు ఆర్ డి యస్ వాష్ వర్క్స్ పగులగొట్టడానికి ప్రయత్నం చేశారు. రైతులు ఆందోళన చెందడం అన్యాయం కాదు. రైతులకు నీరు రాకపోతే ఆందోళన చెందుతారు. మహబూబునగరు జిల్లా తరుచుగా కరువుకాటకాలతో బాధ పడుతున్నది. ఆర్ డి యస్ కెనాల్ ద్వారా నీళ్లు వస్తాయి. కేటాయించిన నీరు 16 టి.యం.సి.నీరు. ఈ రోజు వరకు ఏ సంవత్సరం కూడా 7–8

టి.ఎం.సి.ల కంటే ఎక్కువ నీరు రాలేదు. అక్కడ సాగు కావలసిన 85వేల ఎకరాలకు బదులుగా 50 వేల ఎకరాలకు మాత్రమే సాగు అవుతున్నది. ఇది అందరికి తెలుసు. ఈ విషయం ఈ సభలో చాలా సార్లు చెప్పాను. అంతకంటే ప్లెన వున్న అనంతపురం 4 టి.ఎం.సి. తీసుకొంటున్నదంటే, అందుకు ర్లెతులు అభ్యంతరం చెబుతున్నారంటే, మాకుకూడా తప్పకుండా అభ్యంతరం వుండాలి. ఇపుడువస్తున్న 7–8 టి.ఎం.సి. నీరు కూడా తగ్గిపోతుందనే భయాన్ని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో గత సంవత్సరంలో ఈ విషయాన్ని లేవదీసినప్పుడు, అప్పటి ప్రభుత్వమ్మువారు ముగ్గురు ఇంజనీర్లను, చీఫ్ ఇంజనీర్లను, రాయలసీమలోవున్న లెజిస్లేటర్లను, మమ్ములను ఒక కమిటీగా వేస్తే, ఈ ఆర్.డి.ఎస్. ప్లాడ్‌వర్క్లను ఏవిధంగా పగలగొట్టారో, ఏమి చేశారో, ఎట్లా దీనికి తీర్పు కనుగొనాలోఅనే ఉద్దేశముతో ఈ కమిటీని వేశారు. పదిమందిని వేశారు. దురదృష్టవశాత్తు ఈ రోజువరకు ఆ కమిటీ మీట్ కాలేదు. ఈ సమస్య పరిష్కారం కోసము, ప్రయత్నము చేయాలి. దయచేసి, ముఖ్యమంత్రిగారు నోట్ చేసుకొని, ఎందుకు ఆ కమిటీ మీట్ కాలేదో చెప్పాలి? ఇది పరిష్కారము చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. ఇది కాకుండా, అనంతపురం జిల్లా నిజంగా వాస్తవంగా ఎప్పుడూ తరచు కరువుకాటకాలకు గురవుతున్న ప్రాంతం అది. దానికి ఈ వాస్తవమైన లాభము చేకూర్చవలసిన బాధ్యత ఎంతయినావుంది. దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తాను. ఎప్పుడయినా కనీసం ఈ ప్రాంతములోవున్న మేము, లెజిస్లేటర్లము, అసెంబ్లీలో అందరం కూర్చొని ఈ సమస్యను ఏవిధంగా పరిష్కారము చేయాలి? అన్నవిషయాన్ని చర్చించుదాము. అంతేగాని ఒకరెవ్వో నొకరు ఎగబడి తగాదాలు పెట్టుకుంటే సరిపోదు. అసెంబ్లీ ఫ్లోర్‌లో తేలదంటే, సామరస్యంగా పరిష్కారము చేసుకోవలసిన బాధ్యత, అవసరం ఎంతయినా మనందరిపైనా వుంది. దాన్ని అర్థం చేసుకోలేకపోతున్నాము. దీన్ని కృష్ణణ్ణంగా డిస్కస్ చేసి, ఏవిధంగా నీరు పంపిణ చేయాలో తేల్చి చెప్తే దానికి ఒక సమావేశాన్ని రాయలసీమ సభ్యులతో గానీ, మహబూబ్‌నగర్ సభ్యులతో లేకపోతే అనంతపురం శాసన సభ్యులతో గాని ఏర్పాటు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

చేసి ఏవిధంగా నీటిని ఎలొకేట్ చేయగలుతామో, ఎవరికి, ఏభాగము ఎంతమేరకు ఇవ్వగలుగుతాము, ఎవరయినా ఎక్కువ నీరు – తీసుకుంటున్నారా? ఎక్కువగా తీసుకొంటూ వుంటే ఏవిధంగా పరిష్కారమ్ము చేయ్యాలి అనే విషయాలున్నాయి అందుకు ఇక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఇంటిని కట్టి మంటే ఇంటిని పీకి, పందిరిని వేశాడు అన్నట్లుగా వుంది. ఎందుకంటే, ఈ సమస్య గురించి చెప్పాలంటే, కె.సి. కెనాల్‌కు ఎసిసెన్స్ ఇచ్చేదానికి తుంగభద్ర డ్యామ్‌లో ఇయర్‌మార్కుడు నీరు 10 టి.ఎం.సి. వుంటుంది. ఎప్పుడయినా అవసరం అయితే తుంగభద్ర డ్యామ్ నుండి కె.సి. కెనాల్‌కు 10 టిఎంసి నీరు తీస్తుకొనుటకు బచావత్ ట్రిబ్యునల్ ఎరేంజిమెంట్ వుంది. కాని, శ్రీశైలం డ్యామ్ కట్టిన తరువాత, మిట్టకందాల డివెకట్ పనే పూర్తి అయిన తరువాత, లాకిన్‌సేల్ క్రింద వుండే ఆయకట్టుకు నీరు ఇచ్చేదానికి శ్రీశైలం డ్యామ్ నుండి అవకాశ ముంది. ఆ తరువాత, లాకిన్‌సుల్ పెన వుండేదానికి కె.సి. కెనాల్‌కు సుంకేసుల బ్యారేజి నుండి ఇవ్వవలసి వుంది. ఈ సుంకేసుల బ్యారేజి నుండి క్రింద వున్న ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి, వారు అన్ని హంగ్లుల కల్పించిన తరువాత, కె.సి. కెనాల్‌కు వున్న అసిసెన్స్ నీరు తుంగభద్ర డ్యామ్ నుండి అనంతపురం జిల్లాకు ఇవ్వాలనేది అందరికి ఆమోదయోగ్యమైన ప్రతిపాదన. ఇంతకు ముందు కూడా మేము.....

శ్రీ సి. నర్సిరెడ్డి:– మైసూరారెడ్డి గారికి ఈ సబ్జెక్టు చాలా బాగా తెలుసు. ఎందుకంటే ఎప్పుడూ మాట్లాడుతూ వుంటే చూస్తూ వుంటాను. ఇపుడు ఆర్.డి.ఎస్.ను గురించి చెప్పమని కోరుతున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– కేవలం కె.సి.కెనాల్‌కు ఇయర్‌మార్కు చేసిన వాటర్ 10 టిఎంసి. అయితే ఆర్.డి.ఎస్. వాటరు గురించి ఎవరూ టచ్ చేయలేదు. కె.సి. కెనాల్‌కు బచావత్ ట్రిబ్యునల్ 10 టి.ఎం.సి. నీటిని ఇయర్‌మార్కు చేసింది.

దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
(1) కె.సి. కాలువ నుండి తుంగ
భద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లిం
చుట గురించి, (2) తుంగభద్ర
మండలి రద్దును గూర్చి.

ఆ నీరు తుంగభద్ర డ్యాంలో వుంది. కాబట్టి ఆర్.డి ఎస్ వాటరుకు సంబంధము లేదు.

శ్రీ సి నర్సిరెడ్డి:– ఆర్.డి.ఎస్.కు ఏ వాటర్ అయితే కేటా యించారో అది వారు యూజ్ చేస్తున్నారా? లేదా? చేస్తే ఎక్కువ చేస్తున్నారా? తక్కువ చేస్తున్నారా? ఎంత యూజ్ చేస్తున్నారు? ఎవరు యూజ్ చేస్తున్నారు? ఎంత ఆయకట్టు సాగు అవు తున్నది? నా నాలెడ్జి కొరకు అడుగుతున్నాను

డా.ఎం.వి. మైసూరారెడ్డి:– ఆయన సమస్యను అంతా పక్కకు పెట్టుతున్నారు. ఈ సమస్య అంతా, కేవలం మేము ఇచ్చిన నోటీసులో తుంగభద్ర డ్యాంలో వున్న కె.సి.కెనాల్‌కు బచావత్ ట్రిబ్యునల్ఇచ్చిన ఇయర్‌మార్క్డు 10టి ఎం సి.వాటరును గురించే మాట్లాడుతున్నాము. ఆర్.డి.ఎస్. వాటరు గురించి కాదు. ఆ నీటిని తరలించడం లేదు. ధర్మవరం నాగరెడ్డి గారు ఏమంటున్నారంటే, 304 ప్రకారం ముందు మేమంతా మాట్లాడు తాము. తరువాత మంత్రి గారు మాట్లాడాలి, అంటున్నారు. ఎందుకంటే, మంత్రిగారు ప్రకటనలు చేశారని పత్రికలలో వచ్చింది కాబట్టి, ఆ అపవాదు మంత్రి గారి మీద వుండకూడదు మంత్రి గారు ఏమి చెబుతారో చెప్పాలి. దాని తరువాత మేము క్లారిఫికేషన్స్ అడుగుతాము. మేము చెప్పిన అభిప్రాయాలకు ఏమైనా వ్యతిరేకంగా వుంటేనో, మాకు సంబంధించిన సమస్య వుంటేనో మేము అడుగుదాము అనిమేమ్ము అనుకొన్నాము అనంతపురం జిల్లా అత్యంత కరువు పీడిత ప్రాంతము. రాయలసీమలో తొందరలో ఎడారి కాబోతున్నదన్న మిత్రుల భావం, ఆక్రోశం, వుక్రోశం మాకు తెలుసు. కానీ గత 7–8 సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు, కె.సి. కెనాలకు సంబంధించిన ఆయకట్టుకు నీరు స్థిరీకరణ చేసి వుంటే, ఈ రోజు అనంతపురం జిల్లాకు నీరు తరలించి వుంటే, కడప గాని కర్నూలు నెల్లూరు ఎవరూ ఆక్రోశపడరు. కర్నూలు కడప జిల్లాలకు 100 సంవత్సరాల క్రిందటి నుంచి వున్న కె.సి. కెనాల్ ఇది. దానికి 75 శాతం డివెండబిలిటీ ప్రకారం ఇచ్చిన ఎస్యూర్డ్ వాటరు ఈ రోజు అనంతపురం జిల్లాకు ఇచ్చేదానికి సంసిద్ధంగా వున్నారు. ఎప్పుడు? కె.సి. కెనాల్ ఆయకట్టు దార్లకు వాటర స్థిరీకరణ చేసినప్పుడు. [illegible] సుంకేసుల బ్యారేజి, అలగనూరు బ్యాలేన్సింగ్ రిజర్వాయర్ కడితే, అప్పుడు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

వారికి కావలసిన నీరు శ్రీశైలం నుండి తీసుకోవచ్చు. ఏ పంటలక్కూడా నీరులేక దెబ్బతింటే, ఏ రైతుల్నైనా, ఎవరయినా బాధపడతారు. ఇపుడు కె.సి.కెనాల్ నుండి నీరు తీసుకొని వేరే జిల్లాకు ఇవ్వడంవల్ల, కర్నూలు, కడప శాసన సభ్యులు ఆందోళన పడుతూవుండవచ్చు. ఎందుకంటే కర్నూలు జిల్లాలో వున్న నంద్యాలలో సుగర్ ఫ్యాక్టరీకి 6 వేల ఎకరాలకు చెరకు పంటకు నీరు ఇస్తామని కలెక్టరు గారు ఎస్యూరెన్స్ చేసిన తరువాత, రైతులు చెరకు పంటను వేశారు. తరువాత ఆ పొలానికి నీరు శ్రీశైలం డ్యాం నుండి 9 టి.ఎం.సి. నీరు వాడారు. ఇపుడు అక్కడ వాటరు లెవల్ పడిపోవడంవల్ల, నీరు ఇచ్చేదానికి శ్రీశైలంలో అవకాశం లేకుండా పోయింది. ఆ నీరు రాకపోవడంవల్ల పంటలు ఎండిపోతున్నాయి. కడప, కర్నూలు రైతులు ఆందోళన చెందారు. కానీ అనంతపురం జిల్లాకు నీరు ఇవ్వకూడదని, వారిని పిప్పి చేయాలని, వేడించాలని ఎవరమూ అనుకోలేదు. వారు చెప్పినట్లుగా గూడుపుఠానీలు ఎవరూ పడలేదు. రాయలసీమ సస్యశ్యామలంగా వుండాలని కోరుకొనే వాళ్ళలో నేనొకడిని. మా మిత్రులకు అందరకూ చెప్పింది ఏమిటంటే, మనము ఎక్కువ నీటికి పోట్లాడుతూ వుంటే – జోగి జోగి రాసుకుంటే, బూడిదరాలుతుంది అంతకంటే మించి ఏమీ లేదు. కె.సి. కెనాల్ క్రింది వేసిన పంట్లలు ఎండిపోతున్నాయి. ఆ ఎండిపోయిన పంటలకు వాటర్ స్థిరీకరణ ఎట్లా చేస్తారు? దానిని గురించి సవివరంగా వివరించాలని మంత్రి గార్ని కోరుతున్నాను. ఇంతకు ముందు రాయలసీమ ఉద్యమం చేసేటప్పుడు సంయుక్త కార్యాచరణ కమిటి ఏమి చెప్పిందంటే ఇపుడు కె.సి. కెనాల్‌కు కావలసిన నీరు ఇచ్చినప్పుడు, వారికి శ్రీశైలం డ్యాం నుండి నీరు ఇచ్చినప్పుడు, పంటలు పండించి సస్యశ్యామలం చేస్తే, కర్నూలు, కడపలో ఎవరికి కూడా అనంతపురం జిల్లాకు నీరిచ్చే విషయములో బాధలేదు ఆ నీరును తేసుకొనిపోయి తుంగభద్ర డ్యామ్ నుండి –ఎందుకంటే జియోగ్రాఫికల్‌గా వాళ్ళకు ఇబ్బంది వుంది. కాబట్టి తుంగభద్ర డ్యామ్ నుండి గ్రావిటేషన్ ప్రకారం నీరు ఇచ్చే అవకాశం ఉంది. కె.సి. కెనాల్ ఇయర్ మార్కుడు 10 టి.ఎం.సి నీరు ఇమ్మని చెప్పాము. దానికి ఎవరికీ బాధ లేదు. ఎవర్తూ ఇబ్బంది పడడం లేదు. కాకపోతే కె.సి.కెనాల్‌లో స్థిరీకరణ చేసే వరకు ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంట్ ఏ విధంగా చేస్తారో మంత్రి గారు చెబితే బాగుంటుంది. ఇపుడు ఎండిపోతున్న పైర్లకు కె.సి. కెనాల్ క్రింద ఏవిధంగా నీరు ఇస్తారు? నీరు

ఇవ్వకపోతే పంటలకు నష్టపరిహారం ఇచ్చే అభిప్రాయం వుందా అక్కడ మా తెలుగు దేశం మిత్రులు గాని, మా మిత్రులు గాని, మరచిపోయిన వాస్తవం ఏమిటంటే కె.సి. కెనాల్‌కు బచావత్ డ్రిబ్యునల్ ఇచ్చిన . ఇయర్‌మార్కుడు 10 టి.ఎం.సిసి. నీరు అవసరం లేదు, మేము అనంతపురంలోనే వాడుకోంటామని చెప్పి వ్రాతలుకోతలు చేసుకొని ప్రభుత్వము నుండి తుంగభద్ర బోర్డు నుండి ఆర్డర్లు తెచ్చుకొంటే, 2000 ఎ.డి.లో, బచావత్ డ్రిబ్యునల్‌లో రివ్యూ జరిగినప్పుడు 'అయ్యా ఈ 10 టి.ఎం.సి కె.సి. కెనాల్‌కు బచావత్ డ్రిబ్యునల్ ఇచ్చిన ఇయర్ మార్కుడు అసిస్టెన్స్ కాబట్టి మీరు అక్కడ అవసరం లేదు, ఇపుడు అనంతపురం జిల్లాకు తీసుకొంటున్నారు కదా, కె.సి. కెనాల్‌కు అవసరం లేదు కాబట్టి, ఈ 10 టి.ఎం.సి. మేము ఎందుకు ఇవ్వాలని, కర్నాటక వాళ్లు అభ్యంతరం చెసితే ఈ మిత్రులందరూ ఏమి చెబుతారో నాకు అర్థం కావడం లేదు. నిజంగా రాయలసీమ మీద చిత్తశుద్ధి వుంటే, ఇంటరెస్ట్ వుంటే, ఇది పెద్ద సమస్య కాదు. పరిష్కారము చేసుకోవచ్చు. మీతో ఆయకట్టుదార్లకు నీరు ఏవిధంగా అందజేస్తారు? వారికి చెరకు పంటకు దానికి కావలసిన నీరు ఇచ్చే విధానము ఏదయితే వుందో ప్రభుత్వము ఆలోచించి ఆ సమస్యను పరిష్కారము చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ):– అధ్యక్షా, ఇప్పుడు ఇది చూస్తే, ఉద్యమం సమన్వయంగానే జరుగుతోంది. అది అందరి సహకారంతోటి జరిగినా గాని నీళ్లు ఇవ్వాలి అనే స్థాయికి వచ్చినప్పుడు రాయలసీమ వారికే నెత్తిన రాళ్లు వేసే పరిస్థితి ఉంది 10 టి.ఎం.సి.లు వస్తే వాళ్లు తీసుకోవచ్చు. 6 టి.ఎం.సి. ల నీరు వారు ఇదివరకే మింగి, 4 దొంగిలించి మళ్లి 1.5 పులివెందలకు మళ్లించిన తరువాత వారికి వచ్చినదంతా 2.5 వచ్చే సరికి ఇంత శబ్దం ఉంది ఇక 10 టి.ఎం.సి.లు అనంతపురానికి ఇవ్వవలసి వచ్చిన నాడు ఎంత అరుపు ఉంటుంది అని మాకు అర్థము కాకుండా ఉంది. ఇది ఇప్పుడు 10 టి.ఎం.సి మళ్లించినప్పుడు 6 టి.ఎం.సి.లు వారు తీసుకుని 4 టి.ఎం.సి.లు అనంతపురానికి వచ్చేట్టటికి ఇంత అరుపు అయితే, దొంగిలించి మళ్లి 1.5 పులివెందలకు తీసుకుని అరుపు అయితే ఇక మళ్లి ఇందులో మళ్లి వారు ఎడారి కాబోతున్నది, థార్ ఎడారి చూసినాము అని ఎంత దయాదాక్షిణ్యం. ప్రక్కవాళ్లకే

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

ఇంత దయాదాక్షిణ్యం ఉంటే ఇక మిగతావారికి ఎంత ఉంటుంది. దయవుంచి ఇటువంటి వాదనలు తీసుకురాకూడదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు సరి అయిన చర్యలు తీసుకుని అనంతపురానికి న్యాయం జరిగే రీతిని చేయకపోతే చాల అన్యాయం చేసిన వారు అవుతారని నేను హెచ్చరిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– మాకు నోటీసు ఇచ్చింది లిమిటెడ్ క్వొశ్చన్. ఆ డైవర్షన్ ఆఫ్ 10 టి.ఎం.సి. నీరు. అనంతపురం రైతులకు దానికి మంత్రి గారు చెప్పినారు. అక్కడ రైతులకు ఇచ్చినాము. దానితో కర్నూలులో ఉండే రైతులు అలజడి న్యాయం అయినదే అని నేను కూడ అనుకుంటున్నాను ఇంతకు మునుపు నేను కూడ ఒక తూరి కర్నాటక నుంచి నెల్లూరుకి ఒక టి.ఎం.సి. వాటర్ తీసుకు పోయేప్పుడు కూడ కర్నూలు రైతులు బాధ పడ్డారు. రైతుల సమస్యలు అట్లాంటివి. దాంట్లో జస్టిఫికేషన్ ఉంది. నేను కాదనడం లేదు. అట్లాగే పోతున్నటువంటి క్యాప్‌ని బ్రతికించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని వాటర్ ఇచ్చింది. తిరిగి మరల కర్నూలులో ఉండే క్యాప్‌ని ఏ విధంగా కాపాడుతారు అని మ్మెసూరారెడ్డి గారు అంటున్నారు. దానిని కాపాడడానికి చర్యలు తీసుకుని నంద్యాలలో ఉండే క్యాప్‌ని కాపాడాలని కూడా నాకు రిప్రజెంటు చేశారు. ఇది లిమిటెడ్ సమస్యగాని ఇది కర్నూలు అనంతపూరు లేకపోతే మహబూబ్‌నగరు అనేది ఏమీ కాదు. మేజర్ సమస్య వచ్చినప్పుడు అందరితో మాట్లాడి సమన్వయంగా పరిష్కారం చేసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. శేషశయనారెడ్డి (నందికోట్కూరు):– అధ్యక్షా, నేను కె.సి.కెనాల్ క్రింద ఆయకట్టుదారుని. కె.సి. కెనాల్ కేరియింగు కెపాసిటీ 3,500 క్యూసెక్కులు. కాని బండ్ల స్థిక్చర్లు చాల వీక్‌గా ఉన్నాయి. ఏనాడు కూడాను 2200 మైదలుకొని 2,500 క్యూసెక్కులు మించి ఈ కెనాలులో నీరు తీసుకోడానికి వీలు లేని పరిస్థితులు ఏర్పడినాయి. అందుకని ఆ మిగతా నీళ్లు సుంకేశుల అనకట్ట దగ్గర ఓవర్‌ఫ్లో అయితే అవి శ్రీశైలము రిజర్వాయరులో చేర్చి ఆ రిజర్వాయరులో నుంచి మాత్రము నీళ్లు మళ్లించుకుని కె.సి. కెనాల్

రూలు – 304 క్రింద ప్రభుత్వము 15 మార్చి, 1991 321
దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
(1) కె.సి. కాలువ నుండి తుంగ
భద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లిం
చుట గురించి, (2) తుంగభద్ర
మండలి రద్దును గూర్చి.
ఆయకట్టుకి నంద్యాల కడప ప్రాంతాలకు మాత్రము 5 టి.ఎం.సి. లు నీరు వాడుకునేటటువంటి విషయం వాస్తవం. కాని అది కె సి. కెనాల్‌కి ఇచ్చే నీరు కాకుండా అదనంగా మాత్రం కాదు. మంత్రిగారు అన్నట్లు కాదు. అది మాత్రం సర్ అయినటువంటి ఆర్గ్యుమెంటు కాదు. అనంతపూర్ జిల్లాకు కరువు పరిస్థితులు ఉన్నాయి. ఇబ్బంది ఉంది వాస్తవమే. కాని కె.సి. కెనాల్ క్రింద ఉన్నటువంటి ఆయకట్టునే స్థిరీకరించి స్టెబిల్కెజు చేసి నీరు దానికి ఇచ్చే ఏర్పాటు చేసి అనంతపురానికి నీళ్లు మళ్లిస్తే మాత్రం ఎవరికి అభ్యంతరం లేదు అనే విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈ మెళ్లింపు అనేటటువంటి విషయం కర్నూలు డిసిప్లికు ఇర్రిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు మీటింగులో గాని కడప ఎడ్వయిజరీ బోర్డు మీటింగులో గాని ప్రస్తావన అప్పుడు చేయలేదు. ఈ విషయాన్ని గురించి చర్చ ఎప్పుడు జరగనే లేదు కూడాను. కలెక్టరుగారు రబీ ప్లాగ్రాము ఎనౌన్సు చేశారు. 6000 ఎకరాలు నంద్యాల ప్రాంతంలోని షుగర్ కేన్‌కి వాటర్ ఇస్తామని ఎనౌన్సు చేశారు గాని ఈ రోజు ఉండేటటువంటి పరిస్థితిలో బట్టి నీళ్లు కె.సి. కెనాలులో లేకుండా పోతున్నాయి అనే విషయాన్ని అర్థము చేసుకోవాలి. స్టాండింగు క్రాప్సు ఉన్నాయి. మాకు రబీ సీజను పూర్తి కావాలి అంటే ఏప్రిల్ 20, 25 వ తారీకు వరకు కె.సి కెనాలులో నీరు ఉంటే ఆ క్రాప్సు సేవ్ అవుతాయి. ఆ మిగిలిన ఇంకా స్టాస్త నీళ్లు ఇస్తే నంద్యాల ప్రాంతంలో షుగర్‌కేన్‌కి కూడ నీళ్లు ఇవ్వడానికి వీలు అవుతుంది. తరువాత ఈ రోజు రాయలసీమ యూత్ సొసైటి తరపున కర్నూలు జిల్లాలో ఉండేటటువంటి కె.సి. కెనాల్ ఆయకట్టు ప్రాంతం అంతా కూడాను భారీ ఎత్తున రైతులను సమీకరించబడి రాస్తా రోకో ప్లాగ్రాము నిర్వహిస్తున్నారు. ఈ రోజు అక్కడ రాస్తా రోకో జరుగుతున్నది. ఆ విషయాన్ని కూడ ప్రభుత్వం అర్థం చేసుకుని పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నాయో రైతులు ఎంత ఆందోళన చెందుతున్నారో అన్న విషయం కూడ అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. నర్సిరెడ్డిగారు మాట్లాడారు. ఆర్.డి.ఎస్.కి కె.సి. కెనాల్‌కి మాత్రం వాస్తవంగా కొంత లింకు ఉంది. ఈ ఆర్.డి.ఎస్. విషయంలో మేము చాల తగాదా బడినాము. కె.సి. కెనాలుకి ఇచ్చే నీళ్లు రావడానికి వారు అడ్డు పడుతూ క్రింద ఉండేటటువంటి అధికారులు రైతులు కుమ్మక్కుఅయి కాంక్రీటు వేసి అడ్డువేశారు. మా కె.సి. కెనాల్ రైతులు కూడ చాల ఆందోళన చెందుతున్నారు.

గూటు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వైడెన్ చేసుకుంటూ పోతున్నాము సబ్జెక్టుని మనం

శ్రీ బి. శేషశయనారెడ్డి:– మైసూరారెడ్డి గారు చెప్పారు. ఇది కె.సి. కెనాల్‌కి ఇచ్చేటటువంటి విషయము, ఆర్.డి.ఎస్ విషయం గురించి ఆనాడు అనుకోలేదు అన్నారు. కాకపోతే ఒకటి మాత్రం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఆర్.డి.ఎస్.లో క్రూడా కొంత ప్రాంతం కర్నాటక రాష్ట్రంలో వెళ్తున్నాయి. ఇరిగేషనల్ పొటెన్షియాలిటీ ప్రకారము కర్నాటక రాష్ట్రంలో 7 వేల ఎకరాలు మాత్రమే రిజిస్టర్డు ఆయకట్టు ఉంది. ఈ రోజు 25 వేల ఎకరాలు ఇల్లిగల్‌గా అన్ అథరైజుడు ఇరిగేషన్‌ను చేస్తున్నారు. ప్రభుత్వం అపడానికి ప్రయత్నం చేయడంలేదు. హెచ్.ఎల్.సి. కర్నాటక ప్రాంతంలో 70 కి.మీ. పోతుంది. ఈ ప్రాంతంలో చాల లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి. సోదరిగారు చెప్పారు. ఇల్లిగల్‌గా నీరు వాడుకుంటున్నారు. అసలు కెనాలుకి బ్రీచ్ చేసి. ప్రభుత్వం దానిని అరికట్టే పద్ధతి ఏమిటి అనేది అంతా కూడా కృష్ణా బోర్డు పరిశీలించి పరిష్కారం అనేది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఒక స్టేటుమెంటు ఇస్తే బాగుంటుంది. మా కె.సి. కెనాల్‌కి ఉండే స్టాండింగు క్రాప్స్ను రబీ క్రాప్సు స్టేవ్ చేయాలి. కనీసం ఏప్రిల్ 20, 25 తారీకులలో అయినా నీరు ఇవ్వాలి. ఆ టైమ్‌లో కూడ నీళ్ళు ఇవ్వగలిగితే నందవాల ప్రాంతంలో షుగర్ కేన్ పండించుకోడానికి వీలు ఉంటుంది. అక్కడ షుగర్ కేన్ లేని మూలంగా కొన్ని కోట్లు ఖర్చు పెట్టినటువంటి షుగర్ ఫ్యాక్టరీ మూత పడే పరిస్థితి ఉంది. ఈ సమస్య అంతా పరిష్కారం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా...

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ఇంకా వైడెన్ చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– లేదండి. ఇప్పటికే సమస్య వైడెన్ అయింది. మీరు ఎలా చేశారు వైడెనింగుకి. నేను ఏమి చేయాలి. నేను నా పాయింటు చెప్పాలి కదా. ఇప్పుడు ఎలా ఉంది అంటే ప్రస్తుతం అంతా గౌరవసభ్యులు మాట్లాడింది అంతా విన్నాక, వారి ఏంగ్జయిటీతో మనం షేర్

దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
(1) కె.సి. కాలువ నుండి తుంగ
భద్ర ఎగువ కాలువకు నేటిని మళ్లించు
చుట గురించి, (2) తుంగభద్ర
మండలి రద్దును గూర్చి.

చేసుకోవలసిందే గాని మా ప్రాంతంలో ఒక సామెత ఉంది. ఒక నవాబు దగ్గరకి పోయి కరువు వచ్చింది అని చెబితే ఏమి కిచిడీ, కిమాం కూడా దొరకడం లేదా అన్నాడట ఆ నవాబు. అట్లా ఉంది వ్యవస్థ ఈనాడు. ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితిలో నర్సిరెడ్డిగారు చెప్పినది నూటికి నూరు పాళ్ళు నిజం. ఈ ఆర్.డి.ఎస్. అనకట్టలో కన్‌స్ట్రక్షన్ స్టాయినెస్ అని కన్‌స్ట్రక్షన్ కంపెనీలు కాగానే క్లోజు చేయవలసిన అవసరం ఉండే. వాటిని క్లోజు చేయడం జరిగింది. క్లోజు చేసిన దానికి ఆయకట్టు 87,500 రిజిస్టరుడు ఆయకట్టు బచావత్ ట్రిబ్యునల్ ద్వారా ఎవ్వారుడు. ఆయకట్టు ఏద్నెతే ఉందో దాంట్లో ---

శ్రీ బి. శేషశయానారెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ ---

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, అప్పుడు 15.94 టి.ఎం.సి.లలో నేను ఏమీ కాంట్రవర్సీకి పోవడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏద్నెనా సొల్యూషన్ సజెస్టు చేయండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సొల్యూషన్ సజెస్టు చేస్తున్నాను. కె.సి.కెనాల్ క్రింద ఎంత వాటర్ యుటిలైజేషన్ ఉంది అని ఎంత అయకట్టు ఉంది అనే విషయంలోనికి నేను పోవడంలేదు. వారు శ్రీశైలంనుంచి నీరు తీసుకోన్వింది డివిజన్ చేసుకుంటారో ఏమి చేసుకుంటారో జిల్లాల మధ్య విషయానికి నేను పోవడంలేదు. My interest is only to the the extent of protecting the rightful rights of the Ayacutdars under the RDS. The area is lying fallow. They are not receiveing any water at all. ఇప్పుడు ముఖ్యమైనది ఏమిటంటే 87,500 ఎకరాలు కె.సి.కెనాల్ క్రింద ఉంటే 37,000 ఎకరాలు వేస్టు లాండుగా ఉండి పోతుంది. కాబట్టి తక్షణమే ఆర్.డి.ఎస్. కనస్ట్రక్షన్స్ నిలుపుదల చేసి 19.94 టి.ఎం.సి. వాటర్‌ను మాకు ఇప్పించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే ఆర్.డి.ఎస్. కనస్ట్రక్షన్స్ ఎప్పుడు క్లోజ్ చేస్తారో

చెప్పడంలేదు. అది చెప్పాలి. అలా క్లోజ్ చేస్తేనే గాని మా మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు ఊరట కలుగదు అని నేను ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇక్కడ 304 కె.సి. కెనాల్ వాటర్‌ను అనంతపురం జిల్లాకు డైవర్ట్ చేసినదానిమీద వేస్తాము. దాని గురించి సభ్యులు మాట్లాడాలే గాని ఆర్.డి.ఎస్. క్లోజ్ చేయడం విషయంలో ఎందుకు మాట్లాడుతున్నారు. డిప్యూటీ స్పీకరుగారు ఎందుకు ఎలౌ చేస్తున్నారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక్కడ ఆర్.డి.ఎస్. విషయంలో మాట్లాడడానికి తావులేదు. కాని సభ్యులు ఏమి మాట్లాడతారో తెలియదు కదా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఇప్పుడు ఆర్.డి.ఎస్. విషయంలో సభ్యులు మాట్లాడారు కాబట్టి ఆ మాటలను రికార్డుల నుంచి తీసివేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– రికార్డులనుంచి తీసివేయవలసినంత తప్పుగా ఏమీ సభ్యులు మాట్లాడలేదు కదా? అందువల్ల రికార్డునుంచి తొలగించవలసిన అవసరంలేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఆర్.డి.ఎస్. క్రింద తూములు పెడుతూ ఉంటే కెసి కెనాల్ క్రింద అనంతపురం జిల్లాకు మళ్లించవలసిన దానిగురించి మట్లాడకుండా ఆ తూముల కనష్ట్రక్షన్‌ను ఆపివేయాలని సభ్యులు మాట్లాడుతూ ఉంటే ఎట్లాగు?

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి (పొద్దుటూరు):– అధ్యక్షా, కర్నూలు, కడప జిల్లా ప్రజలతో సంప్రదించకుండా 4 టి.ఎం.సి వాటర్‌ను అనంతపురం జిల్లాకు డైవర్ట్ చేసారు. కాని కడప జిల్లాలోనూ, కర్నూలు జిల్లాలోనూ ఎన్నో షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. కె.సి. కెనాల్‌నుంచి నీరు యిస్తామని ఆ జిల్లాల కలెక్టర్లు రైతులకు మేమే యివ్వడంవల్ల రైతులు షుగర్ కేన్ వేసుకున్నారు. కాని యిపుడు ఆయకట్టుదారులకు అందకుండా ఆ నీరును కడప, కర్నూలు జిల్లాలకు అందకుండా అనంతపురం

దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
(1) కె.సి. కాలువ నుండి తుంగ
భద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లిం
చుట గురించి, (2) తుంగభద్ర
మండలి రద్దును గూర్చి.

జిల్లాకు డైవర్ట్ చేయడం అన్యాయం. ఇపుడు రైతులు వేసుకున్న పైర్లు ఎండిపోతున్నాయి. ఇపుడు యీ 4 టి.ఎం.సి. వాటర్‌ను అనంతపురం జిల్లాకు యివ్వడంలో తప్పు జరిగినా యికముండ్డినా యిటువంటి తప్పులు జరగకుండా చూడాలని ముఖ్యమంత్రిగారిని, ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారెడ్డి:– (కోయిలకుంట్ల):– నేను యిచ్చే మొదటి సజెషన్ ఏమిటంటే ఏ రాష్ట్రంలో అయినా, ఏ ప్రాంతంలో అయినా మిగులు నీరు ఉందని తెలిసినప్పటికే యితర ప్రాంతాలకు ఆ నీటిని అందించాలంటే అక్కడ ఆయకట్టుదారులతో సంప్రదించి ఆ నీటిని డైవర్ట్ చేయడం మంచిది. ఆ విధంగా కాకుండా యిపుడు కడప, కర్నూలు జిల్లాలవారితో సంప్రదించకుండా ఆ జిల్లాలకు అందే నీటిని అనంతపురంకు డైవర్ట్ చేయటం వల్లనే మేము యిక్కడ ఆందోళనతో చెప్పవలసివస్తున్నది. కడప, కర్నూలు జిల్లా కలెక్టర్లు, రైతులకు నీరు అందిస్తామని చెప్పి షుగర్ కేన్ వేసుకోవలసిందిగా సలహా యిచ్చారు. ఆ విధంగా రైతులు షుగర్‌కేన్ వేసుకున్న తరువాత వారికి నీరు యివ్వకపోతే వారు ఎంతో నష్టపడిపోతారు. ఇంకొక ముఖ్యవిషయం ఏమిటటంటే – ప్రతీసారి యీ హౌస్‌లో డ్రింకింగు వాటర్ సమస్యను తీసుకు వస్తున్నాము. ఇపుడు యీ 4 టి.ఎం.సి. వాటర్ డైవర్షన్‌వల్ల కర్నూలు కడప జిల్లాలలోని మూల గ్రామాలవారికి ఏ విధంగా మంచినీటిని సరఫరా చేయగలుగుతారు? Inspite of this diversion whether they are going to assure drinking water for all the villages in the area at all?

(Interruptions)

Mr. Dy. Speaker:- You have put your point more effectively. Quite effectively. Leave it there.

(Interruptions)

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్లింపు గురించి, (2) తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

Mr. Dy. Speaker:- We cannot compel him to say. The concerned Minister is here. He will say.

Dr. D.L. Ravindra Reddy:- I think it does not need any further clarification. తరువాత నా పాయింటు ఏమిటంటే యిటీవల మూడు నాలుగు సంవత్సరాల నుంచి రాయలసీమ లెజిస్లేటర్స్ రాయలసీమ అభివృద్ధికోసము, నీటివనరుల అభివృద్ధికోసము కాంక్షస్సెస్ చూపుతూ అందరూ ఏకాభిప్రాయంతో రాయలసీమను అభివృద్ధి చేయాలని అనుకోవడం ఒక గొప్ప విశేషంగా భావిస్తున్నాను. ఇందులోనూ తెలుగుదేశం, కాంగ్రెసు అనే పార్టీ విభేదం లేకుండా ఏకకంఠంతో రాయలసీమ అభివృద్ధిగురించి లెజిస్లేటర్స్ చెబుతున్నారు. ఇటువంటి విషయం ఇదివరకు రాయలసీమ చరిత్రలోనే కనిపిని ఎరుగము. ఇపుడు పరిస్థితులు యీ విధంగా ఉన్నపుడు యీ హౌస్‌లో రాయలసీమ లెజిస్లేటర్స్‌లోనూ, ప్రజలలోనూ విభేధాలు వచ్చేలా యిక్కడ సభ్యులు మాట్లాడడం ఆ విధంగా విభేదాలు కలిగించి వారు పాలించాలని కాంగ్రెసువారు చూడడం మంచి పద్ధతి కాదని మనవిచేసుకుంటున్నాను. ఎక్కడైనా నీరు క్రావాలన్నపుడు ఒక ప్రాంతం నీటిని మరొక ప్రాంతానికి డైవర్ట్ చేయవచ్చును. ఇపుడు కె.సి. కెనాల్‌లో కంటే కృష్ణానదిలో ఎక్సెస్ వాటర్ ఉంది. కాబట్టి నాగార్జున సాగర్‌నుంచి నీటిని అనంతపురం వాసులకు డైవర్ట్ చేయవచ్చును కదా? కె.సి. కెనాల్ వాటర్‌ను వారికి డైవర్ట్ చేసి అనవసరంగా రాయలసీమ ప్రాంతంలోని కడప కర్నూలు జిల్లాల ప్రజలకు అపోహలు కలిగించారు.

శ్రీ జి. నాగిరెడ్డి:- అధ్యక్షా....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నాగిరెడ్డిగారూ యిపుడు యీ కె.సి. కెనాల్ సబ్జెక్టుమీద మంత్రిగారు సమాధానం చెబుతారు. ఇప్పటివరకూ సభ్యులు మాట్లాడింది చాలు యికవదలివేయాలని కోరుతున్నాను. మినిష్టరుగారు సమాధానం చెప్పిన తరువాత ఏమైనా క్లారిఫికేషన్స్ ఉంటే అడగవచ్చును.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– కె.సి. కెనాల్ నీటని అనంతపురం జిల్లాకు డైవర్టు చేసిన విషయంలో సభ్యుల ప్రశ్నలకు ముఖ్యమంత్రిగారు సమాధానం యిచ్చి ఉన్నారు కాబట్టి అంతకుమించి నేను చెప్పవలసింది లేదని మనవి చేస్తున్నాను. ఇపుడు సభ్యులు అందరూ కూడా ఆర్.డి.ఎస్. పనుల క్లోజింగ్ విషయంలో మాట్లాడారు కాబట్టి యీ కె.సి కెనాల్ వాటర్ డైవర్టు చేయడం విషయంలో నేను ఏమీ చెప్పనక్కరలేదని మనవిచేసుకుంటున్నాను.

Sri P. Nageswara Rao:– Let them sit in their respective Legislature Party Offices, decide and come here so that it will be easy for us.

డాక్టర్ ఎం.పి. మైసూరారెడ్డి:– ఇపుడు యీ రాయల సీమ ప్రజలలో భేదాభిప్రాయాలు ఉన్నాయని సభ్యులు చెబుతున్నారు. కాని అటువంటి బేధాభిప్రాయాలు ఏమీ లేవని మనవి చేస్తున్నాను. ఇపుడు యీ విధంగా మాట్లాడుతూ మనలో మనకే తగాదాలు పెట్టడానికి చూస్తున్నారని కూడా మనవిచేస్తున్నాను. మేము అడగబోయేది కర్నూలు, కడప జిల్లాల వాటర్‌ను ఎందుకు డైవర్టు చేసారని ప్రశ్న అడిగితే డెప్యూటీ స్పీకరుగారు ఎందుకు భయపడుతున్నారో అర్థంకావడంలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక్కడ నేనుభయపడడం అనే సమస్య లేదు. హావుస్‌ట్మెము ఎడ్‌జస్ట్‌మెంటు విషయంలో చూసుకోవాలి కదా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– తగవులు మేము ఏమి కోరుకోవడం లేదు. There is no fear.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– భయపడుతున్నారు అన్న మాట వాడబోకండి మైసూరారెడ్డిగారు. There is no question of fearing. I do not want to further waste the time.

(ఇంటరప్షన్స్)

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) కె.సి. కాలువ నుండి తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని మళ్ళించుట గురించి, (2). తుంగభద్ర మండలి రద్దును గూర్చి.

Sri P. Nageswara Rao:- There is one point, Sir. Let them solve their issues in their respective Party Offices.

(Interruptions)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- కె.సి. కెనాల్ క్రింద పైరు ఎండిపోయే దానిని మేము ఎలా చేయము. కాకపోతే తుంగభద్ర డామ్ నుంచి కర్నూలు జిల్లా, కడప జిల్లా, అనంతపురం జిల్లా ప్లస్ మహబూబ్‌నగర్ జిల్లాలకు నీరు తీసుకుంటున్నాము. మరి ఈ హైచ్.ఎల్.సి. ద్వారానే మేము కడప జిల్లాలో పులివెందుల బ్రాంచ్ కెనాల్ తరువాత మైలవరంకు కూడా నీళ్ళు తీసుకుంటున్నాము. మరి ఇప్పుడు అనంతపురం జిల్లాలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు ఏదో టెంపరరీగా డైవర్ట్ చేయడం జరిగింది. తప్పితే కె.సి. కెనాల్ రైతులను పణంగా పెట్టి చేయవలసిన ప్రయత్నం ఏమీలేదు. మైసూరారెడ్డి గారు అడిగినట్లు కడప జిల్లాకు ఖచ్చితముగా పైరు ఎండిపోకుండా నీరు ఇస్తూ – ఇంకో ప్రశ్న వేశారు మరి రాంభూపాల్ చౌదరిగారు, నంద్యాలలో చెరకుకు 6 వేలఎకరాలకు ఇస్తారా అని. కాని నంద్యాల చెరకు ఫ్యాక్టరీ క్రింద 3 వేల ఎకరాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. వెయ్యి ఎకరాలకు ఇచ్చాము, ఇంకో రెండు వేల ఎకరాలకు ఖచ్చితముగా ఇస్తాము, మేలో కూడా ఒక వెట్టింగ్‌కు ఇస్తామని మనవి చేసుకుంటాన్నాను. ఇంతకన్న చెప్పేది ఏమీ లేదు.

Mr. Deputy Speaker:- What about abolition of Tungabhadra Board?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నేను చెపుతాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.ఎమ్ గారు చెబితే బాగా ఉంటుంది.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- మరి ఎందుకంటే ముద్దు కృష్ణమనాయుడు గారు ఏదో మన ముఖ్యమంత్రిగారు ఏమో మెత్తగా అన్నాడు ఆ ముఖ్యమంత్రిగారు పెద్దగా అన్నాడంటే

నేను దుర్యోధనుడి వేషాలు వేయలేదు పెద్దగా అనడానికి. ముద్దుకృష్ణమనాయుడుగారికి తెలుసు – అందుకనే పత్రికలకు ఎట్లా చెప్పాలని అనేది, నేను ఎప్పుడు తక్కువగా మాట్లాడతాను, వారికి తెలుసు. తుంగభద్ర బోర్డు ఉండేది మనకి రావలసినటు వంటి 3 కెనాల్స్ నీళ్లు, వారికి పోవలసిన నీళ్లు మానిటర్ చేయడానికి. దానిని రద్దు చేసే సమస్య ఎట్లా వస్తుంది? వారు అడిగారు, వారు ఆలోచిస్తున్నారు ఏమో, వారి ఆలోచనలు ఉన్నా మన ప్రభుత్వం ఒప్పుకోవడం – ఇంతకుమునుపే వారి కోరికను కేంద్రము తిరస్కరించింది ఒకప్పుడు. తిరిగి అటువంటి పని వారు చేస్తారని అనుకోను. మనము ఒప్పుకొనే సమస్య లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– కాలవలు తెంపుతున్నారు అదే దాని మీద....

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:– దాని గురించి కేంద్రములో టేకప్ చేసి వారికి ప్రొటెస్ట్ చేయడం కూడా జరుగుతున్నది. తరువాత మళ్లీ కేంద్రముతో టేకప్ చేసి తగిన చర్య తీసుకుంటాము.

Mr. Deputy Speaker:- The House, now stands adjourned for 15 minutes, for TEA BREAK.

(The House, then adjourned at 11-55 am.)

సభ తిరిగి మధ్యాహ్నం 12.17 గం.లకు సమావేశమైంది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభాకార్యక్రమము

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– తుంగభద్ర బోర్డు విషయం చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అబాలిషన్ ప్రపోజల్ లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అబాలిషన్ కాదు. అక్కడ చాలా ప్రాబ్లెమ్స్ ఉన్నాయి. అక్కడ మన ఆఫీసర్స్‌ను కొట్టారు. అదేవిధంగా అక్కడ పోలీస్ కంప్లెయింట్ తీసుకొనే నాధుడు లేడు. ఇల్లీగల్ టాపింగ్ జరుగుతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవి వేరే సమస్యలు. అబాలిషన్ ప్రపోజల్ లేదని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఇప్పటికి రెండు గంటలు అయింది, నాన్-అఫిషియల్ బిజినెస్ కావాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంతకన్నా ముఖ్యమైన విషయం లేదు. దయచేసి మా ఆవేదన వినండి. మీరు డిస్కషన్‌కు అవకాశం ఇస్తామన్నారు. డిస్కషన్ జరగలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అలాంటి ప్రతిపాదనలేదని ముఖ్యమంత్రిగారు చెపితే ఇక డిస్కషన్ ఎందుకు. అబాలిషన్ ప్రపోజల్‌లేదు, అందుకు మేము ఒప్పుకోము అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కర్నాటక సి.ఎం.తో మన సి.ఎం.గారు కుమ్మక్కు అయ్యారనే అనుమానంవస్తోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.ఎం.గారు స్పష్టంగా ప్రకటించిన తరువాత మీకు అనుమానం వస్తే దేవుడు కూడా తీర్చలేడు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నేను గౌరవ సభ్యులతో కోరేది మనం ఒప్పుకొన్న ప్రకారం బిజినెస్ చేద్దాం. ఇప్పటికే రెండు గంటలు పోయింది. ఇంకో 304 మేటర్ ఉంది. పోస్ట్‌పోన్ అయిన రూల్ 74 క్రింద ఒక మేటర్ ఉంది. మనం బిజినెస్ ట్రాన్జాక్ట్ చెద్దామా లేక ఒకటేపట్టుకొని కూర్చుందామా? I appeal earnestly the hon'ble Members to transact the business today. To-day is the non-official day.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మనర్నెట్స్ అన్ని పోతున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనరల్ డిస్కషన్ రెండుసార్లు వస్తుంది, పాయింట్స్ ఉంటే అప్పుడు డిస్కస్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తుంగభద్ర బోర్డ్ గురించి చర్చిద్దామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తుంగభద్ర బోర్డ్‌ను అబాలిష్ చేసే సమస్యలేదన్నారు, సమస్య లేనప్పుడు చర్చ ఎందుకండీ?

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తుంగభద్ర బోర్డు 12.20
విషయంలో ఏమి డెసిషన్ తీసుకోలేదు. మేము ఎన్నోసార్లు ఉ.
చెప్పాము....

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- మేము కూడా నోటీసు ఇచ్చాము. 7 సంవత్సరాలు రాజ్యం ఏలినవారు తుంగభద్ర బోర్డు రద్దు విషయం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడాలని చెప్పి లెటర్స్ వ్రాశాము. అప్పుడు నీద్రపోయారు. ముఖ్య మంత్రిగారు రద్దు చేసే ప్రతిపాదన లేదు, అంగీకరించము అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించనందుకు రద్దు అయ్యే ప్రశ్న ఉండదు....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కనీసరన్స్ మినిష్టర్‌గారు ఫర్‌దర్‌గా క్లారిఫై చేస్తున్నారు....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- 304 రూలు, 74 కంటిన్యూ చేస్తామా?

మిస్టర డెప్యూటీ స్పీకర్:- స్టాప్ చేసి క్లోజ్ చేస్తాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- నిన్న 304 పోస్ట్‌పోన్ చేశాము. తొందరగా పూర్తి చేయాలన్నాము. హౌసులో దురదృష్టవశాత్తూ అటువంటి సహకారం అన్ని వైపుల నుంచి లభించడం లేదు. అందరు అబ్జర్వ్ చేస్తున్నారు. రూలు 74, రూలు 304 గాని - డ్రాట్, డ్రింకింగు వాటర్ పోస్ట్‌పోన్ చేసి చర్చకు పోదామని ప్రతిపక్ష పార్టీల నాన్ అఫిషయల్ బిజినెస్‌ను ఇంట్రడ్యూస్ చేసి అది కూడా తీసుకుని డిస్కషన్‌లోకి పోతే మంచిదనే అభిప్రాయం - లేకుంటే అన్యాయం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీతో ఎగ్రీ అవుతున్నాను గాని

(ఇంటరప్షన్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు కూడా నోరు ఉన్నది. Those who are arguing more, they are getting more time. Rule 74, Rule 304 are coming for the discussion. We will not allow such sort of things. I am requesting the Chair to take a decision. చైర్ మీద గౌరవంతో మాట్లాడకుండా

ఉంటున్నాము. ఒక ఇస్యూ మీద కాన్సెంట్రేషన్ చేయాల్సి ఉంటుంది. టైమ్ అయిన తరువాత ఎట్లాగూ పోస్టుపోన్ చేస్తారు అనుకోండి. మేము కోపరేట్ చేస్తాము. రూలు 74 - డ్రింకింగ్ వాటర్, డ్యాట్ కోసం మీరు డెసిషన్ తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నెక్స్ట్ వర్కింగ్‌డే తప్పకుండా తీసుకుని, నాన్ ఆఫిషియల్ డే ఇంట్రడ్యూస్ చేసి .... చర్చ కొంచెం అయిన తరువాత....

(ఇంటరప్షన్)

Sri P. Nageswara Rao:- I will obey the Chair. My feelings should be recorded.

Mr. Deputy Speaker:- We shall try to maintain the time schedule as far as possible. I request the members to co-operate.

(గౌరవసభ్యులు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ జి. నాగిరెడ్డి తమ స్థానాల్లో నిలిచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నరు ఎడ్రస్‌మీద మాట్లాడండి మినిష్టరుగారు రిప్లయి చెప్పుతారు....

శ్రీ కె. విద్యాధరరావు:- మన ఇంజనీర్స్‌ను కొట్టితే కేస్సులు కూడా నమోదు చేయడం లేదు. తుంగభద్రలో నీరు చోరీ జరుగుతున్నాది.

Mr. Deputy Speaker:- It does not come under abolition of Tungabhadra Board.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మన వాటర్‌ను ఉపయోగించుకుంటున్నారు. ఇంజనీర్స్‌ను కొడుతున్నారు. 304 ఉన్నదీ. దాన్ని అవాయిడ్ చేస్తే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తుంగభద్రబోర్డు రద్దు ప్రతిపాదన లేదు.... క్లారిఫై చేసిన తరువాత....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మన ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తున్నారు?....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మన గవర్నమెంటు అంగీకరించ లేదు.... వెడుయు వేస్టు ది టైమ్ ఆఫ్ది హౌసు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు ఏమి చేయ బోతున్నారు?....

(ఇంటరప్షన్)

Mr. Deputy Speaker:- I am to inform that the remaining 304 notices and calling attention notices are postponed for the next day.

సభాసమక్షములో వుంచిన పత్రములు

69th Annual Report and Accounts of M/s. Singareni Collieries Company Limited for the year 1989-90.

Copy of the 69th Annual Report and Accounts of M/s. Singareni Collieries Company Limited for the year 1989-90 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India in compliance with section 619(A) (3) of the Indian Companies Act, 1956.

46th Annual Report of M/s. Praga Tools Limited, for the year 1989-90.

A copy of the 46th Annual Report of M/s. Praga Tools Limited for the year 1989-90 together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India in compliance with section 619(A) (2) of the Companies Act, 1956.

Notification issued in G.O.Rt.No. 489, T.R. & B. dt. 11.4.1990 etc. as required

under sub-section of A.P. Motor Vehicles Taxation Act, 1963.

Copies of the notifications issued in G.O.Rt.No. 489, T.R. & B. dt. 11.4.1990, G.O.Rt.No. 323, T.R. & B. dt. 19.4.1990 and G.O.Rt.No. 631, T.R. & B. dt. 16.5.1990, as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

సభాకార్యక్రమము

Mr. Deputy Speaker:- I am to announce that Supplementary Estatimates of Expenditure for 1990-91 will be presented on Friday, the 22nd March, 1991 and not on 20th March, 1991.

(INTERRUPTIONS)

Sri P. Ramachandra Reddy:- Without any announcement from the Chair, no member is supposed to rise and interrupt. This is very bad. You have no business to interfere. That is not in good taste.

ప్రకటన

గౌరవ సభ్యుల సదుపాయముల కమిటీలో సభ్యుల నియామకం

ref: Nomination of the Members to the Committee on Amenities.

Mr. Deputy Speaker:- I am to announce to the House that I have nominated the following members to the Committee on Amenities:

Sri P. Ramachandra Reddy, Minister for Major Industries.

Sri S. Santosh Reddy, Minister for R & B
Sri K. Rosaiah
Sri M. Raghuma Reddy
Sri P. Nageswara Rao
Sri B. Venkateswara Rao
Sri Ch. Vidyasagar Rao

Hon'ble Speaker will be the Chairman of the Committee.

ప్రభుత్వ బిల్లు

1991, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

Sri J.C. Diwaker Reddy:- On behalf of the Chief Minister I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991"

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

సభాకార్యక్రమము

(తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవసభ్యులు లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒక సజెషన్ ఇస్తున్నాను. హౌస్ ఆర్డర్‌లోకి తీసుకురావాలి. ముఖ్యమంత్రిగారు క్యాటగారికల్‌గా

సెంట్రల్ గవర్నమెంటులో అటువంటి పరిస్థితుల్లో లేదు, మేము అంగీకరించడం లేదు అన్నారు. అవతల మెంబర్స్ను చెప్పారు - ఇప్పుడు కూడా చెప్పుతున్నారు. చోరీ చేస్తున్నారు; ట్యాంక్సు నింపుకుంటున్నారు; చాలా చోట్ల పైపులను బద్దలు కొడుతున్నారు; వాటర్ను డైవర్ట్ చేస్తున్నారు; ఆఫీసర్స్ను కొట్టారు; అక్కడ ఉన్నవారినే కొట్టారని రిపోర్ట్సులు వస్తున్నాయి. ఇవన్ని జాగ్రత్తలు తీసుకునే బాధ్యత మన మీద ఉన్నది; వీటిని దృష్టిలో ఉంచుకుని, మన రెస్పాన్సును ప్రాపర్గా చేసుకోవాలి. ఆఫీసర్స్ను కాపాడాలి. వారికి కావలసిన సహాయం ఇవ్వడంలో పోలీసుల హెల్పు తీసుకుంటామని క్యాటగారికల్గా ఎస్యూరెన్సు ఇచ్చి యీ హౌసును ఆర్డర్లోకి తీసుకురావడానికి
12·30 ప్రయత్నం చేయవచ్చు కదా.... I only request you
ఉ· to please intervene and try to set right the situation. లేనట్లయితే, ఇట్లాగే కంటిన్యుయస్గా జరుగుతుంది. Please intervene. హౌస్ను ఆర్డర్లో పెట్టాలి కదా.

శ్రీ యన్· జనార్ధన రెడ్డి:- నేను కేటగారికల్గా చెప్పాను. ఇంకా మన అధికారుల మీద ఏదయినా దౌర్జన్యాలు జరుగుతున్నాయంటే మేము కేంద్రానికి, కర్నాటక ప్రభుత్వానికి తెలుపుతాము. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తాము. దానిమీద చర్యలు తీసుకోవడంలో వెనుకాడమని చెప్పాను. అంతకంటే ఏమి చెప్పాలో చెప్పండి.

శ్రీ యన్· చంద్రబాబునాయుడు:- మా బాధ అర్థం చేసుకోవాలి.

శ్రీ యన్· జనార్ధన రెడ్డి:- గౌరవసభ్యులకు నేను మనవి చేస్తున్నాను. నేను చెప్పిన దానికి కూడా, యింకా యాజిటేట్ చేయాలి అనేది, పొలిటికల్ ప్లాట్ఫారం క్రింద మార్చుకుంటే, మంచిదే. I have already assured. అట్లా కాకుండా నేను మాట్లాడుతూ వుంటే లేచి నిలబడే పద్ధతి. ఎంత పెద్ద వారు అయినా మంచిది కాదు. ఈ సభకు మర్యాద వుంది. I have already given the assurance. If anybody says that it is not sufficient, tell me. I am prepared to take action. I have given a categorical assurance. I take action. If there is any lapse, bring it to my notice.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అటువంటి యిన్సిడెంట్స్ వుంటే సి·యం· గారికి రిపోర్ట్ గా యివ్వండి.

శ్రీ యస్. జనార్ధన రెడ్డి:- ఫర్‌దర్ డిస్కషన్ వద్దు. It is not proper. No further discussion. I have given categorical assurance already.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఒక్క విషయం మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. 73 టియంసి వాటర్ తుంగభద్ర నుండి రావాలి. ఇప్పటివరకు 50 టియంసి.... అక్కడ యుల్లోగల్ ట్యాపింగ్ వుంది. ముఖ్యమంత్రి గారిని హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. మొత్తం డిటెయిల్స్ బయటకు వస్తాయి.

(అధికార పక్ష సభ్యుల నుండి యింటరప్షన్స్)

మేరు అలా చేయని పక్షంలో మాకు రావలసిన నీటి వనరులు పోతాయి. ఇది చాలా సీరియస్ యిస్యూ. ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికే ఫిర్యాదు చేస్తాము అన్నారు. ఒక హౌస్ కమిటీ వేయండి.

Mr. Deputy Speaker:-Alright you leave it there. You represent those facts to the Chief Minister. He assured that he will take action. Mr. Vidyadhara Rao will continue the debate on the Governor's address.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రైవేటు మెంబర్స్ రిజాల్యూషన్స్‌ను ముందు యింట్రడ్యూస్ చేయండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- టి. రాజేశ్వరరావుగారు, ముందుగా మీ రిజల్యూషన్‌ను యింట్రడ్యూస్ చేయండి.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- నేను కూడా రిజల్యూషన్‌ను యింట్రడ్యూస్ చేసి వదలుతాను.

1. అనధికార తీర్మానములు:- దేశంలోని ప్రజలందరికీ కుల, విశ్వాస, మత భాషలతో ప్రమేయం లేకుండా పౌర న్యాయాన్నింటిని ఒకే విధంగా వర్తింపజేయుట.

డా. టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, "మన దేశంలోని ప్రజలందరికీ కుల, విశ్వాస, మత, భాషలతో ప్రమేయం లేకుండా పౌర న్యాయాలన్నింటినీ ఒకే విధంగా వర్తింపజేయడానికై చర్యలు తీసుకోవడానికి భారత ప్రభుత్వము

ఒప్పింప జేయవలసిందిగా ప్రభుత్వానికి ఈ సభ సిఫారసు చేస్తున్నది." అని ప్రతిపాదిస్తున్నాను. చర్చకు ఎప్పుడు అవకాశం యిస్తారో చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను.

Mr. Dy. Speaker:- The Non-Official Resolution is introduced. In consultation with the Business Advisory Committed it will be taken up in due course.

2. శాసనసభ నియోజక వర్గములో సిబ్బంది, కార్యాలయ వసతి కల్పన గురించి:- శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, ప్రతి సభ్యునికి శాసనసభ నియోజక వర్గ ముఖ్య కేంద్రంలో ఈ క్రింది సిబ్బందితోబాటుగా కార్యాలయవసతి కల్పించవలెనని ప్రభుత్వానికి ఈ సభ సిఫారసు చేస్తున్నది. 1. సీనియర్ అసిస్టెంటు, 2. టైపిస్టు-కం-క్లర్కు, 3. అటెండరు" అని ప్రతిపాదిస్తున్నాను.

Mr. Dy. Speaker:- The Non-Official Resolution is introduced. It will be taken up in due course.

Sri P. Ramachandra Reddy:- The Non-Official Resolutions given by Dr. R. Ravindranath Reddy and Sri T. Rajeswara Rao are one and the same. For bill purpose they might have given separately. They can be clubbed together.

Mr. Dy. Speaker:- Yes. Both are same. Now, I request Vidyadhara Rao to continue the debate on the Governor's address.

గవర్నరు ప్రసంగమునకు కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగముపై మిత్రులు పురుషోత్తమరావు గారు ప్రతిపాదించడం, మ్మెసూరారెడ్డి గారు దాన్ని బలపరచడం, ధన్యవాదాలను గురించి వారు ఈ సభలో సిన్న ప్రసంగించడం జరిగింది. నాకు ఒక అనుమానం వస్తోంది అధ్యక్షా. గవర్నరు గారి ప్రసంగం యొక్క ఉద్దేశం బహుశా మన మిత్రులు అవగాహన చేసుకొని వుంటే వారు ప్రతిపాదించే వారే కాదు.

గవర్నర్ గారి ప్రసంగం యొక్క ఉద్దేశం ఏమిటంటే – నేను చెప్పనక్కరలేదు – అయినా ఒకసారి గుర్తు చేస్తాను. రాజ్యాంగ పరంగా ప్రభుత్వం యొక్క విధానాలు కేబినెట్ ఆమోదించి గవర్నర్‌గారి ద్వారా ప్రసంగం చేయించడం జరుగుతుంది. నాకు ఒక అనుమానం వస్తోంది అధ్యక్షా. గవర్నర్‌గారి గత సంవత్సరపు ప్రసంగాన్ని ఈనాటి ఈ యొక్క గవర్నర్‌గారి ప్రసంగాన్ని, రెండింటినీ పోల్చి చూసినట్లయితే, అసలు ఈ ప్రభుత్వం ఒక పార్టీ పరమైన ప్రభుత్వమా, లేక వ్యక్తులను బట్టి ప్రభుత్వ సిద్ధాంతాలు మారుతూ వస్తున్నాయా అనే అనుమానం వస్తోంది. కేవలం ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన, విధానాలు వేరువేరుగా గవర్నర్‌గారి ప్రసంగంలో రూపొందించారంటే it clearly proves that this Government is based on a single individual and not a political party. ఒకవేళ యిది కేవలం ఒక పొలిటికల్ పార్టీ యొక్క సిద్ధాంతంపై ఆధారపడినా గవర్నర్‌గారి ప్రసంగం, ఆ పార్టీ యొక్క ఎలక్షన్ మేనిఫెస్టోతో, దాని సత్సంబంధాలతో వుండవలసి వుంటుంది. గత ప్రభుత్వంలో, అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారి హయాంలో వారి కేబినెట్ ఆమోదించి, ఆనాడు, అనాటి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి ద్వారా ప్రసంగం చేయించినప్పుడు కొన్ని స్పష్టమైన విధానాలను ప్రకటించారు. వారి యొక్క ప్రసంగంలో ఆ విధానాలను గురించి చెప్పారు. ఈనాడు శాశ్వత గృహాలను గురించి కాని, ఇళ్ల స్థలాల నక్రమణ విధానంలో కాని, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్‌లో కాని, లేదా విలేజ్ ఆఫీసర్స్ నియామకంలో కాని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. మండలాల విధానం మీద కూడా వారు స్పష్టంగా చెప్పారు. మౌలికమైన మార్పులను చేస్తామనే, గ్రామాధికారులను నియమిస్తామనీ అన్నారు. వారి నుండి అప్లికేషన్స్‌ను కాల్‌ఫర్ చశారు. ఇళ్ల స్థలాల నక్రమణ పైన గత ప్రభుత్వం వారు చేస్తామన్నారు. అదే ముఖ్యమంత్రిగారు కలెక్టర్ల కాన్ఫరెన్సులో స్పష్టంగా చెప్పడం జరిగింది. Not a single cent of land will be acquired for house sites. కలెక్టర్స్ కాన్ఫెరెన్సులో ఆదేశాలు యిచ్చినట్లు పత్రికలలో చూశాము మేము ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో కలెక్టర్స్‌ను అడుగుతే వారు స్పష్టంగా చెప్పారు. పై నుండి నిధులు రాలేదు కాబట్టి స్పష్టంగా ఆదేశాలు యిచ్చాము. not to acquire a single cent of land. That clearly shows that it is a contradiction of facts. అటువంటి విధానం ఈ ప్రభుత్వం అవలంబిస్తున్నప్పుడు, వారు ఒక ప్రక్కన ప్రకటన చేస్తూ, రెండవ ప్రక్కన తలక్రిందులు చేస్తునప్పుడు, ఈ నాడు

12.40 మ.

గవర్నరుగారి ప్రసంగాన్ని ఏ రకంగా పెద్దలు పురుషోత్తమ రావు ఆమోదించారో, బలపరచారో అనే అనుమానం నాకు వస్తోంది. This Government has no confidence in itself. This Government is based on individuals. As idividuals change this Government changes its colour like a Chameleon. They have no stability. They have no single body discipline. They are just based on individuals. This Government is a Government of individuals and not a political party.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య (చీరాల):- ఎలక్షన్ స్పీచ్‌లాగా ఇస్తే ఎట్లా?

శ్రీ కె. విద్యాధర రావు:- ఎలక్షన్స్ స్పీచో, వాస్తవమో వారికి ఏ మాత్రం కామన్‌సెన్స్ ఉన్నా ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు గవర్నర్ ప్రసంగాలను పోల్చి చూస్తే అర్థం అవుతుంది. చెన్నారెడ్డిగారు మారి, జనార్దన రెడ్డిగారు వచ్చినంత మాత్రాన పాలసీలు ఏ విధంగా మారుతున్నవో స్పష్టంగా తెలుస్తున్నది. This Government is a Government of individuals and not a political party. అనీ, ఒక్క ప్రక్క వంద సంవత్సరాల చరిత్రగల పార్టీ అని చెప్పుకుంటూ రెండవ ప్రక్క వ్యక్తులతో సిద్ధాంతాలు మారుతాయి అంటే ఇది సిగ్గుచేటు అని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

చాలామంది చెబుతూ వచ్చారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీయించారని చెప్పారు నేను ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాను. ఈనాడు 8వ పంచవర్ష ప్రణాళికకు కొన్ని ప్రపోజల్స్ ఈ ప్రభుత్వం, ముఖ్య మంత్రిగారు కూడా ప్లానింగ్ కమిషన్ వర్కింగ్ కమిటీతో చర్చించి చేశారు.

(శ్రీ డి. శ్రీపాదరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

పర్స్పెక్టివ్ ప్లాన్ తయారు చేశారు. దాని ప్రకారం చూస్తే ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఈ ప్రభుత్వానికి, ఈ పార్టీకి లేదో, గత

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి లేదో స్పష్టంగా రుజువు అవుతుందని మనవి చేస్తున్నాను. ఇక 8వ పంచవర్ష ప్రణాళికకు ప్రభుత్వం రు. 12,677 కోట్లు ప్రతిపాదిస్తే, ఫైనల్‌గా ముఖ్యమంత్రిగారు వర్కింగ్ గ్రూపుతో రు. 9,750 కోట్లు సూచన ప్రాయంగా అంగీకరించారు. ఇది మరింత కోత పడే అవకాశం ఉంది. దీనిని బట్టి 7వ పంచవర్ష ప్రణాళిక మీద 8వ పంచవర్ష ప్రణాళిక కేవలం 61 శాతం మాత్రమే అభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో 7వ ప్రణాళిక వుంది. 1985 నుంచి 1990 వరకూ 5 సంవత్సరాలు వుంది. 6వ పంచవర్ష ప్రణాళికతో, 7వ ప్రణాళికను పోల్చి చూస్తే 87.9 శాతం అభివృద్ధి చెందింది. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఆరవ పంచవర్షప్రణాళికలో కూడా ఆఖరి రెండు సంవత్సరాల కాలం తెలుగుదేశం పార్టీ హయాంలో వుంది. ఆ రెండు సంవత్సరాల కాలంలో చేసిన ఖర్చు చూస్తే, మొదటి మూడు సంవత్సరాల కాలంలో ఎంత ఖర్చు చేశారో, అంత ఖర్చు రెండు సంవత్సరాలలో చేశారు. కనుకనే ఆరవ పంచవర్ష ప్రణాళికలో కూడా ప్రణాళికా ఖర్చు పెరిగింది. ఎట్లా చూసినా, ఆ నాడున్న 87.9 శాతం ఎక్కడ? ఈ 61.3 శాతం ఎక్కడ? ఇది కూడా ఇంకా తగ్గే అవకాశం ఉందని భయంగా ఉంది. ఈ నాడు ముఖ్యమంత్రిగారు గవర్నరుగారి ప్రసంగంలో వ్యవసాయానికి టాప్ ప్రయారిటీ ఇచ్చారు చాలా సంతోషం. ముఖ్యమంత్రిగారు గుర్తించారు. It is an aggrarian State. It is the State of the farmers. అని గుర్తించి చేసిందే మంటే కేవలం 69.4 శాతమే ఇంక్రీజ్ చూపారు. అగ్రికల్చర్ ఎల్లెడ్ సర్వీసెస్‌కు 8వ పంచవర్ష ప్రణాళికలో 7వ పంచవర్ష ప్రణాళిక మీద 69.4 శాతం మాత్రమే పెంచింపు ఉందని మనవి చేస్తున్నాను. అదే 6వ ప్రణాళికతో 7వ ప్రణాళికలను పోల్చి చూస్తే 165.7 శాతం ఎక్కువ అని మనవి చేస్తున్నాను. ఇందాక కొందరు మిత్రులు చెప్పారు. తెలుగుదేశం పార్టీ యాంటీ వారిజన్స్ అని అన్నారు. ఈ సందర్భంగా ఒకటి మనవి చేస్తున్నాఉ. రూరల్ డెవలప్‌మెంట్‌కు కేవలం 12 శాతం రూపొందించారే, ఈ ప్రభుత్వానికి నైతికంగా బలమైన వర్గాల గురించి గ్రామీణాభివృద్ధి గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? 7వ ప్రణాళిక మీద 8వ పంచవర్ష ప్రణాళిక 12.1 శాతం ఎక్కువ మాత్రమేనని మనవి చేస్తున్నాను.

ఇక సోషల్ సర్వీసెస్ చూస్తే 59.9 శాతం ఉంది. సోషల్ అండ్ కమ్యూనిటీ సర్వీసెస్‌కి సంబంధించి 6వ, పంచవర్ష ప్రణాళికతో పోల్చి చూస్తే 7వ ప్రణాళికతో 100 శాతం

అభివృద్ధి చెందిందని మనవి చేస్తున్నాను. ఈ రకమైన అభివృద్ధితో గణనీయంగా గత ఏడు సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఫైనాన్షియల్ డిసిప్లిన్ పెట్టుకుని, రాజకీయపరమైన ఇంటర్‌ఫియరెన్సులు లేకుండా అన్ని లేకుండా, అన్ని రకాల రిసోర్సెస్ మొబిలైజ్ చేసి అన్ని రకాలుగా ప్రణాళికలో మూడంకెలను నాలుగంకెలు చేసిన ఘనత తెలుగు దేశం పార్టీకే దక్కితే ఈనాడు అస్థవ్యస్థానికి వచ్చింది. గతంలో నాకు గుర్తు ఉంది. గతంలో ఏ ఆర్థిక శాఖ మంత్రిగారు ఏ ఉపన్యాసం చేసినా తెలుగుదేశం పార్టీ ఆర్థికంగా అస్థవ్యస్థం చేసిందనే, దివాలా తీయించిందనే చెబుతూ వచ్చారు. తెలుగు దేశం పార్టీ అస్థవ్యస్థం చేస్తే, ఆ పార్టీ చేసిన నిర్ణయాలను ఈ ప్రభుత్వం మార్చలేదే? ఆ ధైర్యం ఎక్కడుంది? మేము చేసిన తప్పులు సరి చేయవచ్చు కదా? వంద సంవత్సరాల అనుభవం ఉందే? మేధావులున్నారే? పెద్దలు, విజ్ఞులు ఉన్నారే? ఎ ఒక్క నిర్ణయాన్ని మార్చారు? Except watering down the policies and programmes started by Telugu Desam. I throw a challenge to this Government. Can you specifically say ....

- (ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక్క విషయం....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్యగారు కాదు.

ఛైర్మన్:- రోశయ్యగారు, దయచేసి వారిని కంటిన్యూ చెయ్యనివ్వండి. మాట్లాడనివ్వండి.

SRI K. ROSAIAH:- I am not coming in his way. I am not trying to obstruct him. i am the last person in this respect.

CHAIRMAN:- Please keep up the dignity of the House. వారికి కొంత విరామం కావలసి వచ్చి మంచినీరు రెండవ సారి త్రాగుతున్నారు. ఆయనకు విరామం ఇద్దామని ఒక్క మాట నేను అడుగుతున్నాను. వారేమన్నారంటే....

శ్రీ కె. విద్యాధరరావు:- నేను మంచినీళ్లు త్రాగుతున్నాను ***

***Expunged as ordered by the Chair.

***I take strong objection. Ask him to sit down. I am not yielding. Unless he has raised a point of order I am not going to sit. I take strong objection. This man has no business to interfere. Who is this man to interfere. Let him sit.

CHAIRMAN:- Continue your speech.

SRI K. ROSAIAH:- I am seeking your permission.

CHAIRMAN:- I have already said. Continue your speech.

SRI K. VIDYADHARA RAO:- I am not going to yield to such threats. Sir, if it is a point of order, I will sit.

CHAIRMAN:- (Pointing to Sri K. Rosaiah) Please take your seat.

SRI K. ROSAIAH:- He has mentioned about me. I will try to clarify. That too, if you permit me.

SRI K. VIDYADHARA RAO:- Let him give a notice. He can come up under Rule 284.

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి. వేగపడుతున్నారు. ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య:- తెల్లుగుదేశం ప్రభుత్వం ఛిన్నాభిన్నం చేసిందని అన్నారని చెప్పారు. వీరేం చేశారో చెప్పండి అన్నారు మేము చేసిందేమీ లేదు. అరచేతిలో వైకుంఠం చూపలేదు. గత ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ చేత ఒక్కక్షణం పాటు కూడా హాద్దు దాటి వాడుకున్నారు, ఫైనాన్షియల్ ఇన్‌డిసిప్లిన్ ఉంది అని అనిపించుకోలేదు. ఆ మాటకు అస్కారం లేకుండా నడిపించగలిగాము. అంతకంటే ఘనత ఏమి కావాలి?

***Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆర్థిక ప్రణాళికలలో కోత. ఎక్కడ చూసినా నిలిపివేత. ఎక్కడ ఖర్చు చేశారని, రిజర్వ్ బ్యాంక్ చేత అనిపింపుకోడానికి? ఇక్కడ ఒక్క ముఖ్యమైన విషయం గమనించాలి.

ఛైర్మన్:- దయచేసి సబ్జక్ట్‌కు రండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. తోటి శాసన సభ్యుడు మిమ్మల్నిసి పర్మిషన్ అడుగుతున్నప్పుడు - తోటి శాసన సభ్యుడు, మీరూ మాట్లాడవచ్చును. Sri Vidyadhara Rao pointing Sri Rosaiah said: 'No business'. 'This man should sit' 'Who is this man' 'He must sit' అని అన్నారు. అపాలజీ చెప్పాలి.

SRI K. VIDYADHARA RAO:- I have addressed the Chair.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- దానికి ఆయన క్షమాపణ చెప్పాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయనకు అర్థం కాలేదు లెండి.

CHAIRMAN:- I would like to say that if it is said it is wrong. Please continue your speech. I request all the Members to maintain the dignity.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈనాడు ఈ రాష్ట్రంలో 1990-91 సంవత్సరంలో ఏవిధంగా రాష్ట్రం చావు దెబ్బ తిందో నేను చెప్పక్కర లేదు. దేశానికి తెలుసు. అటువంటి తరుణంలో కూడా అనాటి ముఖ్యమంత్రిగారు పరిపాలనకు ఇవ్వవలసిన సమయం ఇతర రాష్ట్రాలలో గడిపారే? ఈ రాష్ట్రంలో పరిపాలన గురించి గోడు పట్టించుకున్న నాథుడు అంటూ ఉన్నారా అని అడుగుతున్నాను. మా నాయకుడు, ఆ నాటి ముఖ్యమంత్రిగారయిన శ్రీ ఎన్.టి. రామారావు అనాడు చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం, తెలుగుజాతి యొక్క ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీ దర్బారుకు 'జీ హుజూర్' చేశారని అన్నారే? ఈ నాడు మళ్లీ మొదలు పెట్టారే? ముఖ్యమంత్రుల మార్పు మొదలయిందే? ఇదేమయినా....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అయామ్ ఆన్ ఏ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఇప్పుడు ఇనీషియేషన్ ఆఫ్ డిబేట్ కాని, మ. లేకపోతే గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే టప్పుడు లీడర్ ఆఫ్ అపోజీషన్ కాని డెప్యూటీ లీడర్ ఆఫ్ అపోజీషన్ కానే మాట్లాడడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. దానికి మాకేమి అభ్యంతరం లేదు. We don't mind for it, but there is a method and manner in speaking. The rules also contemplate that. Suppose if he would like to make an allegation against any member, well within the right of the Hon'ble Members, defenitely, he can make it. Nobody is going to stand in the way. Here, the Hon'ble Member, while speaking has caste some aspersions and made some allegations. That should not go into records. Sir, either he must withdraw or you please expunge them from the records. 12.50

CHAIRMAN:- Yes - it would be expunged from the records.

SRI D.K. SAMARASIMHA REDDY:- No Sir, "it would not be" is not the question.

SRI K. VIDHADHARA RAO:- Sir, what did I say?

SRI D.K. SAMARASIMHA REDDY:- Sir, why should I repeat it? Because he cast aspersions against one of the other Members. What, he said was - Sir, do you want to repeat it? I don't want to repeat it.

(Interruptions)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సర్. ఆయన ఏమన్నారు? వారు నోళ్లు తాగుతున్నారు కొంచెం తెరపు ఇవ్వాలనీ ఒక గుక్క నీళ్లు తాగనిద్దాం అని చెబితే-మేము *** అని వారిని మాపించి అన్నారు. That should not go into the

***Expunged as ordered by the Chair.

Records. That is one thing which should be expunged from the Records. If he has got any specific allegation let him come forward with an allegation well within his right. He is going to reply for that. నెంబర్ టు· ఇంకొకటి ఏమన్నారు· He said: *** That should also be expunged from the records. He has no right to make such an allegation as per his whims and fancies. If he has any personal issue, let him come forward with application. Let us face it before the House but this is not the way, any one, to initiate the debate. Can I take it that the Panel Chairman or the Hon'ble Speaker was expunged it Sir.

CHAIRMAN:- Yes - definitely it will be expunged. If it is that- రెండూ మీరు పొరపాటు చేసినట్లయితే, మాట్లాడిన మాటలు ఏమయినా రికార్డులోకి వచ్చినట్లయితే రెండిటికి రెండూ తొలగించబడతాయి·I request Mr. Vidyadhara Rao to continue his speech. I don't like to hear anybody in this connection also.

శ్రీ కె· విద్యాధరరావు:- అది కాదు అధ్యక్షా, What is expunged?

ఛైర్మన్:- రెండిటికి రెండూ మీరు అన్న మాటలు రికార్డులోకి వచ్చినట్లుగా ఉంటే, రికార్డులోకి వస్తే వాటిని ఎక్స్‌పంజ్ చేయడం జరుగుతుంది·

SRI K. VIDYADHARA RAO:- What is expunged Sir, I am not yielding - What is expunged Sir:- The rules clear say.

(Interruptions)

CHAIRMAN:- I could not hear everything also - I would like Mr. Vidyadhara Rao to

---

***Expunged as ordered by the Chair.

continue his speech and I would like to look into the matter. There is no objection, please continue your speech.

SRI K. VIDYADHARA RAO:- Sir, what is expunged from the records?

ఛైర్మన్:- మీరు అన్న మాటలు. If it is said, that should be expunged.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను మంచి నీళ్ళ తాగినట్లుగా వాళ్ళు చెప్పినది రికార్డులోకి పోతుంది.

SRI P. ASHOK GAJAPATHI RAJU:- Sir, what he said and what should be expunged.

(Sri K. Vidyadhara Rao and Sri P. Ashok Gajapathi Raju were on their legs)

ఛైర్మన్:- ఆ రెండూ ఉన్నట్లుగా ఉంటే ఎక్స్‌పంజ్ చేయబడుతుంది అని చెప్పాను. వాళ్ళను ఏమన్నా అంటే - ఇఫ్ ఇటీజ్ అన్‌పార్లమెంటరీ - మీరు అన్న మాట ఒక సభ్యుడిని అమాంతంగా ఇక్కడ అంటూ ఉండే పొరపాటు జరుగుతుంది. అది రికార్డులోకి వచ్చినట్లయితే ఎక్స్‌పంజ్ చేయబడుతుంది అని చెప్పాను. I have given by rulinng. Mr. Vidyadhara Rao, you continue yourspeech please.

SRI P. ASHOK GAJAPATHI RAJU:- Sir, why should it be removed?

("What is unparliamentary" - shouts)

ఛైర్మన్:- విద్యాధరరావు గారూ నేను అప్పుడే చెప్పాను. రికార్డులు, చూసి రెండూ ఉండి ఉంటే ఎక్స్‌పంజ్ చేయబడతాయి అని చెప్పాను. ప్లీజ్ కంటిన్యూ యువర్ స్పీచ్.

(Interruptions)

CHAIRMAN:- Mr. Ashok Gajapathi Raju, please maintain the dignity of the House. I request the Member to take their seat. I will

look into it. Please continue your speech Mr. Vidyadhara Rao.

SRI K. VIDYADHARA RAO:- Sir, everybody knows in this House - as to who was responsible.... మేము అనలేదు.

- SRI P. ASHOK GAJAPATHI RAJU:- Sir, Point of order.

CHAIRMAN:- Yes - What is it?

SRI P. ASHOK GAJAPATHI RAJU:- Sir, if anything has been removed or sought to be removed from the records of the House, they have either to be announced. Any wording of abuse, or something with gross violation of the Rules of the Constitution - (they should be announced). There is nothing here Sir. Tomorrow I may say that "this Government is going to give an impression that it is corrupt" and for that - if the Hon'ble Speakers says that "Mr. Ashok Gajapathi Raju says that the Government will have such an impression and therefore it is removed from the records".... We are also following the debate Sir.

CHAIRMAN:- Let Vidyadhara Rao continue his speech. If there is unparliamentary ఏంది ఉంటే ఎక్స్‌పంజ్ చేయబడుతుందీ, తీసి వేయబడుతుంది అని చెప్పాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- ఏమి తీసి వేస్తున్నారు?

ఛైర్మన్:- అన్‌పార్లమెంటరీ అని కాదు....

SRI P. ASHOK GAJAPATHI RAJU:- Sir, we are also following the debates. Let him look into it. My good friend, Mr. M.V. Mysoora Reddy made certain statement. We have not asked them to be expunged from the Records.

(Interruptions)

CHAIRMAN:- It will add to your dignity please. Mr. Vidyadhara Rao, you continue.

(Interruptions)

Unless otherwise there is a Point of Order - I will not give any chance. Let him continue. Don't obstruct him. All of you, please resume your seats.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఒక విషయం మనవి చేస్తాను. ఈ రాష్ట్రానికి ఆనాటి ముఖ్యమంత్రి మారారు: ఈనాడు కొత్త ముఖ్యమంత్రి వచ్చారు. మీరు వచ్చారు కదా, ఈ రాష్ట్రానికి అన్ని హక్కులతో చక్కగా క్యాబినెట్ ఏర్పాటు చేసుకుని పరిపాలిస్తారని ఆశిస్తే మళ్లీ మొదలయింది. Even this Chief Minister - roughly, one fourth of his time-is being spent outside the State. Even to this date, the unfortunate situation is - even after three months ....

CHAIRMAN:- Please hear me for a second.

(Many Hon'ble members from both sides were on their legs)

No please - do you want to disturb the House like this? Please resume your seats. It is not fair all the Members to rise.

SRI B. JANARDHAN:- Chairman, Sir....

CHAIRMAN:- Mr. Janardhan, please resume your seat. I don't like to hear all these distirbances.

శ్రీ కె. బాపిరాజు (క్రైకలూరు):- స్పీకర్ సర్. తమతోటి చాలా అనుభవం ఉంది నాకు. నేను ప్రత్యేకంగా ఎందుకు అడుగుతున్నానంటే because, regarding the discussion and on the happenings, your ruling, whatever you have given, categorically it is

very clear. It is very clear. మామూలుగా చదువుకున్న వాళ్లకు అర్థం అయ్యేట్లు చాలా చక్కగా చెప్పగలిగారు. దాని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. నేను ఒక సభ్యుడిగా ఉన్నాను, నాకూ అందరితో సమానంగా అధికారం ఉంది కాబట్టి అందరితోబాటు కష్ట సుఖాలు చెప్పుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి I am equally interested like any of the Deputy Leader of the House or any of the Chief Minister in this House. నా యొక్క కోరిక ఏమంటే 4,5 సంవత్సరాలుగా ఈక్వల్‌గా, ఇంకా ఎక్కువ సీనియర్‌ని కాబట్టి నాకు మాట్లాడే చనువు ఉంది గౌరవం కూడా సంపూర్ణంగా ఉంది. రెండు మాటలు చెబుతాను. ఏ ఒక్కరినీ కించపరచాలనే స్వార్థ బుద్ధితో లేకుండా నిస్వార్థంగా చెప్పాలనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాను. వారిని ఏదయినా చెప్పనివ్వండి– ఇండివిడ్యువల్‌గా ఇది ఒక ముఖ్యమంత్రి పాలసీ అని కాకుండా – ఇది మనకు చక్కటి అవకాశం. ఎంతో మందికి ప్రజా ప్రతినిధులు కావాలనీ, దేశానికి సేవ చేయాలనీ కోరిక ఉన్నప్పటికీ ఈ రాష్ట్రం కొద్దిమందికే అవకాశం ఇచ్చింది. కాబట్టి ఆ కొద్ది మంది కొంచెం మంచి పనులు...

(Interruptions)

Sri K. Bapi Raju:- I am requesting all the Members to hear me..

Chairman:- I will not allow you, Mr. Janardhan, now. I will give you later - please resume your seat. I don't like to hear these kinds of distrubances please.

శ్రీ కె. బాపిరాజు:- దయచేసి నేను కోరుకునేది ఏమీ లేదు. వాళ్లు చదువుకున్న వాళ్లు కన్‌స్ట్రక్టివ్‌గా చక్కటి సలహాలు ఇస్తే – మా రూలింగు పార్టీ అన్నీ న్యాయం చేస్తుంది అన్న గర్వం లేదు. ఈ ముఖ్యమంత్రికి అసలే లేదను కుంటా – దయచేసి కన్‌స్ట్రక్టివ్‌గా సలహాలు ఇవ్వండి. మేము ఉపసంహరించు కోవడానికి సిద్ధంగా ఉన్నాము. కేవలం అపోజిషన్ పార్టీ క్రిటిసైజ్ చేయాలి అని కాదు. ఏదయినా సరే రూలింగు పార్టీ కానీ, సి.ఎం. గారు కానీ చెప్పిన దాని కల్లా తందాన తాన చెప్పే పరిస్థితి లేదు. ఆ అవసరం మాకు లేదు. దయ ఉంచి ఈ అగస్టు హౌసుకి చక్కటి అపోజిషన్ లీడర్స్ ఉన్నారు. మంచి శాసన సభ్యులూ, చదువుకున్న వాళ్లూ ఉన్నారు. దయచేసి ఈ హౌసుకి మంచి కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్

తప్ప, చిన్న చిన్న మాటలతో వాతావరణాన్ని పాడు చేయవద్దని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

SRI K. VIDYADHARA RAO:- Sir, I have mentioned certain things. If there is anything wrong in that - that would be openly pointed out in the report. I said the Ex-Chief Minister was out of the State for half of his tenure. Even this Chief Minister is continuing the same. Is there anything wrong in it Sir? We can prove it with the facts. Even now we find the Hon'ble Chief Minister looking forward to Delhi to form his Cabinet. That itself is creating a void in the Administration. To-day we see a number of portfolios entrusted with the Chief Minister. He is over burdened. Therefore the justice is not being done to the state.

CHAIRMAN:- You come to the topic please.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ముఖ్యంగా గత ప్రభుత్వం ఏమి సాధించినా, సాధించకపోయినా ఒక గొప్ప విషయం సాధించాము. భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనిది, సాధించలేనిది, ఏ ముఖ్యమంత్రి చేయలేనిది మా ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నా రెడ్డి గారు రు. 713 కోట్ల రుణంగా స్నేక్లాన్ వల్ల వచ్చిన దానికి రీకన్స్ట్రక్షన్ ప్రోగ్రామ్స్‌కు సాధించామని పెద్ద పెద్ద పలుకులు పలికారు. నేను ఒకటి స్పష్టంగా అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని. కేంద్ర ప్రభుత్వం సహకారం ఏ మాత్రం లేకుండా మీ అంతట మీరే గాలిలోకి వెళ్ళి తీసుకు వచ్చారా అని అడుగుతున్నాను. Is it not with the permission and with the support of the Central Government - that you have done it. ఎక్కడయినా నామ మాత్రంగా ప్రస్తావించారా? ఈ రు. 713 కోట్లు తీసుకు వచ్చినందుకు మేము ఎంతో సంతోషించాము. ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందో, జరిగిన నష్టానికి నివారణ జరుగుతుందో అని ఆశించాము. But what have you done? కంప్లీట్‌గా ఈ రు. 713 కోట్లు ఏదయితే తీసుకు వచ్చారో దానిని ఉపయోగించే విధానం. 1.00 మ.

సాంతం బంగిల్ చేసారని నేను అడుగుతున్నాను. ప్రజా స్వామ్యంలో ఏమాత్రమయినా విశ్వాసం ఉంగా? శాసన సభ్యుల పట్ల ఏమాత్రమయినా గౌరవం ఉందా? ఈ రు. 713 కోట్ల ఖర్చు పెట్టే విధానంలో శాసన సభ్యుల యొక్క ప్రతిపాదనలు తీసుకుని సంప్రదింపులు చేసి ఉంటే ఈనాడు ఈ ఇబ్బంది వచ్చేదా? మీరు చేసిన ప్రియారిటీస్ ఏమిటి? ముర్రుగు కాలువల మరమత్తు – ఈ మరమ్మత్తులు క్రింది నుంచి పైకి త్రివ్వు తారు కానీ పైనించీ క్రిందికి త్రివ్వడం ఎక్కడా వీన లేదు. కేవలం బ్యూరోక్రసీ అని చెబితే మనం తలూపడమేనా? ఉదాహరణకు ముర్రుగు కాలువల మరమ్మత్తుకు తూర్పు గోదావరి జిల్లాకు రు. 7 కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లాకు రు. 2 కోట్లు మీరు ఇచ్చారు. ఏరియా వైజ్ తీసుకున్నా, ఆయకట్ వైజ్ తీసుకున్నా, కాలువల లెంగ్త్ వైజ్ తీసుకున్నా ఏ విధంగాను సరిపోదు. పశ్చిమ గోదావరి జిల్లాలో కొవ్వాడ కాలువ నుంచీ, రామిలేరు, బుడమేరు, తమ్మిలేరు, గండలేరు, ఎర్రకాలువ కూడా మొత్తం వెళ్ళి కొల్లేరులో పడుతుంది. ఆ కొల్లేరు నుంచి ముర్రుగు నీరు బయటకుపోవడానికి ఎక్స్‌పర్ట్ కమిటీ రెండవ ఔట్‌లుక్ కావాలని నిర్ణయించారు. అదే విధంగా ప్రపంచ బ్యాంకు నుంచీ ఎక్స్‌పర్ట్‌లు వచ్చి మీరు ఏవయితే ప్రపోజల్స్ ఇచ్చారో అవన్నీ కూడా వారు స్పష్టంగా తిరిగి వారు పరిశీలించి ఆమోదం ఇచ్చారు. రెండవ ఔట్‌లెట్ కావాలి లేకపోతే ముర్రుగు నీరు బయటకు పోదూ, పైగా ముర్రుగు నీరు కొల్లేరు బేసిన్‌లో పడితే లక్షలాది ఎకరాలు మళ్ళీ సబ్‌మర్షన్ అవుతుందీ, దెబ్బ తింటుందీ అని చెబితే కేవలం ఒక వ్యక్తి అధికారం కోసం – మీలో మీకు ప్రతిపక్షం వస్తే అప్పటి ముఖ్యమంత్రి పదవి పోతుందనే భయాందోళనలతో – శాసన సభ్యుల బలం కోసం ఒక వ్యక్తి అడ్డం పడితే దానిని పక్కన పెట్టారు. రెండవ పేరలల్ కట్ ఏదయితే ప్రపంచ బ్యాంకు ఇంజనీర్లు ఆమోదం ఇచ్చారో, రు. 9 కోట్లతో త్రివ్వాలని చెప్పారో దానిని పక్కన పెట్టారు. ఇది వాస్తవం కాదా? ఇది మీకు న్యాయమా? మీరు ప్రపంచ బ్యాంకు నిధులు తీసుకు వచ్చి ముర్రుగు కాలువ మరమత్తులు చేస్తారు. మళ్ళీ మీకు సబ్‌మర్షన్ పెరుగుతుంది. సిల్టప్ అయ్యి మొత్తం బ్రీచ్ ఏర్పడి సర్వనాశనం కాదా? ఏ రకంగా ఉపయోగపడుతుంది? చచ్చి పోయి ఎక్కడ ఉన్నారో కానీ కీర్తిశేషులు మాగంటి రవీంద్రనాథ్ చౌదరి గారు మా పశ్చిమ గోదావరి జిల్లా ప్లానింగ్ బోర్డులో అప్పుడు స్పష్టంగా చెప్పారు. అయ్యా రెండవ పంట మాని వేయమని చెప్పడం న్యాయం కాదు. మీరు మార్చి లోపల పనులు మొదలు పెట్టలేరు. ఇప్పటికే నాలుగు సంవత్సరాల నుంచీ పంట దెబ్బ తిని ఉంది అని ఆయన మాతోబాటు ఏకీభవించారు. ప్రభుత్వానికి సూచనలు చేసాము. రెండవ పంట

మానేయడం చాలా అన్యాయమని చెప్పాము. మేరు టెండర్లు ఫైనలైజ్ చేయలేరు ఫిబ్రవరి నెలాఖరుకు రెండవ పెటింగ్ అయిపోతుందే, రెండవ పంట పూర్తిగా పండించుకుంటారు అని కూడా చెప్పాము. మొదటి పంట సర్వనాశనం అయిందీ టుంబ్లో వెదర్స్ వల్ల – రైతులు వీపరీతంగా నష్ట పోయి ఉన్నారు అని చెబితే ఫిభ్రవరిలో మేము పనులు మొదలు పెడతాము ఏమయినా సరే పంట వేయడానికి వీలు లేదని అన్నారు. దాదాపు 3 లక్షల ఎకరాలు మీరు రెండవ పంట వేసుకోకుండా ఆపేసారు. ఇంతవరకూ టెండర్లు కూడా ఫైనలైజ్ చేయలేదు. ఇది వాస్తవం కాదా? 3 లక్షల ఎకరాలలో పంట నష్టపడింది అంటే ఎన్ని కుటుంబాలు దెబ్బ తిన్నాయి; ఎన్ని కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి నష్టం అయింది అంటే దీనికి పైన నైతిక బాధ్యత ప్రభుత్వానికి లేదా? మన రాష్ట్రానికి మీరు అదీకారం లోకి వచ్చినప్పుడు చక్కగా పంట పండి ఉంది. విదేశీ సహకారం భారీ ఎత్తున – ఇంటర్నేషనల్ ఫండింగ్ ఏజెన్సీ సహకారం ఈ రాష్ట్రానికి మెట్యూరయి వచ్చింది. ఇన్ని కోట్ల రూపాయలు ఇంటర్నేషనల్ ఫండింగ్ ఏజెన్సీ నుంచి వచ్చినప్పుడు శ్రీశైలం, శ్రీరాంసాగర్ రైట్ బ్యాంచ్ కెనాల్, సైకోజన్ రీకనస్ట్రక్షన్ ప్రోగ్రామ్స్, అదే విధంగా ఆర్ అండ్ బి రోడ్ ఫ్రాదరాబాద్ టు రామగుండం వయా కరీంనగర్ వేయడానికి రు.75 కోట్లు ఏషియన్ బ్యాంక్ ద్వారా వచ్చింది. తమకు కూడా తెలుసు. అదేవిధంగా ముద్దనూరు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ యుకె ఎయిడ్ అర్బన్ స్లమ్ డెవలప్‌మెంట్ క్రింద ఫ్రాదరాబాదు, విజయవాడ, వైజాగ్‌కు వచ్చింది. ఇటువంటివి కొట్లాది రూపాయలు వచ్చింది. కానీ ఈనాడు రాష్ట్రం యొక్క క్రెడిటబిలిటీ ఏ పరిస్థితిలో ఉంది అన్నది ఒకసారి గమనించండి.. మీరు సవినయంగా సద్వినియోగం చేసుకోగలిగారా? విదేశీ సహకారం మన రాష్ట్రానికి వస్తే. రెండవ సారి జోలీ పట్టుకు వెళ్ళినా భే షో అనే దుస్థితి కలుగజేసారు. మీయొక్క అసమర్థత వల్లా, మీరు అవలంభించే పదవివల్లా, తప్పుడు విధానం వల్ల అనాలా అన్నది నాకు అవగాహన అవడం లేదు. మిత్రులు కొంతమంది చెప్పారు. ప్రపంచ బ్యాంకు సహకారం వస్తే శ్రీశైలం కుడి కాలువ శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు టి.డి.పి. ఒక రూపాయి ఖర్చు పెట్టలేదని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చారు. నేను కూడా అడుతున్నాను. మీరు సెకండ్ ఫేజ్ టువర్డ్స్ 8 ప్యాకేజెస్‌కు టెండర్లు సెటిల్ చేయలేక లెన్ని నెలల నుంచీ మీరు క్రిందా మీదా అవుతునరు? చివరకు మీరు చేసింది ఏమిటి? మీరు ఎంత అవనీతి అవలంభించారు? రు. 1.48 కోట్లకు సంబంధించిన పనులు 8 ప్యాకేజెస్‌కు కేవలం ఏడు మందిని పిలి క్వాలిఫై చేసారు. ఏడుగురిలో ఇద్దరిని అర్హత లేని వారిని ప్రతి పక్షాల వారు మీ దృష్టికి తెస్తే విచారించి ఫేక్ సర్టిఫికేట్స్ ఇచ్చారు. వారిని పిలి క్వాలిపికేషన్

నుంచి తప్పించారు కాని ఇంకేమీ చర్య తీసుకోలేదు. ఈ ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ స్టాండర్డ్స్ ఎవాల్యుయేట్ చేసేటప్పుడు ఇంజనీర్లు కుమ్మక్కై లోపం చేసారు. ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ ఎవాల్యుయేట్ చేసినప్పుడు తప్పు జరిగింది. మీరు దానిని అంగీకరించి ఆనాడు మీరు ఇద్దరు కంట్రాక్టర్లను తప్పించారు. ఆ ఇంజనీర్ల మీద మీరు తీసుకున్న చర్య ఏమిటి? ఆ రాష్ట్రం యొక్క రెస్పాన్సిబిలిటీ వాళ్ళు చేసిన లోపం వల్ల దెబ్బ తింది. వారు తీసుకున్న అవినీతి కార్యక్రమాల్లో మీరేం చేసారు? అదీ కాకుండా అయ్యా ప్రీ క్వాలిఫికేషన్ వరల్డ్ బ్యాంక్ స్టాండర్డ్స్‌లో ఒక కండిషన్ ఉంది. "The bid tender of the Contractor should be more than the work" అని క్లియర్‌గా ఉంది. ఇవ్వాళ మీరు ఏదయితే అయిదుగురిని చివరకు ఫైనలైజ్ చేసారో వారిలో ఇద్దరు సిస్టర్ కన్సర్న్స్. ఇద్దరు సిస్టర్ కన్సర్న్స్ అయితే ఒకళ్ళ మీద ఒకళ్ళకు పోటీ ఏ రకంగా జరుగుతుంది? అయిదుగురి యొక్క bid capacity is less than the total amount- that was tendered. రు. 148 కోట్ల కంటే కూడా వాళ్ళ యొక్క బిడ్ కెపాసిటీ తక్కువ. ఇటువంటి దశలో ఈ అయిదుగురికి ఈ టెండర్స్ ఇస్తూ చేసి వాళ్ళ బ్లాక్‌మెయిల్‌కి సరెండరవుతున్నారూ అంటే ఏమిటి? నేను ఈ విషయం పత్రికలలోఇచ్చినందుకు అందులో ఒక కంట్రాక్టరు నాకు ఒక లీగల్ నోటీసు కూడా పంపించారు. మీరు చేసిన ఆరోపణ మళ్ళీ ప్రెస్‌లో కరక్టు చేసుకోకపోతే మేము defamation వ్యవహారం తీసుకురావలసి ఉంటుంది అన్నారు. ఎందుకంటే ఇక్కడ ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు కాబట్టి ఈ ఆరోపణ కూడా తెలియజేయవలసిన అవసరం ఉంది. ఇందులో ప్రసాద్ ఇంజనీరింగ్ అండ్ కంపెనీ మరియు న్యూ అన్నపూర్ణ రెండూ సిస్టర్ కన్సర్న్స్. వీళ్ళిద్దరూ కలిపి వాడపల్లి వద్ద కృష్ణానదిపైన ఒక వంతెన కడుతున్నారు. అయిదు సంవత్సరాల నుంచీ అది పూర్తి కాలేదు. సగం పని కూడా కాలేదు. దానిని ఆయన అంగీకరిస్తున్నాడు కాని నా లోపం కాదూ ఇంజనీర్ల లోపం, డిజైన్ లోపం అన్నారు. ఇంజనీర్ల లోపం అయితే వారి చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఈ రు. 148 కోట్ల బిడ్ కెపాసిటీ లేని కంట్రాక్టర్లకు కేవలం అయిదుగురు వ్యక్తులకు 8 ప్యాకేజెస్‌కు మీరు టెండర్లు ఇస్తే మీమీద ఆరోపణ రాదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఈ ఆరోపణ మీమీద రాకూడదూ అంటే మీ నిజాయితీలు రుజువు చేసుకోవాలంటే ఈ టెండర్లను క్యాన్సిల్‌చేయండి. రీ క్వాలిఫై చేయండి ఈ ప్రీ క్వాలిఫికేషన్‌లో స్పష్టంగా అవినీతికి పాల్పడినట్లు నా వద్ద పూర్తి సమాచారం ఉంది. దినికి ప్రిసిడెంటు ఉంది. ఈనాడు ముఖ్యమంత్రి కెనాల్. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు నర్మదా మీద ఈ ప్రీ క్వాలిఫికేషన్‌టెండర్లు ప్రపంచ బ్యాంకు సహకారంతో వచ్చింది

కూడా మీరు ఎస్టిమేట్స్ తప్పు చేశారు. పోస్ట్ క్వాలిఫికేషన్ అప్పుడు రఫ్ ఎస్టిమేట్స్ తయారు చేసారు. ఇంజనీర్లు కుమ్మక్కయ్యారు. అధ్యక్షా పోస్ట్ క్వాలిఫికేషన్ ముందు టెండర్లు వాటి వ్యాల్యూ ఎస్టిమేట్ తక్కువ చూపించారు. తక్కువ టెండర్లు రీ ఎస్టిమేట్ చేసి కెపాసిటీ కంటే ఎక్కువ చూపించారు. అందుచేత దయచేసి తమద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే రాష్ట్రం రెస్పాన్సిబిలిటీని ఇంటర్నేషనల్ ఫండింగ్ ఏజెన్సీస్ వద్ద నమ్మకాన్ని, విలువ దెబ్బతినకుండా ఉండేటట్లు రీ టెండరింగ్ చేయాలని కోరుతున్నాను. ఇకపోతే 713 కోట్ల రూపాయల కోసం ఆర్ అండ్ బి వారు అవినీతికి పాల్పడ్డారు. బ్రిడ్జ్ కన్సల్టింగ్ ఏజెన్సీస్ నెల్లూరు నుండి కృష్ణా వరకే 11 వందలు ఉంది. ఇప్పుడు కన్సల్టెన్సీస్ సర్వీసెస్ ఫర్ సర్వే అండ్ డిజైన్స్ ఆఫ్ బ్రిడ్జెస్ ఇన్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ దీనికి టెండర్లు పిలిచారు, కన్సల్టింగ్ డిజైన్ కోసం. వాడపల్లి దగ్గర లోపం జరిగింది, డిజైన్ తప్పు అని కట్టలేకపోయామన్నారు., ఇక్కడ టెండర్ పిలిచి కన్సల్టింగ్ ఏజెన్సీస్‌కి చివరకు ఎక్కువ ఇవాల్యుయేట్ చేసి నాలుగు కంపెనీలను ఫైనలైజ్ చేశారు. 1. పి.ఆర్.రాజ్. అండ్ సన్స్, హైదరాబాదు. 2. కిరోస్కర్, పూనా. 3. స్టూప్ కంపెనీ, బొంబే. 4. రైట్స్, న్యూ ఢిల్లీ. మనరాష్ట్రంలోని ఒక ఇంజనీరింగ్ సంస్థవారు 58 లక్షలకు కోట్ చేస్తే, వారిపట్ల ఇందులో ఎవరికో బొందవ్యం ఉండడంచేత

(అంతరాయం)

అయితే స్టూప్ అండ్ కంపెనీ ఒక కోటి 37 లక్షలు కోట్ చేస్తే దానిని కాదని ఒక కోటి 11 లక్షల రూపాయలకు సెటిల్ చేసి, నెగోషియేట్ చేసి, టెండర్ ఫైనలైజ్ చేయడానికి సిద్ధంగా వున్నారు. ముఖ్యమంత్రిగారు దయచేసి ఎవరికైతే రూల్‌ప్రకారం యిచ్చే అవకాశం ఉందో వారికి యివ్వాలని అడుగుతున్నాను. దురదృష్టం ఏమిటంటే మన ఇంజనీరింగ్ విధానం, ఎవరైతే సబ్-కంట్రాక్ట్ చేస్తారో వారిని పోస్ట్ క్వాలిఫై చేశారు. శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్స్‌కు శ్రీనివాస కనస్ట్రక్షన్స్ అని చెప్పి హైగ్రెసివ్ కనస్ట్రక్షన్స్‌కు యిప్పుడు సబ్-కంట్రాక్ట్ డిజైన్ పోస్ట్ క్వాలిఫై చేశారు. మైనే తల్లినే కాదన్ని పిలల్లకాలువ చేసేవారిని రాజును చేయడం, దీనితో ప్రభుత్వం నీతి, నిజాయితీ అర్థం అవతుంది.

అగ్రికల్చర్ ఎక్విప్డ్ సర్వీస్ తెస్తే 130 లక్షల టన్నులు పెరుగుతుంది. 128 టన్నులు పీక్ చేస్తామని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. 130 లక్షలు కాదు, ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ కాగలదని చెబుతున్నారు మన రాష్ట్రంలో

ఈనాడు వ్యవసాయం మొత్తం నిర్లక్ష్యం చేయబడింది. దీనికి నిదర్శనం ఏమిటంటే ఈనాడు మన రాష్ట్రంలో వరిపంటకు "తుంగ్రో వైరస్" అనేది వ్యాపించింది. అసలు ఇప్పటికే 7 లక్షల పంట దెబ్బతింది. ఈ వైరస్‌కు మీరు రీసెర్చి చేసి దీని నివారణకు ఏ పురుగుమందు కొడితే నివారణ అవుతందో మీరు రైతులకు చెప్పగలిగారా అన్నీ అడుగుతున్నాను. రెండోపంట తగ్గిపోయింది అని అంటే సిజనలు కండిషన్ అని అన్నారు. ఇంతవరకు రీసెర్చి చేసి చెప్ప లేకపోయారు. ఈ తెగులు వల్ల రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల పంట దెబ్బతింది. పల్సెస్ వైరస్ పది లక్షల ఎకరాలలో పంట దెబ్బతింది. బ్లాక్‌గ్రామ్ 4.2 లక్షలు హెక్టార్లలో గ్రీన్‌గ్రామ్ .21 హెక్టార్లలో ఈ బ్లాక్‌గ్రామ్ ఎల్.పి.జి. 402 ప్లాట్లిడ్ విత్తనం ఉంది. ఈ ఎల్.పి.జి 402 విత్తనం లీఫ్ స్పాట్, పౌడ్రి మిల్డ్యూ" అనే ఈ డిసీజెస్ డిసెంబర్, జనవరిలో వర్షం లేకపోవడం వలన వచ్చింది. దీనివలన పంట సాంతం దెబ్బతిన్నది. ఈ మూడు వ్యాధులకు మన రాష్ట్రప్రభుత్వం ఏమి రీసెర్చిచేసి ఏమిటి సజెస్ట్ చేశారని అడుగుతున్నాను. దీనివలన 4 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది.

ఆయిల్ పామ్ గురించి చెప్పారు. మనరాష్ట్రం ఆయిల్ పామ్‌కు కేవలం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలిజీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కాకుండా మన రాష్ట్రంలో డి.ఆర్.డి.ఎ ద్వారా దీనిని ప్రోత్సహించడం జరిగింది. రైతులు పశ్చిమ గోదావరి జిల్లాలో స్టార్ట్ చేశారు. 450-500 ఎకరాల వరకు దీనిని వేయడం జరిగింది. ఈనాడు డి.బి.బి. ద్వారా వేసినదానికి 11 వేల రూపాయల హెక్టారుకు సబ్సిడీ యిస్తారన్నారు. అదే డి.ఆర్.డి.ఎ. ముందు ప్రారంభించిన దానికి వారు ఒక్క రూపాయి కూడా సబ్సిడీ యివ్వడం లేదు. రైతులు చాలా నష్టపోతున్నారు. వారికి కూడా సబ్సిడీ యివ్వాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈనాడు ఆయల్ పామ్ యూనిట్స్ కడుతున్నారు ఆయల్ ఎగ్జిక్యూషన్ 24 గంటలలో మన గెలలు కోసిన వెంటనే ట్రీట్‌మెంట్ జరగకపోతే ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ తగ్గిపోతుంది. దానికి డి.బి.జి. 4 టన్నుల యూనిట్ కట్టారని తెలుసోంది. 450 వరకు ఉన్నదానికి 110 కెపాసిటీ కట్టాలని ప్రయత్నం జరుగుతోంది. 110 కెపాసిటీ టెక్నాలజీ హాండ్లిడ్ పర్సంట్ సౌండ్ వ్రాఫ్. దాని వలన నష్టం జరుగుతుందని రైతులు భయాందోళనకు గురౌతున్నారు. ఈ డి.ఆర్.డి.ఏ ద్వారా వేసిన రైతులకు ప్రొటెక్షన్ కలుగజేయాలని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాము.

హార్టికల్చర్ గురించి నా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుంది అని గవర్నరుగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్లు యిస్తున్నారు. వీటి డిసీజెస్ గురించి ఏమి పట్టించుకున్నారని అడుగుతున్నాను.

కొబ్బరి తోటలకు "తాటిపాక" "ముమ్మడివరం" అనే తెగుళ్లు 48 లక్షల చెట్లు సెంట్రల్ డెల్టా, శ్రీకాకుళం జిల్లాలలో దెబ్బ తిన్నాయి. 48 లక్షల చెట్లు చచ్చిపోతున్నాయి. అయితే కేవలం 9 లక్షల చెట్లు బ్రతికించగలిగారు. మిగిలినవి గాలికి వదిలి వేసింది ఈ ప్రభుత్వం, చివరకు మొసలి కన్నీళ్లు కార్చింది. కొబ్బరిచెట్టుకు 56 రూపాయలు కంపెన్సేషన్ యివ్వాలని ఆలోచించారు. 56 రూపాయలు అంటే ఏ మూలకు వస్తుందో ఆలోచించండి.

నేను ముఖ్యమంత్రి గారికి చెప్పేది ఏమిటంటే రైతుల మీద నిజంగా ప్రేమ, అభిమానం ఉంటే చెట్టుకు 56 రూపాయలు కాకుండా 500 రూపాయలు యివ్వండి. సన్నకారు, చిన్నకారు రైతులు 10 చెట్లు, 20 చెట్లు చేల గట్ల మీద వేసుకున్న వారికైనా యివ్వమని కోరుతున్నాను. పెద్ద రైతులకు యివ్వమని కోరడంలేదు.

మామిడితోటల గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. 600 కోట్ల రూపాయలు నష్టపోతుంది, తగు శ్రద్ధ అవసరం అన్నారు కానీ పంటకు పండు, పండుకు గదా రక్షణ అవసరం. పంటకు వచ్చే తెగుళ్ల గురించి ప్రభుత్వం పట్టించుకోవాలి. మా ఆందోళన గమనించి ఉపప్రధాని శ్రీద దేవీలాల్‌గారిదగ్గరకు మా జిల్లాలోని కొందరు ఎం.ఎల్.ఏ, ఎంపీలు వెళ్లి పంట దెబ్బ తీసిందని వారిని కోరితే కేంద్రప్రభుత్వం సహాయం అందిస్తూ ముఖ్యమంత్రి గారికి కూడా తెలియజేస్తామని వారు చెప్పారు. మామిడి తోటలకు తెగుళ్లు ఎస్తే దానికి కనీసం పేరుకూడా పెట్టాలని మన ప్రభుత్వానికి తెలియదంటే ఏమిటి? దానికి మంగుతెగులు, మంగుమామిడి తెగుళ్ల పేర్లను పెట్టడం జరిగింది.

మామిడికాయలో మామిడికాయ క్రింద బెజ్జంపెట్టి పురుగు లోపలకు తొలుచుకుంటూ వెళ్ళిపోతుంది. దీనిని "మ్యాంగో బోరర్" అంటున్నాము. దీనిని పరిశీలించి ఇంతవరకు నివారణ తెలుపలేకపోయారు. అదే విధంగా రైతుల సంక్షేమం ఏ విధంగా నిర్లక్ష్యం చేయబడిందనేది నేను చెప్పనక్కర లేదు. గవర్నరు గారి అడ్రసులో యింపుట్స్ అన్ని సకాలములో సప్లయి చేశామని చెప్పారు. నేను ఒకటి అడుగుతున్నాను. ఇంపుట్స్ అంటే ఏమిటి 1·20 మ·

అనే డిఫినేషన్ కూడ యీ ప్రభుత్వానికి తెలిసినట్లుగా లేదు. తొలకరి పంట రెండవ పంట సాంతం వర్షం వల్ల తడిచిపోయి విత్తనాలు అన్నీ పోయినవి. రైతులకు విత్తనాలు లేవు. సరైన విత్తనాలు కాస్టల్ జిల్లాలలో సప్లయి చేయమని అడిగాము. కనీసం పేదవర్గాల వారికి సబ్సిడి మీద యివ్వమని చెప్పాము. పేదవర్గాలకు సబ్సిడి యివ్వలేకపోయారు గదా కనీసం వారికి కావలసిన మంచి విత్తనాలను కూడ సరఫరా చేయలేని దుస్థితి యీ ప్రభుత్వానికి పట్టిందని మనవి చేస్తున్నాను. 8.31 కోట్ల యిసుకమేటలు తీయడానికి యిచ్చామన్నారు, అలాగే జిప్సమును సరఫరా చేయడానికి యిచ్చామన్నారు. మీ లెక్కలలో వుండవచ్చు. కాని మీ శాసన సభ్యుల ద్వారా మీ కార్యకర్తల ద్వారా తెలుసుకోండి. ఏ జిల్లాలలో అయితే మీరు యిచ్చామని చెప్పుకుంటున్నారో ఆ జిల్లాలలోని మండలాలలోకి వచ్చాయని వారు చెబితే If you are satisfied that is enough. Thank God. If the Chief Minister and the Ruling Party Members are happy that it was distributed properly, I have no objection. ఈనాడు తుఫాను సహాయ నిధి అన్నప్పుడు మన రాష్ట్రములో జరిగిన సంఘటనల గురించి చెప్పనక్కర లేదు. పత్రికల ద్వారా ప్రజలకు తేటతెల్లం అయిపోయింది. అదే 86-87లో గోదావరిలో వరదలు వచ్చినప్పుడు అంత భారీగా గోదావరి పొంగి వచ్చి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలోని డెల్టాను అంతా సర్వ నాశనం చేస్తే మూడు వారాలలోతిరిగి నీరు యివ్వ లేదా అని అడుగుతున్నాను. Ar we not refined the delta and irrigation system? అని అడుగుతున్నాను. అప్పుడు 24 కోట్ల రైతులకు సహాయం చేశాము – కేంద్ర ప్రభుత్వం కేవలం రెండు కోట్ల కెటాయిస్తే – వారు యిడికేషను యిస్తే – కేంద్ర ప్రభుత్వం యిచ్చిన గ్యాంటు-యన్-ఏడ్ సహాయముతో 24 కోట్ల ఖర్చు పెడితే పెద్ద పెద్ద స్వరాలతో ప్రభుత్వం నిధిలు అన్నింటిని డైవర్ట్ చేసిందని చెప్పారు. అంటే రైతులకు సహాయం చేస్తే డైవర్షనా? రాష్ట్ర నిధుల నుండి యిచ్చాము. ఇచ్చామని రుజువు అయింది. అయినా ఎవరికి యిచ్చారు? రైతులకు యిచ్చారు. ఎక్కడైనా ఒక గొడవ జరిగిందా దుర్వినియోగం జరిగింది అని. మీరు ఆనాడు ప్రతిపక్ష పొలిటికల్ పార్టీగా దీని గురించి ఎక్కడైనా గందరగోళం చేయగలిగారా? అంతా సవ్యంగా జరిగింది. ప్రతి ఎకరానికి 250 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈనాడు మీరు ఎకరానికి ఎంత యిచ్చారు? కనీసం విత్తనాలు యివ్వగలిగారా అని అడుగుతున్నాను. ఒక రైతుకు సహకార రుణాల విషయము – సహకార రుణాల విషయం గురించి మెన్సూరారెడ్డి గారు మాట్లాడుతూ చెప్పారు – మాకు కడుపు చేశారు, దీంపు కోలేక చస్తున్నాము అని – 160 కోట్ల అని – ఎవరో చెప్పారు

తీర్చలేక యిబ్బంది పడుతున్నామన్నారు, నేషనలైజ్డ్ బ్యాంక్స్ వారు యిచ్చారు, కోఆపరేటివ్ సెక్టారులో ఏమీ యివ్వలేదని – కోఆపరేటివ్ సెక్టారులో కూడ – అది సేట్ ఒన్డ్ సబ్జెక్ట్ – 50 పర్సంటు మేము సహాయం చేస్తాము, మిగతా 50 పర్సంటు మీరు పెట్టుకొని ఇవ్వమన్నారు. అది ఎంతవరకు అమలు అయింది? 160 కోట్లు అన్నారు. దయచేసి దాని డీటేల్స్ ముఖ్యమంత్రి గారి ద్వారా యిప్పించాలని అడుగుతున్నాను. అంతేగాకుండా 86 నుండి 90 వరకు రెండు పంటలు దెబ్బ తింటేనే దేనిని ఆనర్ చేస్తామని మొదటి ఎనౌన్స్మెంటు, తరువాత ఒక పంట పోయినా కూడ యిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. రైతును కాపాడవలసిన అవసరం వుంది. దురదృష్టం ఏమంటే, దాని స్టాండర్డ్స్ రెవిన్యూ లెక్కలలో అణావారి వాసి వుంటాయి. ఆరు అణాల పంట కంటె తక్కువ వాసి వుంటేనే పంట పోయినట్లు భావించుమన్నారు. కాని యిక్కడ ఒక విషయం వుంది. సాంతం పంట దెబ్బ తిని అన్ని చెరువులు తెగిపోయినా కూడ 12 అణాల పంట వుందని రికార్డ్ చేసిన సందర్భాలు వున్నాయి. దయచేసి ముఖ్యమంత్రిగారు గమనించాలి. మీ స్టాటిస్టికల్ రిపోర్ట్స్ ప్రకారము లేకపోతే మీ యింజనీరింగు డిపార్ట్మెంటు ప్రకారమ్ము గ్రామాలో ఇ ఒక్క చెరువు కూడ లేకండా అన్ని చెరువులు భారీ ఎత్తున తెగిపోతే, ఎక్కడైనా సరే – యీ కోఆపరేటివ్ రుణాలు మాఫ్ చేయవలసిన అవసరం ఉంది. దయచేసి వారి నిర్ణయం స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను.

ఇకపోతే సబ్సిడి రిబేట్ విషయం. ఏమి యిచ్చారన్నారు. గత ప్రభుత్వం 90 కోట్లు మాఫ్ చేసి సంగతి నాతో పాటు గత సభలో వున్న శాసన సభ్యులందరికి తెలుసు, నేను చెప్పనక్కర్లేదు. అయితే మావల్ల లోపాలు జరిగాయి, మీరు ఏదో ఉద్ధరిస్తారని గదా ప్రజలు మిమ్మలను అధికారములోకి తీసుకు వచ్చింది, అందరకని మీరు అది చేశారు, యిది చేశారు అని ఎత్తి చూపడంలో అర్థం లేదు. మమ్మలను కాదని ప్రజలు మిమ్మలను ఎన్నుకున్నారు. మీరు తీర్చి దిద్దండి. అంతేగాని సంవత్సరములోనే యింత కల్లోలం పుట్టిస్తారని ప్రజలు అనుకోలేదు. దివాకరరెడ్డి గారు కోఆపరేటివ్ మినిస్టరుగా వున్నప్పుడు స్పష్టంగా చెప్పారు. Interest rebate will be adjusted to farmers' loans అన్నారు. కాని యింతవరకు నామ మాత్రంగా కూడ చెప్పకుండా గత సంవత్సరానిది యిప్పటి వరకు ఎక్కడా ఎడ్జస్ట్ చేయలేదు. రైతులు అంటే యింత నిర్లక్ష్యం వెనుక ఎందుకో అర్థం కావడం లేదు. కోఆపరేటివ్ సెక్టారులో – ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా రైతులకు ఏవిదమైనటువంటి అండదండలు

వుంటాయో అందరికి తెలుసు. అటువంటి సహకార రంగములో ఎన్నికలు జరుపకుండా ప్రభుత్వం తాలనాడుతుందని చెప్పనక్కర లేదు. ఉదయం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ చెప్పారు. మాకు జ్యుడిషియరితో కన్‌ఫ్రంటేషన్ లేదన్నారు. మీకు కన్‌ఫ్రంటేషన్ లేకపోతే Here I have a judgement of the Supreme Court, which I would like to pass on to you. Here, your Advocate on Record has gone on record that the election process for the cooperative societies is already on. Just by circulating..... అధ్యక్షా, తమరికి కూడ తెలుసు. జిల్లా సహకార బ్యాంకులన్నింటికి కూడ ప్రభుత్వం నుండి ఒక సర్కులర్ వెళ్లింది డిశంబరు నెలాఖరు లోపు ఎలక్షన్సు అయిపోవాలని. You have commenced the process of election....అని చెప్పగానే, అది ఆధారము చేసుకొని అనాడు సుప్రీంకోర్టు వారు స్పష్టంగా జడ్జిమెంటు యిచ్చారు – ఎన్నికలకు ప్రభుత్వానికి ఆరు నెలలు ఎక్స్‌టెండ్ చేసుకునే దానికి అవకాశం వున్నప్పటికి కూడ ప్రభుత్వం మాట యిచ్చింది గాబట్టి డిశంబరు 31 లోపున ఎన్నికలు జరుపు కోవాలని చెప్పారు. అది తమకు పంపిస్తున్నాను పరిశీలన కొరకు – ప్రభుత్వానికి పంపించాలని అడుగుతున్నాను. అట్లా మీమే యిచ్చి కూడ యీ రోజు వరకు ఎలక్షన్సు గురించి ఒక్క మాట కూడ చెప్పరు. చెప్పకుండా యీనాడు ఒక ఆర్డినెన్సును తీసుకు వచ్చారు, యిద్దరు మహిళా సభ్యులను నామినేట్ చేయాలని. ఎందుకు వచ్చింది యీ సవతి తల్లి ప్రేమ? ఇద్దరు ఎందుకు, మొత్తం నామినేట్ చేసుకోండి. ప్రజాస్వామ్యం పట్ల మీకు ఎట్లాగైనా విశ్వాసం లేదు. మీకు ధైర్యం కూడలేనట్లు కనబడుతున్నది – ప్రజాస్వామ్యం మీద విశ్వాసమే కాదు – దొంగ పని చేయాలంటే ధైర్యం కూడ లేదు. బయటపడి పోతున్నారు. ఇద్దరిని నామినేట్ చేయడం ఎందుకు, మొత్తం నామినేట్ చేసుకోండి. ఇది ఎక్కడి పద్ధతి? అసలు మీకు ప్రజా స్వామ్యం పట్ల విశ్వాసం వుందా? విశ్వాసం వుంటే నామినేషను ఎందుకు? గత ప్రభుత్వం ప్రత్యక్షంగా ఎన్నికలు పెడితే యీనాడు పరోక్ష ఎన్నికలు ఏమిటి? అంటే మీ వద్ద డబ్బు ఎక్కువగా వుంది, డైరక్టర్లను కొనుక్కుందామనా? ఇది విధానమా అని అడుగుతున్నాను. ఈ విధానం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు కంటెమ్ట్ ఆఫ్ కోర్టు పిటిషను మీద హైకోర్టు కూడ ఒక జడ్జిమెంటు యిచ్చింది – ఎపెక్స్ బ్యాంకు బోర్డు ఆఫ్ డైరక్టర్లను వెంటనే కొనసాగించాలని – ఆర్డరు యిచ్చిన వెంటనే ఆ ఎపెక్స్ బ్యాంకు ఛైర్మన్ శ్రీనివాస రావు గారు బ్యాంకుకు వెళ్లి జాయినింగ్ రిపోర్టు యిద్దామని

యం·డి· వద్దకు వెడితే ఆ యం·డి· పరారు· అప్పుడు యం·డి· సి·సి·కి జాయినింగు రిపోర్టు యిచ్చి చార్జి తీసుకున్నప్పటికి కూడ యీ రోజుకు యీ ప్రభుత్వం కోర్టు ఆర్డరును ఆనర్ చేయదు· సుప్రీంకోర్టు స్టాటస్కో యిచ్చింది· ప్రజాస్వామ్యం మీద యీ ప్రభుత్వానికి ఏమాత్రం అవకాశం లేదు· ఏ రకంగా దొడ్డి దారిన చేయాలనే వుద్దేశముతో సుప్రీంకోర్టుకు వెళ్ళారు, హైకోర్టు ఆర్డరును ఆపు జేయాలని· కాని సుప్రీంకోర్టు యిచ్చింది ఏమిటి? స్టేటస్కో మేంటేన్ చేయాలని అన్నారు· మీరు గతంలో తెలుగుదేశ ప్రభుత్వాన్ని విమర్శించారు, యివాళ మీరు చేస్తున్నది ఏమిటి? ప్రజాస్వామ్యం అంటే మీకేమైనా విశ్వాసం వుందా? ముఖ్యమంత్రిగారు చెప్పారు· I do not want any confrontation with the judiciary.... అని· కన్ఫ్రంటేషన్ కాకపోతే యిది ఏమిటి అని అడుగుతున్నాను· కెంటెమ్ట్ పిటిషను మీద చార్జి తీసుకుంటే సుప్రీంకోర్టు స్టేటస్కో అన్నంత మాత్రాన వారు చార్జి తీసుకున్న దానిని ఎందుకు అంగీకరించరు, ఎందుకు ఆనర్ చేయరు అని అడుగుతున్నాను· అంటే మీకు ప్రజాస్వామ్యం పట్ల గాని యీనాడు దేశములో వున్న న్యాయవ్యవస్థ పట్ల గాని విశ్వాసం లేదు· మీరు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే స్పష్టంగా నిర్ధారణ అవుతున్నది· హైకోర్టు జడ్జిమెంటు కానివి కూడా మీకు పాసాన్ చేస్తున్నాను·

ఇకపోతే విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే మీరు అంగీకరించారు· మా మిత్రుడు మంత్రి రరవీంద్రరెడ్డి గారు సమాధానం చెప్పారు· మేము 25 వేలు యివ్వాలనుకున్నాము, రైతుల వత్తిడి వల్ల లక్ష అన్నాము, కాని పరిస్థితి బాగా లేక 27 వేలు అన్నామని – ఇక దాని గురించి ప్రస్తావించేది లేదు· That clearly shows your capacity and your efficiency. ఆ మాట అంటే తప్పు అంటారు, మా మిత్రుడు ఎవర్నైనా లేచి పాయింటు ఆఫ్ ఆర్డరు అంటాడు లేకపోతే ఎలిగేషను అంటాడు· ఈ సభలో చెప్పారు· గత తెలుగు దేశం ప్రభుత్వం విద్యుచ్ఛక్తిని నిర్లక్ష్యం చేసింది, మేము చాలా అభివృద్ధి చేస్తున్నాము, డబ్బులు కేటాయిస్తున్నాం, అయితే వెంటనే కరంటు యివ్వడం సాధ్యపడదు, 92 వరకు కరంటు కొరత లేకుండా చేస్తామన్నారు, సంతోషం· వెంటనే ఇమ్మని మేము అనము, అయ్యా, మేము ఒప్పుకున్నాము· మేము తక్కువే కేటాయించాము, మీరు ఎక్కువ కెటాయించారు· ఎక్కువ కెటాయిస్తే – మేము ఏటా లక్ష కనెక్షన్లు ఇచ్చుకొంటూ వెళితే ఏనాడు మార్చిలో రైతుకు కరెంటు కోత లేదే· అడపాదడపా జరగవచ్చు కాని మార్చిలో జరిగినట్లు ఈ సభలో ఎప్పుడూ ప్రస్తావన లేదే· జనవరిలో మీరు 13 గంటలు కోత విధించారే· అది కూడా 1·30 మ·

లో ఓల్టేజ్తో ట్రిప్ అవుతున్నాయే. దానికి మీ సమాధానం ఏమిటి? మీరు అదనంగా చేసింది ఏమిటి అని అడుగుతున్నాను. ఈనాడు మీరు 8వ పంచవర్ష ప్రణాళికను రూపొందించారే, అందులో విదేశీ సహకారం ఎంతండి? విదేశీ సహకారం కేవలం మీరు సిఫార్సు చేసి తెప్పించారా? సిన్న, మొన్న తీసుకొని వచ్చారా? తెల్లారేప్పటికి విద్యుచ్ఛక్తి జనరేట్ అవదు, అంగీకరించాను. ప్రపంచ బ్యాంకు లోన్ను – ఇంటర్నేషనల్ ఫండింగు ఏజన్సీస్ – ఏషియన్ డెవలప్మెంటు బ్యాంకు ద్వారా ఏదైతే ఈ రాష్ట్రానికి ఆర్థిక సహాయం వచ్చిందో అది సిన్న, మొన్న మీరు తీసుకుని వచ్చిన సహాయమా అని అడుగుతున్నాను. పవర్ సెక్టారులో నెగ్లెక్టు చేసారని తెల్లుగు దేశం మీద పదేపదే ఇక్కడ ఆరోపణలు జరిగాయి. ఈనాడు మీరు ప్రతిపాదించిన విద్యుచ్ఛక్తి కేంద్రాలలో గత ప్రభుత్వం పెట్టింది కాకుండా కొత్త ప్రపోజల్లు ఏమైనా ఉందా అని నేను అడుగుతున్నాను. కేవలం మీ ప్రభుత్వం కేంద్రంలో ఉండటంవల్ల తెల్లుగు దేశం ప్రభుత్వాన్ని, ఎన్.టి.రామారావును బదనాం చేయాలనే దురుద్దేశంతో ఒక్క ప్రపోజలుకు, ఒక్క స్కీముకు క్లియరెన్సు ఇవ్వకపోవడంవల్ల ఆనాడు కొత్త స్కీము ఏమీ చేబట్టలేక పోయాము. అది కాకుండా Anticipating this, negotiations were gone on for international assistance. ఈవేళ అది అంతా ఎక్కు అవబట్టి మీరు ప్లాన్లో చూపించిన 1100 కోట్ల రూపాయలలో విదేశీ సహకారం ఉంది. కేవలం సొంత రిసోర్సెస్సై 800 కోట్లు అనిచెప్పి నేను మనవిచేస్తున్నాను. విద్యాధరరావు కన్ఫీసియంటుగా ఈ ఫిగర్సు చెప్పలేదని మీరు అనుకోవచ్చు. I am not afraid even to project those figures, అని మీకు మనవిచేస్తున్నాను. ఏడవ పంచవర్ష ప్రణాళిక కన్నా ఈనాడు మీరు 71% అదనంగా నిధులు కెటాయించారు. ఏడవ దానిలో మీ ప్రొజక్షను ఎంత అంటే Rs. 1914 crores is the projection for the VIII Plan. Out of this, Rs. 1100 crores is procured as international assistance. This all accrued because of the efforts of the previous Government. కేంద్ర ప్రభుత్వంయొక్క ఇన్డిఫరెన్సుతో, నిస్సహాయతతో, కేవలం తెల్లుగు దేశం ప్రభుత్వాని ఇబ్బందిపెట్టాలనేదురుద్దేశంతో ఉన్నప్పటికి, గతంలో 48.7% కెటాయించడం జరిగింది అని మనవి చేస్తున్నాను. ఆ 7 సంవత్సరాలలో ప్రభుత్వం వీల్నానంతవరకు ప్లానాన్షియల్ డిసిప్లిన్ చేయడం జరిగింది. I do agree, What have you done? What is your programme? I would like to know what action you are taking? టారిఫ్ అన్నారు. రైతులకు ఎంతో భయాందోళన

సృష్టించారు. మీకు ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి ఎవర్నైనా చెప్పవచ్చు. ఈ రోజులలో ధరలు పెరిగిపోతే 8 పైసలు చొప్పున ఎందుకు సరఫరా చేయాలని మీకు చెప్పవచ్చు. I want this House to be assured about the indirect benifits ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా ఈనాడు రైతుకు 8 పైసలు చొప్పున విద్యుచ్ఛక్తి స్లాబ్ సిస్టంతో ఇవ్వండవల్ల ఎన్ని కోట్ల రూపాయలు రాష్ట్రానికి ఆదాయం వస్తుందో ఒకసారి ఆలోచించండి. ఫుడ్ ప్రొడక్షను పెరిగింది, ఈనాడు ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. ఈనాడు ఫారం లేబరుకు మాన్ పవర్ను పెరిగాయి. 5 ఎకరాలు సాగు చేసే బావి క్రింద ఈనాడు 10 ఎకరాలు సాగు చేస్తున్నారు. 5 ఎకరాల పంట పెరిగింది. ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. దీనివల్ల కూలి పెరిగింది. Pressure on the Government is reduced. ఇది దృష్టిలో పెట్టుకోకుండా ఎవరో ఏదో చెప్పారు అని, పవర్ సెక్టారులో డబ్బు లేదు కనుక దీనిని తగ్గించాలి అని చేయడం మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. మంత్రి శ్రీ రవీంద్ర రెడ్డిగారు చెప్పారు. ఉచితంగా ఇవ్వాలనే ఆలోచన ఉందని అన్నారు - తమిళనాడులో ఇచ్చారు. మీరు కూడా ఇస్తే రైతులు సంతోషిస్తారు. ఈ రైతుల మీద స్లాబ్ సిస్టం అనేది తీసివేసి మీటరు సిస్టం పెట్టి భారం పెడితే రైతులు సర్వనాశనం అయిపోతారని మనవిచేస్తున్నాను. ఒక ప్రక్క ప్రకృతి కలిసి రావడం లేదు, రెండవ ప్రక్కన ప్రభుత్వం భారం మోపవద్దని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

ఛైర్మన్:- శ్రీ విద్యాధరరావుగారూ - మీకు చాలా టైము ఇచ్చాను. You might not have observed.

(Interruptions)

CHAIRMAN:- When I am going to say something it does not mean that you all should interfere. I cannot tolerate as long as I am in the Chair. Again i am asking Vidyadhara Rao to conclude. అనుకోకుండా సభ్యులు అటు, ఇటు అవుతూ ఉంటారు. అలాగే మంత్రులు అటు, ఇటు అవుతూ ఉంటారు. ఎవరూ అనుకోకుండా. స్పీకరుగా ఎవరు ఉన్నా టైము అయిందని అనుకున్నప్పుడు, బెల్ కొట్టినప్పుడు దానికి గౌరవం ఇవ్వకుండా ఉంటే ఎవరికైనా చిన్నతనమే కదా. శాసనసభను 1-30 కి. మూసి ముగించాలి. ఇప్పటికే 1-40 అయింది, 5 ని.లలో ముగించాలి. మీరు స్పీకరు సలహా పాటించాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను 5 నిముషములలో ముగిస్తాను. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటి అడగదలచుకున్నాను. మీరు గత సంవత్సరం 436 కోట్లు కేటాయించారు, చాలా సంతోషం. గతంలో 7 సంవత్సరాలు తెలుగు దేశం ప్రభుత్వం ఖర్చు పెట్టినదానికి శ్వేత పత్రం అని ఒక పత్రం ఇక్కడ టేబుల్ చేసారు. అదే మాందాతనంతో, అదే స్పిరిట్‌తో నేను ఈ ప్రభుత్వాన్ని ఒక ప్రశ్న వేస్తున్నాను. మనం 1990-91 బడ్జెట్టును పాస్ చేసుకున్నాము. ఈ శాసనసభ ఆమోదం ఇచ్చింది. నవంబరు 1989 నుంచి ఈరోజు వరకు మీరు చేసిన ఖర్చు గురించి మీరు ఇచ్చిన ఆమోదం గురించి ఒక శ్వేత పత్రం ఈ శాసనసభలో పెట్టే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. I am challenging this Government on the floor of this House openly about the expenditure incurred by this Government. We will be happy if they can prove themselves as they have given in printing of the White Paper without giving the correct picture. అధ్యక్షా, ఈనాడున్న ధరవరల గురించి నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు ఏవిధంగా పెరిగాయని. The wholesale prices increase for all the items is 14.4% by mid-December. అదేవిధంగా ఆహారపదార్థాలు. Food products registered 18% increase by mid-December. అలే గతసంవత్సరం 1989లో there was down-ward trend by 3%. ధరవరలు ఎలాగ పెగిగాయో చెప్పవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం ఏదో కొత్తగా ఇండస్ట్రియల్ గ్రోత్ సాధించినట్లు గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఇన్‌సెంటివ్స్ ఇచ్చి పారిశ్రామికంగా ప్రోత్సహించాలని చెప్పారు. సింగిల్ విండో సిస్టం ప్రవేశ పెట్టారని చెప్పారు. ముఖ్యమంత్రిగారి సెక్రటేరియట్‌లో ఉన్న కొంతమందికి తెలుసు. 1989 సెప్టెంబరులో తీసుకున్న నిర్ణయాలు, దానికి ముందు తీసుకున్న నిర్ణయాలు వారికి స్పష్టంగా తెలుసు. మీరు వారిద్వారా తెలుసుకోవచ్చు. You take the Single-Window system. I was present in the meeting when we decided to give concessions in a big way. We suggested deferred taxes. This is in continuation of liberalised incentives such as subsidy, deferment of salestax, establishment of growth centres etc. ఇవన్నీ కూడా తెలుగు దేశం ప్రభుత్వం హయాములో ఆమోదించినవి కావా అని అడుగుతున్నాము. కేవలం ఏదో కొత్తగా ప్రవేశ పెట్టినట్లు చెప్పే కన్నా వాటిని అమలు చేయండి. మేమ అమలు

చేయలేకపోయాము. ఏమైనా లోపాలు ఉంటే మేము చేసినదాని కన్నా మీరు ఇంకా మంచిగా అమలు చేయండి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి, సంతోషిస్తాము. ఇక్కడ తెలుగు దేశం ప్రభుత్వం ఉండగా అనాడు కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉండి ఏ రకంగా ఈ రాష్ట్రాన్ని ఎండ బెట్టిందో నేను చెప్పనక్కరలేదు, మీకు తెలుసు. ఇప్పుడు రాష్ట్రంలో మీరు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడైనా ఆ లోటు భర్తీ చేయండి. ఇకపోతే ఇందాక సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పారు. బడుగు వర్గాలకోసం, పేద వర్గాలకోసం ప్రతిక్షణం మా ప్రభుత్వం పని చేస్తూ ఉంటుందని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రతిక్షణం పాటుపడతామని చెప్పారు. అయ్యా, మీరు రూరల్ డెవలప్‌మెంటుకు ఎంత కేటాయించారు? మీరు సోషల్ సర్వీసెస్‌కు 8వ పంచవర్ష ప్రణాళికలో కేటాయించింది ఎంత? దీనివల్ల దెబ్బతినేది ఎవరండి? ఇది సామాన్య ప్రజానీకం కాదా అని నేను అడుగుతున్నాను, పల్లెసీమలలో ఉన్న ప్రజానీకం కాదా అని నేను అడుగుతున్నాను. బడుగు వర్గాలు కాదా అని అడుగుతున్నాను. ఇకపోతే ఇళ్ల స్థలాల గురించి పెద్ద గళంతో చెప్పారు. ఇళ్ల స్థలాల భూసేకరణ మీద ఉన్నట్టువంటి ఆంక్షలు రద్దు చేశామన్ని చెప్పారు. అనాడు ముందు బెంచీలలో ఉండేవారు, ఈనాడు వెనక బెంచీలలో ఉన్నారు. కలెక్టర్ను కాన్ఫరెన్స్‌లో కలెక్టర్సుకు మీరు క్లియర్ కట్ ఇనస్ట్రక్షన్సు ఇవ్వలేదా అని అడుగుతున్నాను. Not a cent of land will be acquired for house sites. అని మీరు ఇవ్వలేదా అని అడుగుతున్నాను. లక్షా 30 వేల శాశ్వత గృహాలు కట్టారు అని చెప్పారు. శ్రీ మ్నెస్సూరారెడ్డి గారు చాలా అవస్థ పడ్డారు, తపన పడ్డారు, తెలుగు దేశం ప్రభుత్వం లక్షల కొలది ఇళ్ల శాంక్షను చేసింది కాని డబ్బు కెటాయించలేదని చెప్పి చాలా చక్కగా చెప్పారు. నేను ఒకటి చెబుతున్నాను. మేము డబ్బు కేటాయించలేదండి, 7 సంవత్సరాలలో తెలుగు దేశం ప్రభుత్వం శాంక్షను చేసి కట్టిన ఇళ్లను ఆనాడు మీరు చెప్పారు కదా. శ్రీ చెంగారెడ్డిగారు మినిస్టరుగా ఉన్నప్పుడు చెప్పారు కదా. 10 లక్షల 25 వేల ఇళ్ల కట్టామని చెప్పారు కదా 7 సంవత్సరాలలో, అంతే 7వ సంవత్సరంలో ఆఖరి 6 మాసాలలో మీరు అధికారంలో ఉన్నారు. అయినా 10 లక్షల 25 వేల ఇళ్ల కట్టాము. ఈవేళ మీరు అధికారంలోకి వచ్చి 14 మాసాలు అయింది, మీరు ఎన్ని లక్షల ఇళ్ల కట్టారు? అయ్యా, మీరు జీవోలను మర్చి పోయారు. 1.40 తెలుగుదేశం ప్రభుత్వం శాంక్షన్ చేసినా ప్రారంభం కాలేదని మీ చెప్పారు. 77,850 ఇళ్ల క్యాన్సిల్ చేశారన్నారు. శ్రీ పి. జనార్థన రెడ్డిగారు హౌసింగు మినిష్టరుగారు, ముఖ్యమంత్రిగారు వెంటనే యీ మిగిలినవాటిని ఇవ్వాలి. తిరిగి 25 వేలు శాంక్షను చేసి జీవో ఇచ్చారు. This is only deferred tactics. They

may not be interested in the execution of house schemes. They just wanted to defer the scheme. ఇంతవరకు సక్రమంగా జరగలేదని అడుగుతున్నాను. ఒకటి ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఈ 14 మాసాల్లో ఎన్ని కట్టారు? లక్షా 30 వేలు శాంక్షన్ చేశామన్నారు. మా మీద ఆరోపణలు చేశారే. డబ్బు మంజూరు చేయలేదు కాని 10 లక్షల 20 వేలు ఇళ్లు కట్టిస్తామన్నారే. మేము చేసిన నేరం మీరు ఎందుకు చేస్తున్నారు? The housing year is from June to June. I think it is very simple. జూన్ నుంచి జూన్ మాసానికి హౌసింగు ఇయర్‌లో కట్టడం జరుగుతుంది. అంటే ప్రతి సంవత్సరం మంజూరు చేసిన ఇళ్లకు రెండు ఫైనాన్షియల్ బడ్జెట్ ఇయర్‌లో డబ్బు శాంక్షన్ చేయడం జరుగుతుంది. కనీసం, ఎన్నోసార్లు చెప్పడానికి ప్రయత్నం చేశాను. చౌకబారు ఆరోపణలు చేశారే. వాటిలో మీరు ఇవాళ ఇరుక్కుపోయారే. దానికి ఏమి సమాధానం చెప్పుతారు మీరు?

(ఇంటరప్షన్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- చాలా పేజీలు ఉన్నట్లు ఉన్నాయి విద్యాధరరావు గారికి....

శ్రీ కె. విద్యాధరరావు:- పెద్దలు రామచంద్రారెడ్డిగారు లేచారు.... ఇందులో తప్పు ఏమైనా ఉంటే క్షమించండి?...

CHAIRMAN:- The time required by you is over.

SRI K. VIDYADHARA RAO:- I will conclude with the law and order. సెల్ఫ్ ఎంప్లాయిమెంటు గురించి గత గవర్నరు ఎడ్రస్‌లో పెద్ద ప్రసంగం చేశారు. ఆనాడు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా చెప్పారు. వారు మారారు. పాపం... నాకు అనుమానం వస్తున్నది. యీ ముఖ్యమంత్రిగారు మళ్లీ సమాధానం చెప్పడానికి ఉంటారో లేదో.... The aircraft has already taken off. Here, the rumblings have been started.

CHAIRMAN:- Come to the subject.

SRI K. VIDYADHARA RAO:- Subject to correction. అధ్యక్షా, ఈనాడు ఎంప్లాయిమెంటు స్కీమ్ గురించి చెప్పారు. ఎంప్లాయిమెంటు స్కీమ్ కింద 25 కోట్లు ఉపాధి

కోసం యువకుల కోసం కేటాయించామన్నారు. ఈ మధ్య 100 కోట్లు కేటాయించినట్లు చెప్పినట్లు గుర్తు – సబ్జక్టు టు కరెక్షన్. నేను ఒకటి అడుగుతున్నారు. యూ రు. 100 కోట్లు ఎన్ని జిల్లాలకు పంపిణీ చేశారు? ఎన్ని కోట్లు విడుదల చేశారు. ఇంత భారీ ఎత్తున ప్రోగ్రామ్ చేపట్టినప్పుడు యూ ఉపాధి పథకానికి కొత్తపథకాలు ఎన్ని రూపొందించి జిల్లాలకు పంపిచారు? చెప్పితే సంతోషిస్తాను. It is deferred because in the District Planning Board when I enquired from the District Industries Centre Manager he clearly said.... డబ్బు విడుదల కాలేదు. కొత్త పథకాలు అమలు ఏమీ కాలేదు. అంటే, మీరు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. ప్రజలను వెర్రివాళ్లను చేయాలని చేస్తున్నారు. ఎందుకు మీరు ఈ విధంగా చేస్తున్నారు? చేసే సామర్థ్యం ఉంటే చేయండి? ప్రజలను మోసగిస్తున్నారు. అన్నిసార్లు అందరు మోసపోరని తెలియచేస్తున్నాను. ఇక ఆకుపచ్చకార్డుల విషయం మనకంతా తెలుసు. ముందు కూర్చున్నవారు వెనకాల నుంచి వచ్చినవారే. చెన్నారెడ్డిగారు కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని కొనసాగించాలా? ఇళ్ల పథకం కొనసాగించాలా లేదాయనే ముందుకూర్చున్నవారు ప్రముఖంగా యూ విషయాన్ని సమీక్షించినట్లు నాకు గుర్తు. మర్చిపోతే గుర్తుచేయవచ్చు. ఈ శాసనసభ్యులు గ్రామ సభలుపెట్టి అర్హత కలిగినవారికి కార్డులు ఇవ్వాలనే నిర్ణయించడం జరిగింది. గ్రామ సభల్లో జరిగింది మీరు ఎక్కడైనా అమలు జరిపారా? అన్యాయంగా, అక్రమంగా 10 లక్షల కార్డులను ఏరివేసారు. I think one of your main platforms is Green Cards. నాలుగు లక్షల పసుపుపచ్చ కార్డులు ఏరివేశారు. 20 లక్షల కొత్తకార్డుల కోరకు అర్జీలు పెట్టుకున్న వ్యక్తులు ఉండగా నామమాత్రంగానైనా పట్టించుకోకుండా కలక్టరుద్వారా, కోటాలు విదించి ఆర్డివో ద్వారా పంపిణీ చేస్తున్నారు. ఇవాళ మీ వాగ్దానం ఏమైంది? ప్రతి ప్రజానీకంపై విశ్వాసం ఉంటే అర్హతగలవారికి దయచేసి వెంటనే కార్డులు ఇవ్వండి? ఈనాడు కేవలం నేషనల్‌ఫ్రంటు ప్రభుత్వం కేంద్రంలో ఉండడం వల్ల తెలుగుదేశం ప్రభుత్వానికి లేని సౌకర్యం మీకు కలిగింది. అనాడు కేవలం 10 లక్షల టన్నుల బియ్యం కేంద్రప్రభుత్వం ఇచ్చింది మీకందరకు తెలుసు. గోదావరి వరదలు, రాయలసీమ కరువు వల్ల పంటలు సర్వం దెబ్బ తింటే కేవలం రెండు లక్షల టన్నుల ధాన్యం మాత్రమే ఇచ్చిందని, అనాటి కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈనాడు కిలో బియ్యం రెండు రూపాయలకు కేంద్రప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ ఇండియా ద్వారా ప్రొక్యూర్ చేసి ఇచ్చిన బియ్యాన్ని

ఇస్తున్నది. మీకు ఓవర్‌హెడ్స్ రు. 100 కోట్లు ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం – వి.పి. సింగ్ సహాయం అందించేటటువంటి తరుణంలో కూడా మీరు అకుపచ్చ కార్డులు పంపిణీ చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని మనవి చేస్తున్నాను. అకుపచ్చ కార్డులు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే, శాంతిభద్రతలు విషయం. ఇందులో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, గవర్నరుగారి ఎడ్రసులో శాంతిభద్రతలు గురించి చెప్పలేదు. కమ్యూనల్ హార్మనీ పెరుగుతుందని ఇచ్చారు. 12 మాసాలతో సంబంధం లేదు. ఆ ముఖ్యమంత్రి గారు పోయారు. కొత్త ముఖ్యమంత్రిగారు మెరుగుపడుతుందని అన్నారు. గతంలో శ్రీ మ్మెస్సూరారెడ్డిగారు పదే పదే అనేవారు. 7 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఎన్నడు అయినా ఒక సంఘటన జరిగిందాయని అడుగుతున్నాను? కేవలం, యీనాడు ఇంత భారీ ఎత్తున 127 మంది డెత్స్ ఉన్నాయి. ఇంతకంటె ఎంత మంది చనిపోయారో!

CHAIRMAN:- Are you concluding? Your time is over. You required ten minutes. That time is also over. Conclude now.

SRI K. VIDYADHARA RAO:- Thank you. I am concluding within five minutes. దాదాపు 2 మాసాలు కర్ఫ్యూ సుందర భాగ్యనగరంలో ఉంది. అంతేకాకుండా, ఈనాడు యీ ప్రభుత్వం మీద ఒక కళంకం ఉందని మనవి చేస్తున్నాను. ఆనాడు ముఖ్యమంత్రి, చెన్నారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు: విజయవాడ నుంచి గుండాలను తీసుకువచ్చి యీ అరాచకాన్ని సృష్టించారని అన్నారు. ముందు ఎవరు అయితే కూర్చున్నారో మీరు అందరు చెప్పారు. నేను చెప్పింది కాదు. అప్పుడు బాధ్యత గల వ్యక్తి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోపణ చేశారు. నీతి, నిజాయితీ ఉంటే దీనిపై జుడిషయల్ ఎంక్వయిరీ వేయండి? సిబ్బింగ్ జడ్జిని వేసి నిజాయితీని రుజువు చేసుకోండి. విజయవాడ వ్యక్తులను సంబంధం లేదని రుజువు చేసుకోండి? శాసనసభ్యులకు సంబంధం లేదని చెప్పండి? చెన్నారెడ్డిగారు చెప్పినవి ఆధారంలేని ఆరోపణ అని రుజువు చేసుకోండని మనవి చేస్తున్నాను.

ఛైర్మన్:- ప్లీజ్, కంక్లూడ్ ఇట్ ....

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- సేద్యపు నీరు గురించి ముఖ్య మంత్రిగారు జిల్లాలలో తిరుగుతూ కడపలో మొన్న గాలేరునగరికి రు. 50 కోట్లు ఇస్తామని స్పష్టంగా ప్రకటన చేశారు. అక్కడ

రాజశేఖరరెడ్డిగారు, మైసూరారెడ్డిగారు ప్రకటన చేశారు. అందుకు ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తూనాను – రు. 50 కోట్లు వెడుదల చేసినందుకు....

(ఇంటరప్షన్)

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– మార్నింగు వస్తాము – 2 గంటలకు అయినా ఇంటికి చేరనీయండి?....

శ్రీ కె. విద్యాధరరావు:– యూ సెంటెన్సుతో పూర్తి చేస్తాను. ఇవాళ దానిలో గాలేరు నగరికి కేవలం రు. 5 కోట్లు మాత్రమే ముట్టింది. రు. 50 కోట్లు ఇస్తామన్నారు – ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఉందని చెప్పుకున్నారు. ఈ రకంగా ప్రజలను మోసం చేయడం జరుగుతున్నది. టైం లేని కారణంగా ఇప్పటికైనా ఒకటి మనవి చేస్తూనాను. This insecure address of the Governor which has no authenticity and which has no assurance with the policy of the Government will be adhered to for a full one year without a change of leadership or a change of Government? It is just impossible to support.

CHAIRMAN:– The House is adjourned to meet again on 18.3.1991 (Monday) at 8.30 A.M.

(The House then adjourned at 1.49 P.M. to meet again at 8.30 A.M. on Monday the 18th March, 1991)